వేళ్లు గడచలేదు. రాజ్యకాంక్షచే తురకల ప్రాపుఁగోరి నేను నాపుత్రియగు నీయను మ్లేచ్ఛున కిచ్చి వివాహముచేసి తుదకా శాభగ్న చిత్తుఁడనై పోతిని. ఇట్టి నా మహాపాతకమే నిట్లా వలసినది. ఐనను నీదయచే నేను తుదకు నీపాలిటఁ బడితిని. రత్నసింహుని వరియించిన నా తనయయగు నీబాలిక సాధ్వీ మీఁద తురకభాగినియై యిట్లు తిరుగుచున్నది. ఈబాలికి నే నేల “పద్మిని” యని పిలిపించుకొనుచున్న సమయము లంబ వచ్చిన స్థితిలో నున్నాను. మేవాడ యువరాజగు రత్నసింహుఁ డు నామూలముననే తురకలచే వధింపఁబడెను. ఆతని శాత్రి వముం దీర్చి ఢిల్లీనాథుఁడగు ఫరుక్ షైరు నిత్తిమూలో గన్నెపిం పుటకై నీయెదుటనే తర్పణములు విడిచి యాతని శాశ్వ తముగఁ బ్రీతి కారణము గల్పి యాత్మశాంతిఁ గావింతునని నీ యెదుటనే ప్రతిజ్ఞ చేయుచున్నాను. ప్రియతనయ నీదాసుఁడ నగు నాయది. దానిని నిర్వహించు భారము నీనెత్తిపైనే నీయది. కన్న నటముంచినను వాలముంచినను నీవేదిక్కు. ఓం భైరవీశక్తి నమోనమః”

దేవికెదురుగా నాగేంబర యశసింహుఁడు సాష్టాంగ నమస్కారము నొనరించెను. భగవతి దేవికి పూజచేసిన కుంకుమను దెచ్చి యశసింహుని మొగమున నుంచెను. అజయసింహుఁడు దేవీప్రసాదమును స్వీకరించి బయటకు వచ్చెను. అతని వెంబడినే యుదయుఁడు బయటకు వచ్చెను.

విశ్రాంతిమందిరమునఁ గూర్చుండినతరువాత సదా శివుఁడజితసింహుని దగ్గఱకు వచ్చెను. ఆబాలుని మొగమున పెద్దకుంకుమబొట్టు పెట్టఁబడియున్నది. అతఁడాబాలుని దగ్గఱకుఁ దీసికొని ముద్దాడి;

"నాయనా! ఈబొట్టు నీకెవ్వఱు పెట్టిరి?"

"అక్క"

"అక్కతో సరిగ మాటాడితివా?"

"ఆ!"

"అక్క నీతో నేమన్నది?"

"నమ్ముమా! నీవు యోధపురపురాజువగుదువఁటగాదా? యని యడిగినది?"

"అడిగినదా? నీవేమి చెప్పితివి?"

"ఔనంటిని. నాఁకుజ్యోతిష్కుఁడు చెప్పినసంగతి యంతయు, అక్కకు మఱల చెప్పితిని"

"అక్క అదివిని యేమన్నది?"

"ఏమియు ననలేదు"

"అక్క మంచిదేనా? కాదా?"

"అక్క మంచిదే. కాని"

"అంతలో నిలిపివేయకు; కాని యేమి?"

"కాని యేమియునులేదు. అక్క మంచిదే"

"అది సరియే. నీవు సగములో నిలిపివేసిన కానికేమి యర్థము చెప్పవలెను. భయపడకు. నేనేమియుననను"

"అనవుగాని నీవు విచారపడెదవు?"

"విచారపడను. చెప్పు"

"అక్క, నా మొగమున కుంకుమ బొట్టుపెట్టినది. నేను మఱల అక్క మొగమున బొట్టుపెట్టఁబోయితిని. అక్క నన్ను నివారించి యేడ్చుటకారంభించినది. నాకు కారణము తెలియ లేదు."

పసుపు కుంకుమలతోడ దివ్యమంగళస్వరూపముగ నుండఁదగిన సౌదామినికి వికారస్వరూపము నొసంగి యిట్లు మహమ్మదీయాంగనం జేసి విడిచిన మహాపాతకము అజితసింహునిదిగాక మరియెవ్వరిది? సదాశివుని మాటలువినునప్పటికి అజితసింహుని కన్నులకు గిఱ్ఱున నీరు తిరిగెను. కంఠము గద్గదిక మయ్యెను. మొగము వైవర్ణ్యము నందెను. గద్గదకంఠముతో నాతఁడు,

"నాయనా! అక్క యెక్కడనున్నది?" అని యడిగెను.

"దాదా! చూడుము. నేనామాట చెప్పినచో నీవేడ్చెదవని చెప్పలేదా? అన్నంతపనియుఁ జేసితివి. నేను నిష్కారణముగ నిన్నేడ్పించి పాపముఁ గట్టుకొంటిని.

సదాశివుని మనస్సంతృప్తికొఱకు అజితసింహుఁడు తన కన్నులలోనిండిన బాష్పములం దుడుచుకొని.

"దాదా! నేనేడ్చుటలేను. కాని, అక్కనొకసారి యిక్కడికిఁ దీసికొనిరమ్ము? అనియెను.

అజితసింహుఁడు తన్ను సంతోషపెట్టుటకై జూచుచున్నాఁడని సదాశివుఁడెఱుంగును. ఐనను నతనియాజ్ఞనుల్లంఘింపఁజాలక.

"అట్లే పిలిచెదను" అనిపలికి సౌదామినికొఱకు కావలి మందిరమునకుఁ బోయెను. అజితసింహుఁడు చాలసేపు కన్నీరు గార్చెను. సౌదామినికి తానిచ్చిన యవస్థందలఁచుకొని చాలసేపేడ్చెను. మ్లేచ్ఛ సహవాసదోషమును, రాజ్యకాంక్షా దుర్దోషమునుఁగలసి యతని జీవితమును మహాదుఃఖమయముగా నొనరించెను. ఆదోషములు కేవలమాతని జీవితము నేకాక యతని భార్య పరితాప పరాభవ దుఃఖముల పాలొనరించెను.

"నా స్వయంకృతాపరాధమువలన నేను దుఃఖముల పాలగుట న్యాయమే. నాదుఃఖములను నేనానందముతో ననుభవించెదను. పాపము. ప్రపంచానుభవమునెరుఁగనైన నెఱుంగని సౌదామినిచేసిన పాపమేమి? తల్లి సింహుఁడు చేసిన పాపమేమి? నావారి పరిపాకమిందఱిని ముంచినదా? కాక యిది వారివారి పూర్వభవసంచిత దోషమా!" అని యజితసింహుఁడు తలంపసాగెను. సదాశివుఁడు వచ్చి దగ్గఱ నిలువఁబడి;

"దాదా! అక్క వచ్చినది." అని పలికెను.

అజితసింహుఁడు మహాప్రపంచకముమునుండి తప్పించుకొనిన స్వామితో "ఏది నాయనా? అక్క?" అని యడిగెను.

"అదిగో! తలుపుచాటున నేడ్చుచు నిలువఁబడి యున్నది" సౌదామిని యేడ్చుచు నిలువఁబడి యున్నదని వినుట తోడనే యజితసింహునకును దుఃఖమాఁగలేదు. కట్టతెగిన ప్రవాహజలమునవలె నాతని దుఃఖము పొంగి పొరలివచ్చెను. అతఁడు పెద్దగా నేడ్చుచు;

"నాబిడ్డా; ఇటు రా తల్లీ! ఈకులభ్రష్టుని కన్నెత్తి చూడుము! చాటున నుండనేల!" అనియెను.

సౌదామినియును దుఃఖమాపుకొనలేక పోయెను. ఆమెయును పోరున నేడ్చుచువచ్చి తండ్రికంఠమును బిగ్గ కౌఁగిలించుకొనియెను. తండ్రియును, కుమార్తెయు, నొకరినొకరు కౌఁగిలించుకొని యేడ్చుచుండిరి. వారిదుఃఖమును శాంతిఁ జేయుట కెవరికిని శక్యముకాదు? పశ్చాత్తాపము దుఃఖవారిధారారూపమున వారి యిరువురికన్నుకొలకుల నుండియుఁ గ్రిందికి ప్రవహించుచు పాపపుంజములం గడిగివేయుచున్నట్లు తోఁచుచుండెను.

రక్తసంబంధము, ప్రియజనకపుత్రికాపవిత్రప్రేమము, పరివిమలానురాగము తపోవనమధ్యమున ప్రేమానందలహరియందు వేగముగ గొట్టుకొని పోవుచున్నవి. చిరకాల సమావేశమున నాజనకపుత్రికాహృదయయుగళము ప్రేమార్ద్రమై యుండెను.

అజితసింహుఁడు సౌదామినీ సదాశివుల నిద్దరను రెండు తొడలపైఁ గూర్చుండఁ బెట్టుకొనియెను. మృదులములగు

సదాశివుని శిరోజములను దడవి చూచెను. అవి మిగుల నాసర దకరములుగా నుండెను. రెండవచేత సౌదామినీశిరోజముల నుతాఁకి చూచెను. ఆశిరోజము లనేకదినములనుండియు సంస్కారము లేకుండనుండెను. జడలుగట్టి, బిరుసెక్కి, తైలాభావము నందిన సౌదామినీ కుంతలములను స్పృశించి యజితసింహుఁడు మఱింత దుఃఖించెను.

"బిడ్డా! నీజీవితము నెంతదుఃఖమయము గావించితిని ? నేను మిగుల ద్రోహాత్ముఁడనుగదా! తనయా! వివాహానంతరమున నీవు సమ్మతింతువనియు, లోకమెఱుంగని ముగ్ధరాలవనియుఁ దలంచి యవివేకినైతినిగాని నీవిట్టి విజ్ఞానశాలినివని యెఱుంగనైతిని. నాదురదృష్టమున, నాపాపఫలమున, నాయవివేకమున నీజనని మరణకాలమున నగ్గిఅవిధవాభాగ్యము నాకబ్బకుండుట సహజమే! కాని నీవు నింతకూపునను కలవగుట కేమి హేతువుతల్లీ! నాపాపఫలమే మీయమ్మనుఁ జుట్టుకొనెనా?

అజితసింహుఁడు విశేషదుఃఖముతో సౌదామిని కరము నాఘ్రాణించి ముద్దిడుకొనుచు "నావెఱ్ఱితల్లీ! నీవు మూర్ఖావస్థయందున్న యీసమయమున మ్లేచ్ఛుఁడు నీమెడయందు మాంగల్యముం గట్టెననియా పసుపు కుంకుమలనుఁగూడ ధరింప మానితివి? అంతలో నీవు మ్లేచ్ఛునకు విధేయపత్నివైతివా? అది నిజముగ మాంగల్యము మాత్రమగునా? నాయవి

వేకకార్యమునఁ గల్గిన మతసాంకర్యమునకై నీవు నీసర్వసౌఖ్య
ములం బరిత్యజించుకొంటివా! బిడ్డా! ఈమాట వినినకొలఁది
యు నాగర్భము విదారించుకొని పోవుచున్నదిగదా!

అజితసింహుఁడు మరలమరల దుఃఖించుచుండెను. అజి
తసింహునితోఁ గలసి సౌదామినియును రోదనము చేయసా
గెను. వారిద్దఱును దుఃఖించుచుండుటంజూచి సదాశివుఁడును
నేడ్వసాగెను. అజితసింహుఁడు సౌదామినీ సదాశివులను, చేతి
యొకచేతితోఁ గౌఁగిలించుకొని "నాబిడ్డలారా! యేడ్వకుఁడు.
మనకువిధి యిట్టిఘటనమును గలిగించినాఁడు." అని పలికెను.

"విధికాదు. అజితసింహుఁడు కలిగించినాఁడు. కులభ్ర
ష్టుఁడగు నజితసింహుఁడు కలిగించినాఁడు. పాపాత్ముఁడగు
నజితసింహుఁడు కలిగించినాఁడు." అను పలుకులు వెంటనే
వినఁబడెను.

అజితసింహుఁడును, సౌదామినీ సదాశివులును, అదరి
పడిరి. ద్వారమువంకకుఁ జూచిరి. ఉన్మాదినియగు నొకవ్యక్తి
పకపక నవ్వుచు ద్వారమును దనచేతులతోఁ బట్టుకొని
నిలువఁబడెను.

ఆమె యెవ్వరు? నీమా; కాక పద్మిని.

తొమ్మిదవ పరిచ్ఛేదము.

ఉపోద్ఘాతము.

పద్మినిచరిత్ర మగాధమైనది. అత్యంతవిషాద సంభరితమైనది. ఈకథ జరుగునప్పటికి పదేండ్లకుపూర్వము నీమె నారాయణసింహుఁడను నొక దుష్టునిచేతిలోఁ బడి యనేకకష్టములఁ జెందియుండెను. నారాయణసింహుఁడు పద్మినిని సంహరింపఁబోఁగా నామె నాయింటికొక్కక ననేకదినములు విమల యను నామాంతరమున యోధపురదుర్గమున కల్యాణీ సహచారిణియై దినములుగడిపెను. పద్మినిపుత్త్రికయే వనదుర్గేశ్వరియగు భగవతి. నారాయణసింహుని బారినుండి, భగవతి నొకభిల్లుఁడు రక్షించి తననివాసమగు వనదుర్గమునకుఁ గొనిపోయి పెంచుకొనెను. భిల్లుని యనంతరమున భగవతియే వనదుర్గేశ్వరి యయ్యెను. పద్మిని కల్యాణి మరణించువరకు, కల్యాణికి మాత్రము, యోధపురరాజపుత్త్రికయు నగు సౌదామిని మ్లేచ్ఛశిబిరగత యగుటచేతను స్థానభ్రష్ట యయ్యెను.

విమలయే పద్మినియని చాలకాల మెవ్వరు నెఱుంగఁ లేకపోయిరి. భగవతియే తనపుత్త్రికయని పద్మినియు గ్రహించియుండలేదు. ఒకదినమున భగవతీసౌదామినులు తమకు సన్న్యాసాపరిపూర్తియైనపెనిమి గిరిమునకుఁ గాషాయవస్త్రములను, శిరమున రుద్రాక్షమాలిక నింకొక చేతను పసిల చిగుర

జాలమున, వక్షమున రుద్రాక్షమాలికాసహస్రమును ధరించియున్న సమయమున భగవతియే వనదుర్గమును పరిశాంతి సహితమగు తపోవనమునుగా మార్పఁదలఁచి తపశ్చరిత్రము నెల్ల సౌదామినికెఱిఁగించుచుండెను. ఆసమయమున పద్మిని. యామాటలను విని భగవతియే తనపుత్రి యని గుర్తించి తోఁగాలునవచ్చి కౌఁగిలించుకొని,

“చిన్నతనయా! దౌర్భాగ్యురాలగు నీతల్లి పద్మిని యింకను జీవించియేయున్నది.” అనిపలుకుచు దుఃఖించెను.†

తరువాత కొన్నినాళ్ళు పద్మినియెవ్వరికిని గనపడలేదు భగవతియు నాపె జనిపోవుట నంతగా విమర్శించియుండలేదు. తరువాత మరల పద్మిని యిదే కనఁబడుట. సౌదామినియు నాగసింహుఁడుఁగూడ, నామెను వెంటనే గుర్తించిరి.

పసివాఁడగు సదాశివుఁడు పద్మినివికృతాకారమునకు భీతినంది, “వెఱ్ఱిముండ వెఱ్ఱిముండ” అనిపలుకుచు భయకంపితుఁడై సౌదామినిం గౌఁగిలించుకొనియెను.

సౌదామిని బాలునివీపుఁ దట్టి,

“నాయనా! భయపడకుము. వెఱ్ఱిముండ కాదు. మన పద్మినియే. మనకు పిన్నియగును.” అనిపలికెను.

సౌదామినిపలుకులకు నాగసింహుఁడు నాశ్చర్యమును గలిగించెను.

* † వనదుర్గము 2 వ భాగము 17వ ప్రకరణము చూడుఁడు.

"అమ్మా! యీమె మన విమలకాదా? పద్మినియనియు మనపిన్నియనియుఁ బలికెదవేమి?" అనియడిగెను.

సౌదా—నాయనా! ఆమె మనవద్ద విమలయను పేరుతో ప్రచ్ఛన్నముగ దినములు గడిపినది. అమ్మ మరణించినతరువాత కోకనాడకు వచ్చినది. అప్పుడామె మన భగవతి తల్లియని తెలిసినది. భగవతి తన్ను సోదరియని పిలుచుచున్నది. అందుచేత మనపిన్నియని పలికితిని.

ఆ మాటలువిని పద్మినిమఱల వికటహాసముఁ జేసెను. బాలుఁడు మఱల భీతిఁజెందెను. సౌదామినిమరల బాలుని భీతిఁ దీర్చెను.

పద్మిని తనకెదురుగ వచ్చియున్న సౌదామినిని పలువెర్రి తేరి పారఁజూచి. "ఏవరీవిత? శిష్యేశ్వరుఁడగు నగరకైవడి నీవీ కాదా! ఇప్పుడు నున్న దేమి? హాహాహాహాహా!" అనియెను.

పద్మిని ప్రచ్ఛన్నవేషమున సంచరించుటవలన మందిరమున బహువస్త్రములుండి యున్నవి. అందు కొన్నింటిని తాల్చి ఉన్మత్తురాలై యుండెను. ఆమెహృదయము మంచిదని యెఱుఁగుటకు సంపూర్ణముగఁ దెలియదు. ఆమె సహజముగఁ గాని కారణముగఁ గాని యొకటెవ్వరు జెప్పించి యెఱుఁగదు. అట్టి పరిహాసస్వభావముగల వారికైన నిది పరిహాసమునకుఁ దగిన సమయముగాదు. అట్టిస్థితిలో సత్యవర్తనము గుణముగలదియగు విమల; సనాతనకర్ణానుగల విమల; కలయఁదగిన కానిపించి

యెఱుంగని విమల; సౌదామినిం బోలెఁ బ్రాణపదముగాఁ జూచు కొనినవిమల; యోధపురరాజకుటుంబమునకుఁ జేలలోని నాలు కవలె ప్రవర్తిల్లిన విమల; ఇట్టి యీసమయమున నీస్థితిలో పకపక నవ్వుటయేమి? గర్భశూలాయమానములగు పలుకు లచే నెత్తి పొడుచుటయేమి? ఇవి సహజములైన విమలలక్షణ ములు కావే! కాకున్న నిట్టిప్రవర్తనమేమి? సదాశివుఁడని సట్టేమొ యున్మాదినియై యుండునా?

ఇట్లు కలఁచి కలఁచి యజితసింహుఁడు శిరము మోదుకొని,

“కటకటా! ఎంతనిర్భాగ్యుఁడను. ఎందఱికింక నావలన నేవిధములఁ దుస్థితులకు పాలుగావలసియున్నారో!” అని యేడ్వసాగెను.

సౌదా.—నాయనా! ఏడ్చియేడ్చి కన్నులు వాచిపోవుచున్నవి. ఏడ్చినయెడల నేమి ప్రయోజనము? ఊరడిల్లుము.

అజితసింహుఁడు కన్నులు తుడుచుకొని,

“బిడ్డా! నాడుము. ఏడ్పు నాకుఁగాక యింకెవ్వరికి? ఎట్టి సుగుణశీలయగు విమల యిప్పుడిట్లు వెఱ్ఱిదైపోయినదో! ఇది యంతయు నాపాపమే. నాపాపమే”

అని మరలనేడ్చెను. పద్మిని యతనిఁ జూచి, పరిహా సించి నవ్వుచు;

వెఱ్ఱి! వెఱ్ఱి!! వెఱ్ఱియెవ్వరికి? నీకా? నాకా? ఎంత వెఱ్ఱి వాఁడవు గాకున్న రత్నమువంటిబిడ్డను తెఱకకిచ్చి పెండ్లిసే

యుదువు? వెఱ్ఱియట! పాపలోకమునకు సిగ్గందుమా లేదో!"
అనియెను. *

అ — ఔనమ్మా వినలేదా? ఔను. నిజము నొప్పితివి. నేనే వెఱ్ఱివాఁడను. నే నా వెఱ్ఱిపనిని చేసియుండుటచేతనే నీవు వెఱ్ఱిదానవని పలుకవలసి వచ్చెను. ఇఁక నట్టిపని చేయను. మరల వెఱ్ఱివాఁడను కాను.

ఈ గండ్రగోళమంతయు నావల శాంతముగ యోచనా నిమగ్నయైయున్న భగవతి వినెను. భగవతి లోపలకు వచ్చి చూచునప్పటికి తన తల్లి వాఁకిట నిలచియున్నది. నాఁడు తన్ను గుర్తించిన తరువాత, మరల నీయాకృతితో నామె భగవతికిఁ గాన్పించుట కిదియే ప్రారంభము. భగవతి యేమో పలుకఁబోవుచుండఁగనే పద్మిని గొప్ప కంఠముతోఁ బలుకసాగెను.

పద్మి — బిడ్డా! భగవతీ! చూడుచూడు. ఈతఁడిప్పుడి యుపహసింపుచు నన్ను వెఱ్ఱివాఁడనుచున్నాఁడు. వెఱ్ఱియఁట! వెఱ్ఱి!! తనకా వెఱ్ఱినాకా? భగవతికి సంతసమా మాటలు విపరీతముగాఁ దోఁచెను.

“అమ్మా! నీవించుక విశ్రాంతిఁ బుచ్చుకొనుట మంచిది. లోపలకు రమ్మా” అని భగవతి పలికెను.

పద్మి — బిడ్డా! నాకడుపునఁ బుట్టినపుత్రికారత్నమవు నీవు చల్లగానుండ, నాకది విశ్రాంతి కాదటమ్మా! నాకు వెఱ్ఱి యెత్తినదని యెవఁడు పలుకఁగలఁడు. మాఁకు వ్రేలిగణిపెట్టు లేదు. ఆబాలుఁడు సుమిత్రము, నన్ను వ్రేలితోఁ జూపి “వెఱ్ఱి

మున్నది" అని యీముసలాయనతోఁ జెప్పుచున్నాఁడు. వీరు కేవలమనుష్యులు కారు. వీరికి వ్యవహారము కాదు. మనుష్యుల కంటె అనేక వేల్పులయ్యు మేర్పడియున్నది. ఇఁకేమున్నది? భగవతి యీమెకొకనాఁటిత్తుఁ గల్గిన యున్మాదావస్థకు ఇంకను విచారింపవలదు, నామెను స్వయముగా మందిరాభ్యంతరమునకుఁ గొనిపోయెను. రాజసింహుఁడు అచ్చటనే కూర్చుండి యాచికిత్స ముగియుదాఁక యుండెను.

పంచమ ప్రకరణము.

ప్రదియా వేశము.

ఆ రాజసింహుఁడు సదాశివునితోఁ గలసి, తపోవనము నుండి జోషపురమునకు వచ్చునప్పటికి నతనిరాక విమలానందుఁడు గాన్పించెను. విమలానందుఁడు కల్యాణియు నానంతరము నతనితో నుప్పొంగుచు సహగులు యోధపురమునకు వచ్చి యతనిం బాలనో దార్చియుండెను. ఐనను కేసరిపుత్రుఁడగు జోషపురీశ్వరుని ఘ్రాణము నారట సందలేదని తెలిసికొని, విమలానందుఁడు నీ తగువాని సమయము తనకు దొరకదయ్యెనని యెల్ల వచ్చి కొంత తడవ రాజసింహునితోఁ నిష్టేచ్ఛ సంభాషించి యనుగుణుం డగుటయుఁ గలదు. అట్టి సమయమునందా యనుగ్రహశాల్య మిత్రులును, తామొనర్చిన బాల్యకాలము నుండి విచిత్ర విషయము లనేకము లను చెప్పుకొను చుండుదురు. నాముచ్చటలు

కలకమా లేదు. నానావిధ భాషణములతోడ ననేకశతపూర్వ చంద్రికాయామినులు గడచిపోయెను. అందు ముఖ్యముగ కల్యాణికిని, తనకును జరిగిన ప్రణయకలహములమాట తన కల్యాణితో సమాగమమైన ప్రథమదివసమునందలి విచిత్రప్రేమసంభాషణములును, అందలి మాధురీమయము నగు విమలానందముతో సంభాషించు చిత్తోద్యానవనములును, అందులకు లావణ్యవతియగు కల్యాణి సిగ్గుపడుటయు మున్నగు ననేకవిషయములతో నిండి యుండుచుండెను.

అశోకసింహుడు ప్రక్కప్రక్కల తాను కల్యాణియెడల నొనరించిన యపరాధమును, సౌదామినియందు గావించిన ద్రోహమును దలంచుకొని మిగుల దుఃఖార్తుండై శోకించుచుండెను. ఆకాశతలమున దివ్యశోభల నక్షత్రతారాపరిపూర్ణ తవే వెలుంగు తారకాధిపతియగు చంద్రునికిరణజాలము లాకసికి నున్నకొలంకు లయందలి బాష్పబిందువులలో ప్రతిఫలించుచుండెను. దుఃఖాక్రాంతుడగు నశోకసింహుని దుఃఖాక్రందనము ను దిశాకామినీమణులు విస్మితశ్రవణములతో నాలకించి తలంకించుచుండెడివి. సమీపమునందలి తరుశాఖలను నొంగి ప్రత్యుత్తరములతో నాలకించుచుండెడివి. అర్ధరాత్రము లయందు వృక్షశాఖాంచలముల నాసీనలైయున్న కోకిలలు మాలికలు తమ సహజమృదుమాధురీమయకంఠస్వరము లతో “ఊఁ” కొట్టుచుండెడివి. ఒక్కొక్కవేళ నశోకసింహుడు

భూతకాలగర్భంబులగు సమస్తదుఃఖవిషయములు నొక్కమా
ఱుగ స్మృతికివచ్చి బిగ్గఱగా ముక్తకంఠమున హాహాయని దుఃఖిం
చుచుండువాఁడు. ఆదుఃఖమునకు ప్రకృతిసయితము ప్రకంపిత
యగుచుండెడిది. ఆవిషాదసమయములయందువిమలానందుని
యనునయవాక్యములు రవంతైన ప్రయోజనముగాకపోవుటం
దెలిసికొని, యాతఁ డజితసింహునికన్నులనుఁ దుడిచి లోప
లకుఁ దీసికొనిపోవుచుండెడివాఁడు. మహాసుఖానుభవమునఁ జీవిం
చిన యజితసింహుని జీవనమార్గ మిట్టిదుర్భరకష్టకంటకనిచ
యముచే నిండియున్నది.

సదాశివునిఁ బెంచుకొనినపిదప నజితసింహునకుఁ గొం
త మనస్థైర్యము గలిగెను. నిశ్చలభావముతో నాతఁడిప్పుడొ
కింత మనుష్యులలోఁ గలసి యున్నాఁడు. సదాశివునిఁ దాను
పెంచుకొనిన వృత్తాంతము నజితసింహుఁడు విమలానందున
కుఁ దెలియఁజేసి యాతనినొక్కమాఱు యోధపురమునకు
రమ్మని వ్రాసియుండెను. కాని, యాదినములలో విమలానం
దున కేదో యొక కార్యభారము పైఁబడియుండుటచేత రాఁగా
లక పోయెను. ఈలోపల నజితుఁడు తపోవనమున కరుగుట
యు, నచ్చట దేవీపద్మసన్నిధానమున సల్పిన ప్రతిజ్ఞయు
గతప్రకరణములయందు మాపాఠకులు చదివియున్నారు.

అజితసింహుఁడు తపోవనమునుండి మరలి వచ్చినప్పటి
కతనిహృదయదౌర్బల్య మెగిరి పోయెను. ఆతనియాత్మ

శాంతినందియున్నది. వెనుకటి భావములన్నియును తారుమారైపోయినవి.

ఈసారి విమలానందుఁడు యోధపురమునకు వచ్చినప్పుడజితసింహునకాత్మశాంతినిఁ గల్గించుటకై కొన్ని వేదాంతగ్రంథములనుఁ దనవెంటఁ గొనివచ్చెను.

శకటావతరణ మొనరించి యజితసింహసదాశివులింటి లోనికి వచ్చిరి. గుమ్మమునందే వారికంటికి విమలానందుని విమలమూర్తి లోచనగోచరమయ్యెను. అజితసింహవిమలానందులు హర్షముతో నన్యోన్యాలింగనముఁ గావించుకొని సౌధాంతరమున కరిగిరి. లేఖాపరిచయమువలన ప్రథమవీక్షణముననే సదాశివుని విమలానందుఁడు గుర్తించెను.

* * * *

అవశిష్టములన్నియుఁ దీరినతరువాత విమలానంద సదాశివులతో నజితసింహుఁడు తాంబూలచర్వణము చేయుచు నొకచో నాసీనుఁడై యుండెను. అప్పుడు వారిట్లు సావకాశముగ సంభాషించుకొనసాగిరి.

విమ—మిత్రమా! నీవు పెంచుకొనుచుంటినని నాకు తెలియఁజేసిన బాలుఁడితఁడే యనుకొనుచున్నాను.

అజి—ఔను. విమలానందా! ఈబాలునిది శ్యామలవర్ణమే యైనను చక్కనియవయవసౌష్టవముగల్గి యందముగానున్నాఁడుగాదా! నీయభిప్రాయమేమి?

విమ.—అత్తా! శ్యామలవర్ణమైనంత మాత్రమున నందీని సౌష్ఠవమునకు లోపమెట్లగును? ఇంతేకాక, నాకుతక్కిన వర్ణములన్నిటికన్న శ్యామలవర్ణమునందే గౌరవము విశేషము. విమలానందుఁ డాలోచనా శూన్యుఁడై, యేమాటయు నాడువాఁడుగాఁడు. అతఁడు తానాడినమాటను చక్కగా సమర్థించుకొనఁగలిగిన నేర్పుగలవాఁడు. ఇప్పుడాతఁడనిన మాటయు, సనాలోచితముగ నాడినది గాదనియు, దానికేదియో చిన్నయుపన్యాసము నాతఁడు చెప్పఁబోవుననియు, వజ్రేశ్వరుఁ డెఱుంగును. అందుచే నాతఁడా మాటపై నింకేమి చెప్పునో వినఁదలంచి, కుతూహలదృష్టితో నాతనివంకఁ జూచుచుండెను. ఆభావము నెఱిఁగి విమలానందుఁడు చెప్ప దొడంగెను.

విమ.—మిత్రమా! శ్యామలవర్ణ మత్యంతపవిత్రమైనది. సర్వవిశాలప్రకృతికిని శ్యామలవర్ణమే యాధారభూతమైనది. ఈపలుకులు నీకాశ్చర్యకరములుగాఁ దోఁపవచ్చును. కాని, చూడుము. భగవత్స్వరూప మిదమిత్థమని నిర్ణయించినవారింతవఱ కెవ్వరును లేరుగదా! అట్టిరూపము శ్యామలవర్ణముతోడనే హిందూచిత్రకారుఁడు చిత్రించుచున్నాఁడు. ప్రకృతి కాధారమగు నాదిశక్తియందును, శ్యామలవర్ణమునే వేయుచున్నాఁడు. అగాధమై, నిర్మలమైయుండు సాగరమునకును సత్యవర్ణమై, యనంతమగు నాకాశమునకున

మూర్తమగు సమస్తప్రకృతికిని, శ్యామలవర్ణమునే చిత్రించు చున్నాఁడు. ఇందులకేదోయొక హేతువుండక యుండదు గదా! అదియేమైయుండునో నీవుచెప్పఁగలవా?

అ:— మిత్రమా! అతినిగూఢమును, అత్యంత పవిత్రమును, భావసంకీర్ణమును, నగు నీప్రశ్నకు చెప్పఁగలిగినంతటి విజ్ఞానముఁ గలవాఁడనో కానో నీవెఱుంగవా!

చి:— సరే. అట్లైన నాలకింపుము. సహస్ర శీర్షం దేవం అను పురుషసూక్తప్రవచనమున కర్థాంతరమేమి? జగదీశ్వరునకు వేయితలలు గలవనియా? కాదు. సహస్రశబ్దమునకు "లెక్కింపరాని" అనుభావము. లెక్కింపరాని తలలు మాత్రముగలవా? అనియును వట్టిదే. ప్రపంచమంతయు జగన్నాథుని రూపమే. అందుచేత జగమునందలి ప్రాణులందరును భగవంతుని యొక భాగములే. అందులకే, "ఇందుగలడందులేడని సందేహమువలదు" అని దానవబాలుఁడగు ప్రహ్లాదుఁడు పరమేశ్వరుని జగన్మయత్వము నెఱింగించి యున్నాడు. అన్నిప్రాణులయందును యీశ్వరుఁడు గలడు. అందుచే ప్రకృతియంతయును యీశ్వరుఁడే. అట్లయిన ప్రకృతి యీశ్వరుఁడేకాని, శ్యామలాకారమునకును, ప్రకృతికిని సంబంధమేమని యందువా! అట్లైన ప్రకృతికి గలవర్ణము శ్యామలమే. అగాధమగు సముద్రము నొక్కమాఱు పరికింపుము. శ్యామలమై కాన్పించును. విశాలోన్నతమగు గగనము దిలకింపు

ము. అదియును శ్యామలమే. దూరస్థమగు పర్వతశిఖరసమూహాది సమస్తప్రకృతిని దిలకింపుము. అంతయును మనభౌతిక నేత్రములకు శ్యామలవర్ణసంయుక్తమై తోఁచును. ఇట్టిప్రకృతియే పరమేశ్వరుని యాకృతి. కావున, నాతనికి నయితము విశేషవేదాంతభావసంపన్నుఁడగు హిందూచిత్రకారుఁడు భగవదాకృతికి శ్యామవర్ణమునే వేయుచున్నాఁడు. ఈవర్ణము నందింతటి భావముకలదు. నాకీవర్ణమనిన నీహేతువుచేతనే విశేషగౌరవము గలదు. కావున, మన సదాశివుని యాకారావర్ణము లెంతపవిత్రమైనవి. ఇతఁడు మహాకృష్ణశాలియని నాయభిప్రాయము.

ఇటుచూడ విమలానందునితోఁ జిన్నమూర్తిఁ బట్టుకొని, పై భావములు యుపన్యాసము నిచ్చుచుండెను. ఇది యంతయు సదాశివునకు మొదటినుండియు నభ్యాసము. అందుచేత నాతనిసంభాషణము విశేషముగ నాశ్చర్యమునందక పోయినను, ఆతని యోచనాసామర్థ్యమునకును పరిశీలనాశక్తికిని, మిగుల నబ్బురమందెను. విమలానందుఁడు చెప్పినదంతయు సదాశివునకుఁగూడ దెలిసిపోయెను. ఆతనిబోధ యంతటి సులభగ్రాహ్యమై యుండెను.

అతఁడు—మిత్రమా! నీవు మన సదాశివుఁడదృష్టశాలి యని చెప్పితివి గదా? నాకావిషయమును మరింత విపులముగ నెఱిఁగింపుము?

విమలానందునకు హస్తపరీక్ష కొంచెము తెలియును. కావున నాతఁడు రాజునానతిప్రై సదాశివునిచేతిని విశేషపరిశీలనముగ కొంత సేపువఱకుఁ గాంచి, సవిమర్శకముగ శిరఃప్రకంపనముచేసి, చేతినివదలివేసి పెదవివిఱచెను.

ఇంతవఱకాతనిమోమునందే దృష్టియుంచి లక్షించుచుండిన రాజు త్వరపడుచు "స్వామీ! పెదవివిఱచితి వేమి? ఏమైన దుర్ఘటసంఘటనము గలదా?" అని యడిగెను.

విమ—నీకేలాగు నతిప్రియుఁడో యెంచుకొను మంత్రియుండును. నేనేమిచెప్పిన నీకేమి కష్టము కల్గించునోయని దురాలోచనలు చింతించుచున్నాను.

రా—నీవిప్పు డెట్టిదైనను చెప్పనక్కరలేదు. ప్రాగుప్తముగ విశేషముగను... నాకు విశేషచింత సంతాపములఁ గల్గించినట్లగును.

విమ—అదియును నిజమే. నీకు చెప్పక తప్పదు. నిజము. ఈ సదాశివునకు మూఁడుసంవత్సరములలోఁ గొప్పగండము రానున్నది.

అధి—స్వామీ! బాగుగాపరిశీలించియే చెప్పితివా?

విమ—నీకు మఱియొకవిధముగా చెప్పుదునా? అదిగాక నీ కిది సంతోషపాదకమగువార్తనా? చేతిరేఖలుగ్రైదుసారులు సవిమర్శకదృష్టితోఁ జూచి సరి చెప్పితిని. ఇది తప్పదు. గండము నిశ్చలమైనమాట.

అ—అనుమానము లేదా! నీవిట్లనుచుంటివేమి? ఒక జో

తిష్కుఁడీ బాలునకు పదాఱవయేట యోధపుర రాజ్యాధిపతి యగు మహత్తరయోగమున్నట్లు చెప్పెనే?

విమ—ఉండవచ్చును. అదియొక యాశ్చర్యముకాదు. ఏమనిన; నేనిప్పుడీ బాలునకుఁ గల్గునని చెప్పినగండ మసాధారణమైనది. దైవసహాయము రవంత కల్గినఁ దప్పిపోవలసినదే. కాని,సామాన్యముగ తప్పదు. ఆగండమున నీతనికి మరణమే సిద్ధము. కాక, దైవయోగమున తప్పినచో నింకేరి యదృష్టజాతకమ్మిఁక గలుగదు. ఒక యోధపురరాజ్యయోగమే కాదు. సురరాజ్యాధిపత్యయోగమైననుఁ గలుగవలసినదే. అజితసింహుఁడిప్పుడు విమలానందుని మాటలను విశ్వసించెను. గండమును దలంచుకొనినప్పుడాతనిహృదయము కలఁక వీడి విషాదమయమయ్యెను. ఆతఁడు పెదవి చప్పరించి యసంతృప్తిని సూచించుచు "ధనాకాంక్షియగు నాజ్యోతిష్కుఁడు రాజ్యప్రాప్తిమాటనే నాకెఱిఁగించెనుగాని గండముమాటను చెప్పలేదుసుమా!" అని పలికెను. కాని. సదాశివుఁడా మాట కడ్డమువచ్చి.

"దాదా! జ్యోతిష్కుని దూషింపకుము. పాప మాతఁడు కేవల ధనాకాంక్షికాఁడు. తమరు వినుటయందు పరాకుపడి యుందురేమో. కాని, మూఁడునాలు గేండ్లలో నాకు గండముగలదనుమాటను జ్యోతిష్కుఁడు స్పష్టముగ చెప్పినాఁడు." అని పలికెను.

అ—(ఆశ్చర్యముతో) దాదా! అట్లనా? పోనిమ్ము; అట్లయిన నీవైనను నాకీమాట నేల చెప్పితివిగావు?

సదా—మీరామాటనువిని యుందురనుకొంటిని. అది గాక తమరు నన్ను పూచుకొందుమనుమాటలోని యర్థమును, తమకిప్పటివఱకు నాయందుగల యవ్యాజమగు కరుణయు, నాలోచింపఁగా, సత్యాదిష్టుఁడు చెప్పిన గండమును తప్పించుటయే మీవిశేషోద్దేశమైనట్లు నాకుఁ దోఁచినది.

అ—నీకెట్లుతోఁచినను, యీమహోపాయకర విషయమునుగుఱించినాతోడ కొంచెమైన నీవుప్రస్తావించి యుండవలసినది.

ఆమాటవిని సదాశివుఁడు క్రిందికిఁజూచుచు;

"దాదా! మీరాలోచించిన లాభమేమి? మీరిదివఱకు ప్రపంచవృత్తులకన్నిటిని మఱచి, కతించిన మాయమ్మగారిని తపోవనమునందున్న అక్కడనె వెలంచుగాని, మహావిచారమును మునింగి యుండువారిరియును, నిష్కారణ వానలననే మీరింత మాత్రమైన నానందముతోనున్నారనియు, నాకు మీగనే నిసమయమున వచేశాలు చెప్పెరి. ఇది నాయదృష్టమే దాయని సంతృప్తుఁడనై యున్ననేను మీకు నాగండమువిషయమైన విచారవార్తనుఁ జెప్పి, మిమ్ము నిష్కారణముగ దుఃఖపెట్టఁ గలనా? నాగతి కేమి? నావిధియెట్లున్నదో యట్లనుగులము. అందులకు నాకువిచారమేల? ఇంతవఱకు నావాఁడు, తపనాఁ

డను, దిక్కుమొక్కులేక పంచపంచల సంచరించిన వాఁడను గానా నేను? అట్టి నాకిట్టి మహాగౌరవమును యీరాజ్యమున నావంటి యే సామాన్యజనులకును లభింపని మీయాదరణాను గ్రహములును, యీమహావైభవమును గల్గుటయే నాకు పదివేలు. తమదయ లేకున్న నేనెప్పటి కేమైయుందునో” అని పలికెను.

ఆమాటలువిని యాతని చిత్తపారిశుద్ధ్యమునకు నానందమునంది యువసింహుఁడా గాలునిఁ గౌఁగిలించుకొని చాల మెచ్చి మురిసిపోయెను. విమలానందుఁడును సదాశివుని మాటలకు చాల సంతృప్తుఁడయ్యెను. ఆతఁడు గాలుఁడైనను హృదయము గాలకమున్నతమైనదనియును, విశ్వాసయుతుఁడనియును, మనస్సున స్పష్టముగ తలఁచెను. ఇట్టి గాలుని యందీశ్వరుని కేమాత్రము కనికరమున్నను, అన్యాయము చేయఁడనియును, గండము తప్పనేవచ్చు ననియుఁ దలంచెను.

ఆ సింహుని హృదయ మెంతయు చింతాకులమై యున్నది. ఆతఁడు కొంతసేపాలోచించి నిట్టూర్పు విడిచి,

“విమలానందా! మానవుని కదృష్టము చాలనివేళ హృదయక్షోభమున కేదో యొక దుర్విచారము సంభవించుచునేయుండును సుమా!” అని పలికెను.

అంతసింహుని మనస్సు మరల నొక దుర్విచారమునకు లోనయ్యెనని విమలానందున కాయొక్క మాటచేతనే బోధపడియెను. ఆతని విచారము నెట్టిసమాన్యపుదియే విమ

లానందునకిప్పుడు విధాయకకృత్యమైయుండెను. ఇట్లాలోచిం చుచున్న విమలానందుఁడు తటాలున నజితసింహునితో నేది యోచెప్పవలయునని యాతని మొగమువంకకుఁ జూచునప్పటి కాతనిగుండెలు దడదడ లాడిపోయెను.

అజితసింహుని మొగ మొందుచేతనో భయంకరపరివ ర్తనమును గాంచియుండెను. అది విశేషకోప ఘూర్ణితమైయుం డెను. కన్నులయందు రక్తము పేరుకొనినట్లు తోఁచుచుండెను. ఆననము మిగుల గంభీరమైయుండెను. అప్పుడప్పు డాతఁడు దీర్ఘములగు వేడినిట్టూర్పులు విడుచుచుండెను. ఇందులకేమి కారణము? అతనికిం కలో నేమితోఁచియుండును? ఇప్పుడీతని కీభావోద్రేక మేల గల్గినది?

విమలానందున కేమియుబోధపడలేదు. ఏమిప్రశ్నిం చుటకును బాలుపోలేదు. విమలానందుఁ డాతని సమీపము నకుఁ బోయి వీఁపుదట్టుచు "అజితసింహా! అజితసింహా!" అని పిలిచెను.

అజితసింహుఁడు విమలానందునకు మాఱుపలుకలేదు. అతనివంకకుఁ జూడలేదు. ఊర్ధ్వముఖముగ నేకాగ్రదృష్టితోఁ జూచుచుండెను. అజితసింహునిదృష్టియెట్లు ప్రసరించుచుండెనో యావంకకే విమలానందుఁడు చూచెను. అచ్చటనేమియున్న ది. మందిరమునకుఁ గలవాసములు, దూలములు తప్ప నింకే మియుఁ గనఁబడలేదు. అదియొకవిధమగు భావోద్రేకమై

యుండునని విమలానందుఁ డూహించెను. మరల వెనుకటి వలెనే "అజితసింహా!" అని పిలిచెను.

అజితసింహుఁడు ప్రత్యుత్తర మీయలేదు. ఏకాగ్రి ముగ నన్నే చూచుచు లేచి నిలువఁబడెను. సదాశివుఁ డాతని యుద్రేకమునకు భీతినంది యామందిరమునందలి యొకమూలకుఁబోయి చేతులు వెనుకకుఁ గట్టుకొని బిక్కమొగముతో నిలువఁబడియెను. విమలానందుఁడును లేచి, యజితసింహుని చేయిపట్టుకొని,

"అజితా! అజితా! అదేమి? ఆయుద్రేక మేమి? ఎక్కడికి బోయెదవు? నిలువుము" అని పలికెను.

అజితసింహుఁడు బలవంతముగ తనచేయివిడిపించుకొని విమలానందుని విసరి, యావలకుఁ ద్రోసెను.

విమలానందుఁడు తూలి దూరమునకుఁ బడిపోయెను. సదాశివుఁడు చకితుఁడై మరికొంత వెనుకకు తగ్గెను. మరల నాతని మాటలాడించుటకు విమలానందునకు ధైర్యము చాల లేదు. అజితసింహుని కన్నులెఱ్ఱని నిప్పులవలె మెఱయుచు గిరగిరఁదిరిగిపోవుచున్నవి. కంటిపైన రెప్పపడుటలేదు. ఒకటే దృష్టి.

"రత్నసింహునియాత్మ, శత్రుసంహారము, ప్రతీకారము, సర్వశాత్రవసంహారము, ఘరుక్ షైరు మోసము, ప్రాయశ్చిత్తము, పశ్చాత్తాపము, భగవతీ సంకల్పము, భయంకర ప్రతిజ్ఞ" అని యజితసింహుఁడు పలుకసాగెను.

ఆసిపమాటలయందు దాఁకని భావోద్రేకమును ప్రకటపఱచి మాటలు గొన్ని పినఁబడుచుండెను.

అచ్చెసింహుఁడిప్పుడు వనితతో మాటాడుటలేదు. ఎవ్వరితో మాటలాడుచుండెనో యీశ్వరుఁడెఱుంగును. విమల సందుడిప్పుడు నాతనితో నేమియుఁ బలుకలేకపోయెను. సదాశివుఁడు గడగడ వణఁకుచుండెను. విమలానందుఁడాతనిఁ దన దగ్గఱకుఁ దీసికొని వీపుదట్టెను.

అచ్చెసింహుఁడు వెనుకటివలెనే నవ్వుచుండెను. కాని, యిప్పుడాతని మొగమున క్రోధములేదు. అదిక్రమక్రమముగా శాంతినందఁ జొచ్చెను. అందు భక్తిభావ ముద్యోతకమగుచుండెను.

“మహానుభావా! అచ్చెసింహా! నీకు నమస్కారము. చిన్నవాఁడనైనను నీకు నమస్కారము. నీ గాంభీర్యపూరిత మహాశక్తితో భరింపుచున్న మిమ్ము పరితపించు దుఃఖమూలము నేఁడుప్పొంగుచున్నది. నేను మహాపాపాత్ముఁడను. నీ ఘోరమరణమునకు నేనే కారణము. నాయధఃపతనముతో పాటుగా మీకు దిఱిగి నను దుఃఖమును గల్పించితిని. నా పాపాగ్నిహింసకము పశ్చాత్తప్తుఁడను. నా పాపమునకుఁదగిన కాత్యాయనీశక్తి పాదములు సాక్షిగా నీకాత్మశాంతిని గల్పించెదనని ప్రమాణము

చేసితిని. నా సదాశివునకు గండమును చిత్తక్షోభమునకు పాల్ప
డియున్నాను. వాని కెవ్వఁడు గండమును గల్గించునో చూచు
చుంగాక. నా శరీరమున ప్రాణములున్నంతవఱకు నాకింక జఱుఁ
గదు. నేను వేయి దేవతలను నమ్మలేదు. నీయాత్మశక్తియే
నాకు లోకం. శాంతి. నీయాత్మకు శాంతి."

అని పలుకుచు సపత్రపింపాయుఁ మూర్ఛిల్లి చందన
మున నేలపైఁ బడిపోయెను. విమలానందుఁడు వచ్చియామెఁ
పడకుండఁ బట్టుకొనెను.

ఓం శాంతిః

ప్రథమభాగము.

సంపూర్ణము.





తపోవనము.

(చరిత్రాత్మక నవల.)

ద్వితీయ భాగము.

మొదటి ప్రకరణము.

కోటలోని కాలనాగము.

అమరసింహ రాణావారి మరణానంతరమున చిత్తూరురాజ్యము నయితమంత గతిలేనిదుస్థితినందెను. రాణాయమరసింహునకు భగవానుసింహుఁడను పేరుగల మంత్రియొకఁడుండెను. అతఁడే యిప్పుడు రాణాసింహాసనముపై కిరీటమునుంచి, యాసమీపమున వేరొక యాసనముపైఁగూర్చుండి, గతించిన రాజుపేరుమీఁద రాజ్యపరిపాలనముఁ జేయుచున్నాఁడు.

ఇట్లు చేయుచుండుటచేతను, భగవాన్‌సింహుఁడు చెప్పు శ్రీరంగ నీతులచేతను, నాతఁడు ధర్మప్రవర్తకుఁడని చిత్తూరు రాజ్యమునందలి ప్రజలొక్కవేళ తలంచుచున్నను, అతఁడట్టివాఁడు కాఁడనియు ప్రజలకన్న మాపాఠకులే ముందుగా గ్రహింపఁగలరని విశ్వసించుచున్నాము.

అది సాయంసమయము. ఆసన్నాస్తశైలుఁడగు సహస్ర మయూఖుఁడు మిగుల విస్తృతమగు బింబముతో నుండె, ఉష్ణ తాపహీనుఁడుగ తేజోమండలముతో నుండె, పశ్చిమదిశాకాశంబున గా త సువర్ణకాంతులచే మిశ్రితములగు సాయంతన మేఘములచే నభో మండలము ప్రసన్నమై యుండెను. మందిరోద్యానమునందలి తరుశాఖాంతరముల నున్న కోమలములగు పల్లవములు హరి త ప్రభములై సూర్యరశ్మివలన ప్రతిఫలించుచు రక్తశ్రీ ముగ వింత యందము నొసంగుచుండెను.

ఆరామ ప్రాసాదమునందలి పశ్చిమభాగమున కాలి యున్న గవాక్షప్రదేశమున, అమిత్రవాతాయనపథమున నొక బాలామణి కూర్చుండి యుండెను. ఆమె పదునారు వర్షములు ప్రాయము గలదై యుండెను. ఆమె శిరోజములు నల్లనై భుజములందు వివృతములై పడియుండెను. ఆమె గులాబిరంగుకలమేనిమున, హరితారుణవర్ణమిశ్రితమగు చేల మును ధరించియుండెను. ఆమె యౌవనము లావణ్యరూ పసంభారమును ఎరువముచే నింపి మిగుల శోభిల్లెను. ఆమె ముఖమున విచారమేమాత్రమును సూచింపఁబడుచుం డలేదు. పరిపూర్ణవిశ్వాసభావమున ముఖము మిలమిల్లాడు చు శోభాయమానమై యుండెను. ఆమె పాద సౌందర్యంబు మనోహర మై పూర్ణచంద్రికాసదృశమై పవిత్రమగు నేత్రములందు చిన్న గుంటలు పడుచుండెను. ఆమె యానాటి యోగాంత

గవాక్షమున నన్వేషించుచు వేచియుండెను. ఆమె మాటి మాటికిని గవాక్షమునుండి క్రిందికి చూచుచుండెను.

ఏదేని యొక కార్యమునకైగాని, యొక వ్యక్తికైగాని వేచియున్నవారికి కాలము మిగుల మందముగ నడచుచుండు ను. అట్టిసమయమునం దాకార్యము కాకున్నను, ఆవ్యక్తి రాకున్నను, వేచియున్నవారల యాశాభంగము కలుగకడు విపరీతమైపోవును. నిమిషములు యుగములైనట్లు కాలమతి మందవాహినియై యుండును. ఎక్కడ చీమ చిటుక్కుమన్నం త స్వల్పధ్వనియైనను, తన హృదయగతవ్యక్తియే వచ్చుచుం డినట్లుకారణముగఁ దోఁచుచుండును. అందు విరహులగువారి యవస్థ యత్యంత వర్ణనాతీతము.

ఆబాలిక యట్లే యాసీనయై యుండెను. క్రమముగా నంధకారము దిశాముఖములందు వ్యాపించి సాంద్రముగ నల ముకొనుచుండెను. మందిరమంతయు ననంఖ్యాకములగు దీప కాంతులచే నలంకృతమై విచిత్రకాంతిప్రభాసము ద్యోతిత మగుచుండెను. ఇంతలో నొకపరిచారిక యొక దీపముంగొని వచ్చి యటనుంచెను. ఆపరిచారిక రాకకు తుత్రిళ్ళిపడి, యా బాలిక జాగ్రత్స్వప్నమునుండి మేల్కొనియెను. బాలిక పరిచారికంజూచి.

“ఇప్పుడెన్నిగంటలైన దే!” అని యడిగెను.

"అంతలేమో. కాని, చీకటిమాత్రము వ్యాపించినది."

బాలిక దిగులునొందెను. నిజముగా సంధ్యారమే! ప్రకృతికి గల్గిన మార్పు నింతవఱకామె గుర్తించి యుండలేదు.

"వత్తునన్న పిరప యెన్నఁడును మాటఁదప్పినదిలేదే! నేఁడేల నింతజాగైనది." అని తలంచి యాబాల తానువేఁచియున్న వ్యక్తిరాకయందు నిరాశాభావముంబూనెను. ఆమె యాస్థలమునుండి లేచి వెడలిపోవ నుద్యుక్తురాలగునంతలో నొక పరిచారిక మడువఁబడియున్న యొక కాగితముం దెచ్చి యామెకిచ్చెను. ఆమె తొందరపడుచు దానిం గైకొని.

"దీనినెవరిచ్చినారే!" అని యడిగెను.

"ఒకబాలుఁడెవ్వఁడో దీనిం దెచ్చి నాచేతికిచ్చి "మీ దేవిగారికిమ్మ"ని చెప్పి వెంటనే వెడలిపోయినాఁడమ్మా!"

"దీనినిచ్చిన వారెవ్వరని యడుగలేక పోయితివా?"

"అడిగితిని. కాని, యాబాలుఁడు నాప్రశ్నకుత్తరమీక అంతయు నందేయున్నది; చదువుకొన్నఁ దెలియఁగలదని పలికి వెడలిపోయినాఁడు."

ఆమాటవిని యాబాలిక పరిచారికను సాగనంపి లేఖను విప్పి చదువ సాగెను. అందిట్లున్నది.

"మనోహరీ!

వాగ్దాన ప్రకారముగా నేను నేఁటిసాయంకాలము నీకడకు రాఁజాలక పోయినందులకు మిగుల విచారించుచున్నాను. నేఁడు నామనస్సంతయు చింతాసంక్షుభితమై యున్నది. అందులకు హేతువు నాకే యూహాతీతముగానున్నది. నేనిప్పుడొక యవసరకార్యముపై సరుగుచున్నాను. రెండుమూఁడు దినములలో నే తెంచి నీకు నానోటనే కొన్నివిశేషాంశముల నెఱిఁగింపఁగలనని తోఁచుచున్నది. ఈలోపలనీవెవ్వఱిని విశ్వసింప వలదు. జరుగుచున్న కార్యములు కొంచె మననుకూలముగ జఱుగుచున్నవి. కోటలో నొక కాలసర్పము తిరుగుచున్నదని గ్రహింపుము. సమయ మొదవినప్పుడది మన యిద్దఱిలో నొక్కరినిగాని, వీలయినచో మనయిద్దఱనుఁగాని కాటువేయక మానదని నమ్ముము. మిగుల జాగ్రత్త.

ఇట్లు నీదాసుఁడు."

ఆబాలిక యాలేఖం జదువుకొని మిగుల పరితప్తహృదయ యైపోయెను. కోటలో తమకు కీడుఁగోరుచున్న యా కాలసర్పమెవ్వరో యామె గ్రహింపఁ జాలకపోయెను. ఆమె యొకసారి, పదిసారులు, లెక్కలేనన్నిసారు లాయుత్తరముఁ జదువుకొనియెను. ఆమె కేమియు బోధపడలేదు. కాని, తన ప్రియునకై యెద్దియో మహాపద వేచియున్నట్లు మాత్రము హృదయమునకు స్ఫురించుచుండెను. ఆతఁడు లేఖలో వ్రాసినచందమునసరిగా మూఁడుదినములలోపలదనకడకువచ్చునో?

రాదో? యనినయితము సందేహము గల్గుచుండెను. ఆమె గవాక్షమున కభిముఖముగా నిలువఁబడి నిమీలితనేత్రయై జగదీశ్వరధ్యాననిమగ్నస్వాంతయై

“హేస్వామీ! కృపాసింధూ! దీనరక్షకా! అనాథనాథా! మే మేపాపమెఱుంగని వారము. మమ్ము నీవేల కష్టములపాలు చేయుదువు? నిరపరాధులం గావ బిరుదుగల్గినవాఁడవు గదా నీవు! ఈకోటలోన నిజముగ నొకకాలసర్పము తిరుగుచుండుటయు, మాపైఁ బగఁబూని కాటువేయ నదనునకై వేఁచి యుండుటయు నిజమేయైనను స్వామీ! కాళియాహిగర్వంబును మాయించిన నీ కీయల్పవిషపాత్రంబగు కాలసర్పమేపాటిది? దానింబోకార్చి మమ్ము నిరపాయులంజేసి రక్షింపుము. స్వామీ!” అని ధ్యానించుచుండెను.

రెండవ ప్రకరణము.



లక్ష్మీపల్లి గ్రా—.

ఒక దినమున నుదయపురరాజభవనద్వారముకడ నొకభీకరకాయుఁడు రాజప్రతినిధియగు భగవాన్ సింహుని దర్శన మపేక్షించి కూర్చుండి యుండెను. అతని శరీరవర్ణము మిగుల నల్లఁగానుండెను. ఆటవికులకు సహజమగు పరశువొకటి యాతని దక్షిణహస్తమునందుండెను. భుజముపైనను, కటి.

ప్రదేశమునను, రెండు శార్దూలములు కట్టఁబడి యుండెను. ఆతని నల్లని మొగముపైన నెఱ్ఱఁగా చింతనిప్పులవంటి రెండు కనుగ్రుడ్లును గిరగిరఁదిఱుగుచు మెఱయుచుండెను. శరీరము సాంద్రరోమాచ్ఛాదితమై యుండెను. దండలును, పిక్కలును, తొడలును,వక్షస్థలమును బలిష్ఠములై యుండెను. దుబ్బుగిట్టి గుండ్రముగా దిఱిగిన మీసము లాతని పౌరుషమును స్పష్టపఱచు చుండెను. ఒంటరిగ నాభీకర పురుషు నొక యరణ్యమునఁ దిలకించితిమేని యాతఁడొక వింతయాకృతిగల యడవిజంతువని తలంచుట కేసంశయమును లేదు.

తనరాకను భగవాన్‌సింహుని కెఱుకపఱుప ద్వారరక్షకునిలోనికంపి,: యతఁడచ్చటనున్నయాసనముపైఁ గూర్చుండెను. ఆభీకరకాయుఁడు మాటిమాటికిని భగవాన్‌సింహుఁడు వచ్చుచుండెనేమోయను నాశతో లోపలకు తొంగి చూచుచు నాతనిజాడ గాన్పింపమికి విసుగుకొనుచు, నాదారిని నడచువారినందఱతోను "మీప్రభువునకింకనుఁ దీరికగా లేదా" యనియును, ఎవ్వరో మీకై వేచియున్నారనిచెప్పి యాయన నొక్కసారి బయటకుఁ దీసికొనిరమ్మనియును, నన్నెలోపలకురమ్మన్నచో నేనేవచ్చి నాల్గుమాటలాడివచ్చెదనని చెప్పవలసినదనియును, పలుకుచు నాతఁడుమిగుల నస్థిమిత హృదయుఁడై యుండెను.

పదినిమిషములు గడచినతరువాత తొలుత భగవాన్ సింహునికడకు వార్తఁగొనిపోయిన ద్వారరక్షకుఁడేవచ్చి;

"ప్రభువుగారి సెలవైనది. నావెంటరమ్ము." అనిపలి కెను.

ఆమాటవిని యనాగరికుఁడగు నాయూటవికపురుషుఁడు గంభీరమగు కంఠముతో వార్తనుఁగొనిపోయి యింతతడవు చేసినందులకు సేవకుని, యీమాత్రపుకబురుపంపుటకింతతడ వేల చేయవలయునని యజమానుని, నోటికివచ్చినట్లు దూషించుచు, విసుఁగుదలతో నాతనివెంబడించి యొంటరిగ నేకాంతమందిరమున సుఖాసీనుఁడై యుండిన భగవాన్సింహుని కడకరిగి యెదుటఁ దనసమున్నత దీర్ఘగంభీరాకారముతో నిలువఁబడెను. భగవాన్సింహుఁ డాతనిఁజూచి ప్రముదిత హృదయుఁడై మందహాసముఁ జేయుచు,

"ఓహో! లక్నో! ఎన్నాళ్ళకు దయవచ్చినది? కూర్చుండుము" అనిపలికెను.

లక్నో—భగవాన్సింహుఁడు చూపినయాసనముపైఁ గూరుచుండి మీసము నొడివేయుచు

"తమకులక్నో యింకను జ్ఞప్తియందున్నాఁడా?" అని యడిగెను.

భగ—మిత్రమా! అట్లనెదవేల? నీయుపకారములును, నీస్నేహభావములును మేము మఱువఁదలఁచినను మఱువనిచ్చునా?

లక్నో—ఔనౌను. అందులకే నాకంతటిగొప్పప్రతిఫలము గలిగినది.

భగి—ఇప్పటికి కాఁదగినకార్య మాపగింజలో నర భాగముకాలేదు. నీవింత తొందరపడనేల ?

లక్ష్మి—తొందరపడక శాంతించిన లాభమున్నదా? కార్యములేవియు నంతయనుకూలముగా నుండలేదు.

భగి—ఎందుచేత? నీకేమైనవి శేషములు తెలిసినవా?

లక్ష్మి—అన్నియును విశేషములే. మనముకలలో నైనను తలంపనివి!

భగి—భగవతి యేమైన తనప్రియగు నాందోళనము చేయఁబోవు చున్నదాయేమి?

లక్ష్మి—చెప్పెదవినుము. ఈనడుమ నొకనాఁడువన దుర్గమునకు యోధపురాధిపతి తనవెంట నొకబాలకునిఁ దీసి కొనివచ్చెను.

భగి—ఎవ్వరాబాలకుఁడు?

లక్ష్మి—ఆబాలకుని గాథయే మనము విశేషముగా చర్చింపవలసినది. అదియంతయు మెల్లఁగా నెఱిఁగించెదను. ముందుగా వనదుర్గకథ వినుము. యోధపురరాజును, భగవతి యు సఖ్యభావముతో నుండియు యోధపురేశ్వరుని కుమార్తెయగు సౌదామిని కండ్లనిఁ జూచుటతోడనే మృతినందిన తల్లి జ్ఞప్తికివచ్చినదికాఁబోలును; కొంతతడవు దుఃఖించినది. తరువాత భగవతి యోదార్పఁగా నూరడిల్లినది. యోధపుర రాజు దేవిని గృహమున యెదురుగా నిలువబడి తనకు రాజ్య

కాంతిఁజూపి, భగ్నచిత్తునిగాఁ జేసిన విశ్వాసహీనులునుర క్త సింహులి బలవంతిముగాఁ జంపిన దయారహితమానసులు నగు మ్లేచ్ఛులను నాశనము చేసెదనని ప్రతిజ్ఞ జేసెను. ఇప్పటి స్థితిగతుల ననుసరించి పమయ మొదవినచో యోధపురపు రాజు మాభిల్లసేనలతో తనసేనలనుఁగూడ గలిపి వనదుర్గ సంరక్షణమునకుఁ బంపునని యూహించుచున్నాను.

భిల్లుఁడగు లక్ష్మో వచించిన యాతురివాక్యముల నాల కించి, భగవాన్‌సింహుఁడు కొన్ని నిమిషము లనిమిషలోచనుఁ డై యాతనిమాటలనే యాంతరదృష్టి నాలోచింప సాగెను. లక్ష్మోనయితే మేమియును మాటాడలేదు. కొన్నిక్షణములా మందిరము నిశ్శబ్దముగ నుండెను. తుదకేదియో యొకసంక ల్పమును స్థిరపఱచుకొని, శిరఃప్రకంపన మొనర్చి, భగవాన సింహుఁడు మరల పలుకసాగెను.

భగ—యోధపురరాజు తనవెంటఁ గొనివచ్చిన బా లుని చరిత్రము గలదంటివి వదియేమి ?

లక్ష్మో—ఈతఁడు యోధపురమున వీధులవెంట భిక్ష మెత్తుకొనచుండిన నిరుపేదబాలుఁడఁట! ఒకనాఁడొక జ్యోతిష్యు డు పలువురకు హస్తఫలంబులను జెప్పుచు వీనిహస్తముం గూడ పరిశీలించి పదునాలవయేట యోధపురమున కధిపతి యగునని చెప్పెనఁట! ఆమాటలు నరసింహుఁడు వినెనఁట! ఆయుత్తరక్షణము మొదలుకొని వానిని దరిద్రదేవత సం

పూర్ణముగ వదలిపోయినది. అజితసింహుఁడేమి యూహించు
కొనియెనోకాని బాలునిఁదెచ్చి పెంచుకొనుచున్నాఁడఁట !

భగ—ఇందువలన నాతనియుద్దేశ మేమైయుండునో ?

లక్ష్మి—అదియెవ్వఁడెఱుంగును. పలువురు పలువిధములుగాఁ జెప్పుకొనుచున్నారు.

భగ—ఏమని చెప్పుకొనుచున్నారు ?

లక్ష్మి—కొందఱు బిడ్డలన్న మమకారమునఁ గొనుచున్నారు. కొందఱు విషప్రయోగముఁజేసి బాలునిఁ జంపఁదలఁచినాఁ డనుకొనుచున్నారు. కొందఱు బాలునిఁ బెంచుకొని రాజ్యమప్పగించి తాను, వనభూమికేఁగి, తపస్సు చేసికొనఁదలఁచె ననుకొనుచున్నారు. లోకముగదా ఎవరికిఁదోఁచినమాట వారు.

భగ—తపస్సు చేసికొన దలఁచినవాఁడు, రాజ్యకాంక్షలేనివాఁడు నైనయెడల తనసేవలను వనదుర్గేశ్వరికి సహాయముగాఁబంపి రత్నసింహుని యవనులు చంపినక్రోధాగ్నిని దీర్చుకొనఁదలంచు ప్రయత్న మేలచేయును ?

లక్ష్మి—ఈప్రయత్నము తరువాత జరిగినదిగదా ? అప్పటి కాసంకల్పము లేకపోయియుండును......ఏదియెట్లు జరుగునోమనమిప్పుడు చెప్పలేము. కార్యఫలితములవలననే యీయుద్దేశ్యము లెఱుంగఁదగినవి.

భగ—ఇప్పటికి విశేషము లింతేగదా ?

లక్ష్మి—ఇంతే.

భగ—మనము మనయాలోచనములను హృదయమునందే యుంచుకొని, కార్యముపట్ల జాగుచేయుచుండుటచే నింతవఱకునిగినదని నాతలంపు. ఇందులకు నీవేమందువు.

లక్ష్మి—నిజమే! కాని, మనము జాగుసేయుటకును దగినంత హేతువు కలదుగదా?

భగ—ఏదియున్నను, ముందుగా మన మంతసింహుని కడకొక్క వార్తనైనఁ బంపియుండవలసినది!

లక్ష్మి—ఇప్పటికైనను చెడిపోయిన దేమున్నది? కాని, ముందుగా నింటిలోని సమాధానమునుగుఱించి నిశ్చయము తెలిసికొనవలెను. పిదపఁగదా వార్త నంపవలసినది.

భగ—ఇంటిలోని సమాధాన మేపాటిది? మనచేతిలోనిపని.

లక్ష్మి—అట్టిధైర్యము మీకున్నచో నాలస్యమెందులకు మఱి?

భగ—అదే యోచించుచున్నాను.

లక్ష్మి—సరే! మీరు యోచించుకొనుచుండుఁడు. కాని, నామాటయేమి?

భగ—స్పష్టముగ చెప్పవు. నాకేట్లు తెలియఁగలదు.

లక్ష్మి—నేను చేయుచున్న సహాయమును మీరెఱుంగుదురుగదా! ఇంకేమి స్పష్టముగ చెప్పవలెను?

భగ—మిగత కార్యములుకూడ నైనసపిమ్మట నీఋణా మునుమాత్రము నేనుంచుకొందునా?

లక్ష్మీ—అది వేఱుమాట. ఎప్పటిదప్పుడే. యీరోజులలో నెవ్వఱిని నమ్ముటకును సాధ్యముగాకుండ నున్నది.

లక్ష్మీభిల్లుఁడు నిర్మొగమోటముగ నిర్భయముగఁ బలికిన యీ యసంతృప్తవచనములకు, భగవాన్‌సింహుఁడు హృదయముననే మిగుల కష్టపడి లోలోన "నీచునితోటి సంబంధమిట్టిదే!" అనుకొనియెను. వెంటనే యాతఁడు లోనికరిగి రత్నస్థాపితమగు నొక స్వర్ణహారమునుఁ దెచ్చి, యాతనికి బహుమతిగానిచ్చి తృప్తినొందెనో లేదోయని యాతని మొగమువంకకుఁ జూడఁదొడఁగెను. ఆ స్వర్ణహారము లక్ష్మీకన్న లకు విశ్రాంతినిఁ గలిగించినమాట వాస్తవమే యైనను ఆతనిది ముడిలేనిగొంతుక. ఎంతయైనను మ్రింగి హరింపఁజేసి జీర్ణించుకొనఁగలదు. ఆతఁడు తనహృదయసంతృప్తిని బయల్పడనీయకుండ ముఖచిహ్నములను యథారీతిగనే యుంచి, యీ హారము నటునిటుఁ దిరుగవేయుచు,

"నాకు దీనివలన నేమగును?" అని పెదవివిఱచెను. భగవాన్‌సింహుని యుద్దేశము మారిపోయినది. ఆతఁడు మఱింత యసంతృప్తుఁడై "ఉంచుము; తరువాత నాతము." అనిపొట్టిగఁ బ్రత్యుత్తరమిచ్చి యచ్చటి నుండిలేచుచు "నీవు రెండు దినములు దాటినపిదప నాకుఁ గనఁబడవలెను. పనియున్న

డి." అనిపలికి లోపలికిఁ బోయెను. లక్ష్మీసింహుఁడు స్వర్ణహారమును భద్రపఱచుకొని, తానుఁగూడ బయటకుఁ బోవుచు హృదయమున "నాముసుపుదగ్గఱ నిట్టిపేచీలు వచ్చెనా అంతయు బయల్పడఁగలదు. నేను వట్టివెఱ్ఱివాఁడనని యీయన తలంపు" అనుకొనియెను.

మూఁడవపరిచ్ఛేదము.

మంత్రిపట్టము

ఇప్పటి మహారాణులకు మేవాడరాజ్యప్రతినిధియగు భగవాన్‌సింహుని కొంచెపువిషయములతో సంబంధముఁ గలిగించెదము.

మృతినందిన మేవాడరాజ్యాధీశ్వరుఁడగు నమరసింహరాణా జీవించియుండిన కాలమున తన యగ్రసచివుఁడై యుండిన యీ భగవాన్‌సింహునిమాట మీఱకుండెను. అల్పమైనదైనను, ఘనమైనదైనను, యీతని యాలోచనము లేకుండ రాణా యేకార్యమునుఁ జేయ నొల్లకుండెను. రాణా మరణవిషయమున ననేక దుష్ప్రతీతులు ప్రబలెను. అవియన్నియును విశేషభాగము భగవాన్‌సింహునిచరిత్రమునే కళంకపఱచునవియై యుండెను. కాని రాణా మరణమువలనను భగవాన్‌సింహుని యధికారప్రాబల్యమువలనను ప్రజ లేమనుటకును వెఱచి యూరకుండిరి.

ఢిల్లీపురమున స్వపుత్రుఁడగు రత్నసింహుని మహా ఘోరమరణ వార్తాకర్ణనమున శోకభారముఁ సహింపఁ నోపక, రాణా మరణించెనని లోకులు విశ్వసించియుండిరి. కాని, కోటలోని యొకరిద్దఱు విశ్వాసపాత్రులగు సేవకులు మాత్రము రాయన మరణకారణమును వేరొకవిధముగాఁ దలంచియుండిరి. కాని, యాసేవకులు నుడువు మరణము నకో రాణా మరణించినపిదప కొన్ని దినములలోఁ లనే నిరామయులుగ యుండియే యీలోకమును విడిచిపో యిరి. అందులకుఁ దగినకారణము నాఁగ మేశ్వరుఁడే యెఱుంగవలయును. పదియేండ్లున్నను ప్రజలయందు భగవాన్‌సింహునికి సంతోషా విశ్వాసములునని చెప్పఁగాలము. చాలా నకో నేపాకపో ప్రజలాతని దుశ్చరిత్రములనే విశేషముగా నెన్నుచుండిరి.

భగవాన్‌సింహుఁడు కొన్ని నెల మాత్రముండెను. ఆతనిపేరు ప్రభాకరుఁడు. రత్నసింహునిమృతియు, వివిధ రాణామరణమును, ప్రజలయందొకవిధమగు కల్లోలమును గలిగించెను. రాజ్యమురాజకమైయుండక నాకొఱకుమాత్రము కాపాడఁబడియుండె, భగవాన్‌సింహుఁడు రాజ్యవ్యవహార ములయందపరిమితమైనతోఁ బ్రవర్తిల్లుచున్నను, భవితవ్య ముఁ జెప్పఁగల విధానమును గుఱించి యేమియు నాలోచింపఁ కయుండె ప్రజల తనలోపల దురభిప్రాయము నిరుపుకి

పఁజేసెను. మృతినందిన రాణాభార్యయగు వృద్ధురాలు మీరాబాయి యింకను సజీవయైయున్నది. ఐనను భగవాన్ సింహుఁడామె యాలోచనము నేవిషయమునందును గైకొనుటలేదు. ఆడుదియగు మీరాబాయి సర్వతంత్రస్వతంత్రుఁడగు భగవాన్‌సింహు నేమిచేయఁగలదు. "రాజ"ను నామ మొక్కటితప్ప మిగత సర్వవిషయములయందును భగవాన్‌సింహుఁడు రాజసమానుఁడై యుండెను.

భగవాన్‌సింహుఁడు మిగుల వ్యవహారదక్షుఁడు. ఆతఁడు చతురుఁడగు చోరునివలె చిత్తూరురాజ్యమును క్రమక్రమముగ మ్రింగివేయఁ దలంచియుండెను. తన యభిప్రాయమును ప్రజల కొక్కమాఱుగ నెఱిఁగించుట మహోపాయకరమని యాతఁడెఱుంగక పోలేదు. ఏనాఁటికైనను తనకుమారుఁడగు ప్రభాకరసింహునే చిత్తూరురాజ్యలక్ష్మి వరింపనున్నదని యాతఁడు నమ్మియుండెను.

చిత్తూరురాజ్య వ్యవస్థ కేవలము మంత్రియగు భగవాన్‌సింహునిపైననే పూర్ణముగ నాధారపడియుండ, యోధపురరాజ్యస్థితియుఁ గొంచె మించుమించుగ నట్టియవస్థకే వచ్చియుండెను. యోధపురాధిపతియగు సజితసింహుఁడు ఢిల్లీశ్వరుఁడగు ఫరుక్షైరువలన సంపూర్ణనిరాశా పరిభూతుఁడై రాజ్యకాంతావిరక్తి నందెననువార్త నాలకించినపిదప రాజ్యతృష్ణాప్రపీడితుఁడగు భగవాన్‌సింహుఁడు తనయేకకుమారుని

నజితసింహునకు దత్తునిగానిచ్చి, చిత్తూరు, యోధపూరు, రాజ్యసింహాసనములకు రెండింటికిని తనకుమారుఁడగు ప్రభాకరసింహునే యధిపతింజేసి, రాజ్యాధికారములను తనకుటుంబమునుండి దాటి యావలకుఁ బోకుండఁ జేసికొనుట కిది యే మంచిసమయమని యాతఁడు స్థిరపఱచుకొని యుండెను. గతప్రకరణమున భగవాన్‌సింహుఁడు లక్ష్మీభిల్లునితో నొనర్చిన సంభాషణమున కొంతభాగము మాపాఠకమహాశయుల కిప్పుడు బోధపడుచుండును. అజితసింహుఁడు లక్ష్మీభిల్లుఁడు తెచ్చిన సందేశమంతయుఁ దనకు వ్యతిరేకమేయని యిప్పుడు తలపోయుచున్నాఁడు. తనకుమారుని పెంచుకొనునని యజితసింహునిపై నాశ పెట్టుకొనియున్న భగవాన్‌సింహుని కర్ణములకు సదాశివుని విషయమగు వృత్తాంత మశనిపాతమై తోఁచెను. కాని, రాజ్యకాంక్షావేశమున నున్మత్తప్రాయుఁడై యున్న భగవాన్‌సింహుని హృదయమునకు తనకేక కుమారుఁడే కలఁడనియు, ఆయొక్క కుమారుని దత్తునిగా నొనర్చుట యాచారవిరుద్ధమనియు,నిందులకై తానుప్రజల యాక్షేపణములకు గురి గావలసివచ్చుననియుఁ దోఁపలేదు.

తండ్రియభిప్రాయము లిట్లుండ కుమారుఁడగు ప్రభాకరసింహుని చిత్తమెట్లు ప్రవర్తిల్లుచున్నదో తెలిసికొనుట ముఖ్యము. ఢిల్లీనగరమున ఢిల్లీశ్వరుఁడగు ఫరుక్షైరువలన ఘోరముగ నురిశిక్షకుఁ బాత్రుఁడై మరణించిన రత్నసిం

హాసినికన్న మంత్రికుమారుఁడగు సింహప్రభాకరసింహుఁడు పనాలుగేండ్లమాత్రము చిన్నవాఁడు. వారిరువురు పరస్పర సౌహార్ద్రముతో మెలంగుచువచ్చిరి. రత్నసింహుని ప్రభాకరుఁడు "అన్న" యని పిలుచుచుండువాఁడు. వారి యన్యోన్యస్నేహభావముం దిలకించినవా రందఱును భవితవ్యమున రత్నసింహుఁడు "రాజా" యగుననియు, ప్రభాకరసింహుఁడతనికిఁ దగిన మంత్రి కాఁగలఁడనియుఁ దలంచిరి. కాని, విధి నియోగము నెఱుంగ నెవ్వరికివశము ? వేయేల ? అనేకమారులు రాజాయును, మంత్రియును, ఆనందముతోఁ దమకుమారుల విషయములం జర్చించుకొనునప్పుడు, రాజా భగవాన్‌సింహునిఁజూచి, "మిత్రుఁడా ! మనరత్న, ప్రభాకరసింహులిద్దఱును నేకగర్భమున జనియింపలేదనుమాటయే కాని, ఏకోదరులకునైన నట్టివాత్సల్యముం గలిగియుండరుసుమా ! మన యనంతరమున మనకుఁ బ్రీతిగా నీబాలురిద్దఱును ప్రజాపాలనముఁ జేయునప్పుడు ప్రజలు మున్నటికన్న నధికముగ సుఖంపఁగలరని నానమ్మకము." అనుచుండువాఁడు. కాని యామాటలకు భగవాన్‌సింహుఁడు తనయభిప్రాయమును, విశేషముగ నెఱిఁగింపక రాజావారి ముఖప్రీతికొఱకు మాత్రమే కొలఁదిగా చిఱునవ్వునవ్వి యూరకుండువాఁడు. పాపమా యుదారుఁడగు రాజా తన మంత్రియుద్దేశముం గాని, అప్పటికే యాతని హృదయక్షేత్రమున మెల్లమెల్లగా మొలకలెత్తుచున్న రాజ్యకాంక్షాబీజములను గాని గుర్తింపక, తనస్వ

కీర్యోద్దేశముల ననుసరించియే ప్రపంచమంతయు నడచుననిఁ వెఱ్ఱియానందమునకు లోనగుచుండువాఁడు.

ఇట్టి పిడుగువలెను, దావానలమువలెను, మహాదుఃఖకారణమైన రత్నసింహుని మరణవార్త మేవాడరాజ్యమునఁ బ్రతిధ్వనించి, సాంద్రముగ నలముకొనిన పిదప కర్తవ్యమునం దశక్తుఁడై బాలుఁడగు ప్రభాకరుఁడు చేయునది లేక యూరకుండవలసిన వాఁడయ్యెను. ఐనను, పాపమా కోమలహృదయమెంత సంక్షుభితమయ్యెనో యితరుల కవేద్యమైయుండెను. రత్నసింహునిఁ దలంచుకొని ప్రభాకరుఁడు రాత్రిభాగములయందు తనశయ్యాతలమునంతను నిరంతర బాష్పప్రవాహములచేఁ దడిపివేయుచుండువాఁడు. చిన్ననాఁటినుండియుఁ దనకును, రత్నసింహునకునుఁ గ్రీడాస్థానములై యుండిన సర్వప్రదేశముల నాతఁ డున్మత్తునివలె నూరక తిరిగివచ్చువాఁడు. ఎవ్వరైనను రత్నసింహుని మరణవార్తం జెప్పుకొనునప్పుడు, మిక్కిలి విచారముతో నంతయువిని, దుఃఖాకులమానసుఁడై చాటునకేగి కన్నీరు తుడుచుకొనుచుండువాఁడు. మరియొకప్పు డెవ్వరైన శూరవాక్యములతోఁ దత్స్మరణమునకుఁ బ్రతికృతి సలుపవలెనని సంభాషించునప్పుడు ప్రభాకరసింహుఁ డంతయు నుద్రేకసముత్సాహాంతరంగుఁడై యాలకించుచు, లోలోన భీషణగర్జారావంబు లొనరించువాఁడు. ఒక్కొక్కప్పుడు రత్నసింహునిఁ దలంచుకొని యుష్ణ

రక్తము నాళములం బ్రవహింప తనమిత్రుని ప్రాణముల న
న్యాయముగఁ బాపిన కఠినాత్ములగు కఱకుతుఱకల నిప్పుడే
వధించి మిత్రుని ఋణంబుఁ దీర్చుకొందునని లోలోనఁ బ్ర
తిజ్ఞాబద్ధుఁడై యువ్వెత్తుగ నొరనుండి కరవాలముం బెఱికి,
యంతలోనఁ దనయశక్తతం దెలిసికొని, శాంతించు చుం
డువాఁడు.

మేవాడ రాణియగు మీరాబాయి హైమవతియను
నొకబాలికం బెంచుకొని యుండెను. హైమవతి ప్రభాకరున
కన్న రెండేండ్లు చిన్నది. కొలఁదిపాటి వయోభేదమున్నను,
రత్నసింహ హైమవతీ ప్రభాకరులు మువ్వురునుమహా
రాణియగు మీరాబాయి సంరక్షణమున చిన్ననాటనుం
డియు నరమరిక లేకయే పెరిగి పెద్దవారైరి. హైమవతి ప్ర
భాకరునివలెనే రత్నసింహుని "అన్నా" యని పిలుచుచుం
డునది. కాని, యామెకు చిన్నప్పటినుండియు, ప్రభాకరుఁ
డనిన నొకవిధమగు లజ్జయో, భీతియో హృదయమును పీడిం
చుచుండెను. ఆమె యాతని నేవరుసతోడను పిలువక మిగుల
ముభావముగ మాటలాడుచుండెడిది. అందులకుఁ దగినట్లే
ప్రభాకరుఁడును, హైమవతిని పరిహసించి విజయమందుట
యందు మిగుల ప్రీతిగలవాఁడై యుండెను.

ఈగ్రంథమునందలి రెండవభాగమున ప్రథమప్రకర
ణమునం దొకానొక వ్యక్తి కొఱకై రాజప్రాసాదమున వేఁచి

యుండిన బాలిక యీహైమవతియే. ఆమె వేచియుండిన వ్యక్తియీ ప్రభాకరుఁడే- చిత్తూరురాజప్రాసాదమునందు ను, అందలి యుద్యానవనములయందును, సుందరసరోవర తీరములయందును, అన్యచింతావిరహితులై మహానందమును, మొందుచుండిన మువ్వురు వ్యక్తులయందును, నొకవ్యక్తి గతింప నిప్పుడిరువురే మిగిలియున్నారు. రాణియగు మీరాబాయి రత్నసింహుని దుఃఖము నిప్పుడు హైమవతిం జూచుకొని మఱచుచున్నది. ఆమె యొక్కొక్కప్పుడు సాయంవేళల యందు హైమవతినిఁ దనయొడిలోఁ గూర్చుండఁ బెట్టుకొని, కుమారుఁడగు రత్నసింహునిఁ దలఁచుకొనియు, పతియగు సమరసింహ రాణానుఁ దలంచుకొనియు, పెద్దపెట్టున దుఃఖించుచుండును. అప్పుడు హితులైన సుందరులందఱు నామెను డగ్గరి యోదార్చుచుందురు. అట్టి సమయములయందు హైమవతియుఁ దనదుఃఖము నాపుకొనఁజాలక వాపోవుచుండునది.

రత్నసింహుని మరణానంతరమున హైమవతీ ప్రభాకరులు వెనుకటివలె సమావేశమగుటలేదు. ఐనను, వారిరువురునుఁ గలసికొనినప్పుడు మాత్రము, రత్నసింహుని ప్రశంసతప్ప వేరొకమాట వచ్చుటలేదు. అనేకదినములు వారాపరిసంగమునఁబడి ప్రొద్దుపోవుచుండెను, గంధకారము దిశల నావరించుటయు నయినను మఱచుచుండుట గలదు. రత్నసింహుని వధించిన దురకలను గని ప్రాయశ్చిత్తమొనర్చి

తీరెడిపని, పరిభాకరులయెడ నిరుపమగా హైమవతికి ద్వేషము జెప్పుచు వారికి గొల్పుచుండువాఁడు.

ఇప్పుడు వారిరువురిహృదయములందును వెనుకటి యానందము లేదు. వెనుకటివలె నర్మోక్తిభాషణములును వచ్చుచుండుటలేదు. వారిరువురు కనోత్సవ ముఖావలోకన మొనర్చుక నుండుటకే సిగ్గుపడుచుండిరి. వారి స్మితాననపద్మము లందు నిలిచి సుఖమును ముంచివేయుచున్నది.

కాలము నిర్మేయమగు మహాశక్తిగలది. కాలము గడచిన కొలఁదియు, నెట్టిదుఃఖములును, ఎట్టివిరోధములును, ఎట్టికష్టములును, మఱపునకు వచ్చుచుండును. ఆకాలశక్తిచేతనే యిప్పుడును హైమవతీ పరిభాకరుల హృదయములయందును, క్రమక్రమముగ దుఃఖశాంతిని గలిగించుచు నున్నది. ఐనను, దానిమూలముగ సంభవించిన వధాచరిత్రము మాత్రము వారిమానసములందు మాయనిచిచ్చుగ మండుచు జాగరూకముగ నుండెను.

హైమవతిని రాణి పెంచుకొనిన సంగతియు, రామప్ప త్యాగమును సందర్భక్రమమున ప్రజానీకమునకు వారిపారిజనుల కెఱుకపడెను.

నాల్గవ ప్రకరణము.

“విశ్రాంతిని గైకొనుండు

నాంటి శయనమందిరమున విమలానందసదాశివులతో సంభాషించుచునే యశవంతసింహుండు విచిత్రముగ భావోద్రేకమునంది హృదయావేశమున రత్నసింహుని యాకృతి తన కన్నులం గాన్పించిన చందమున “నీకాత్మశాంతినిం గూర్చెదను. నీయాత్మశాంతియే నాకు తోషము.” అని పలుకుచు మూర్ఛాగతుండైన పిదప నేమయ్యెనో విచారింతము.

ఆవేశాపూరితములగు వాక్యములతో విలపించుచు నిశ్చేష్టుండై బడిన యశవంతసింహుని విమలానందుండు పట్టుకొని శుభ్రశయ్యాతలమునం బరుండంజేసి యొకరిద్దఱు సేవకులం బిలిచి పరిచర్యకై నియోగించి తాను శయ్యపైం గూరుచుండి నిదానముగ నాడిచలనముం బరీక్షింపం దొడంగెను.

యశవంతసింహుండు లేవలేదు కాని, యూర్పు లధికముగా నుండెను. గుండెలు తీవ్రముగం గొట్టుకొనుచుండెను. విమలానందుం డాతనియొక్క నొసలిపైం జేయివేసి చూచెను. అగ్నిహోత్రమువలె గాగిపోవుచున్నది. దేహస్థితిం బరికించిన పిదప విమలానందుం డించుక భీతిల్లెను. అయినను తాను భీతిల్లినచందము తన ముఖమునం దోపనీయక ప్రక్కనున్న సేవకునొకనిం జూచి “ఒకవైద్యుని సత్వరముగం బిలుచుకొని రమ్ము.” అని పలికెను. సేవకుండు వెంటనే వెడలిపోయెను.

తపోవనము.

సమీపముననేయున్న సదాశివుఁడు విమలానందుని తత్తరముఁ జూచి—

"అయ్యా! దాదాగారి కెట్లున్నది" అనియడిగెను.

విమ—శరీరము మిక్కిలి వేడిగా నున్నది; ఏమిచేయఁవలసినదియు వైద్యుఁడు వచ్చిచెప్పినఁగాని మన కేమి తెలియును ?

సదా—(భయపడుచు) అయ్యా ! దాదా కేమియు భయములేదుగదా ?

అత్యల్పకాలపరిచయమునందే అః శపింహాలునియందు సదాశివునకుఁ గల్గిన భక్తివిశ్వాసములకు విమలానందుఁడు మిగుల తృప్తినందెను. అంత నాతఁడు సదాశివునిఁ జూచి, "నాయనా ! దాదా కేమియు భయములేదు. నరాచి తివిగదా ? ఇంతసేపటినుండియు, నాతనికిఁ గల్గిన యుద్రేకమును. ఈజ్వరమాయుద్రేకమునకు ఫలితముదప్ప మరేమియు భయకారణములేదు. నీవు భయముదక్కి యుండుము." అనియెను.

సదా—ఇప్పటి యుద్రేకము మాత్రమేకాదు. నన వనదుర్గమునయిత మీయనహృదయము చాల సంక్షోభము పాలైపోయినది. ఈయనచిత్తవికారమున నీయనయుండఁగా నొకానొక ఢాకిని అదినాకు పిన్నియగునని మాయక్క సౌదామిని చెప్పినది. ఆఢాకిని యున్మత్తురాలై యక్కడకు వచ్చి దాదాను దూషించినది. అక్క ననరానిమాటలాడినది.

అందఱును మిగుల విచారమునకు లోనై పోయిరి. నామట్టున కు నేను ఆవెఱ్ఱిదానింజూచి భయముచే కంపించిపోయితిని. ఇప్పుడు దాదాకు వచ్చినజ్వరము అప్పుడు నాకు వచ్చినదేమో యనుకొంటిని.

విమ—ఆయున్మాదిని యెవ్వతో నీవెఱుంగుదువా ?

సదా—నేనెఱుంగను; కాని, దానిపేరు విమలయని దాదాయును, పద్మినియని అక్కయు రెండుపేర్లు చెప్పిరి. ఆమె వనదుర్గేశ్వరికి చెల్లెలగునట. పుట్టుదినమున, వనదుర్గేశ్వరియేవచ్చి యామెను శాంతిపఱచి లోనికిఁ దీసికొనిపోయి పరుండఁబెట్టినది.

విమలానందుఁడు యోషిద్రూపమున నున్నకాలమున, విమలను బాగుగ నెఱుంగును. సదాశివునిమాట విన్నతోడనే యాతఁడులికిపడి, "ఏమి ? అట్టియున విమలకు పిచ్చియెత్తినదా?" అనియడిగెను.

సదా—ఔను - పిచ్చియే. పిచ్చిదానివలె నట్టిచేష్టలేల చేయును ?

విమ—కారణమేయని యూహించితిరి ? నీవువింటివా ?

సదా—కారణమునకేమి ? ఆమె యిదివఱకు మా యమ్మకు హితురాలై యుండునది యటగాదా ! మాయమ్మ మరణమే పిచ్చికి కారణమైయుండును. ఇంకొకకారణము కాని తేవలయునా? ....ఆపిచ్చిదానిని చూచి దాదా యేడ్చినాఁడు.

విమలానంద సదాశివులిట్లు సంభాషించుకాలమున సేవకుఁడొరుఁడు వైద్యునిఁ దీసికొనివచ్చెను. వైద్యునిఁ జూచుటతోడనే విమలానందుఁడులేచి యెదురుగానరిగి తీసికొనివచ్చెను.

వైద్యు—ఏమి జరిగినది?

జరిగిన సంగతినంతను విమలానందుఁడు పూసగ్రుచ్చినట్లు వైద్యున కెఱిఁగించి, వనదుర్గమునఁ బ్రవర్తిల్లిన యున్మాదినీకథనమును అప్పుడు, అజితసింహునకుఁ గల్గినచిత్తసంక్షోభమునుఁగూడ నెఱిఁగించెను. వైద్యుఁడంతయును విని శిరఃకంపముగావించి.

“సరే! ఇఁకనేమి! స్థితిగతులు హేతుయుక్తములుగనే యున్నవి. అంత విచారమునను న్న యీపాత్రికిఁ గష్టశీ చిత్తక్షోభమున నింతమాత్రపు జ్వరమువచ్చెనని నాశ్చర్యమేమి?” అని పలికెను.

విమ—నాడిపరీక్షించెదరా?

వైద్యుఁడజితసింహుని శరీరముపైఁ జేయివైచి చూచెను. అది యాతనికొక యగ్నికణమా యని తోఁచెను.

వైద్యు—నాడిని పరిశీలింప నక్కఱలేదు. ఈ శరీరమే దేహస్థితిని స్పష్టపఱచుచున్నది.

విమ—నాడిని సయితము చూచిన శ్రేష్ఠముకదా!

వైద్యు—తమకట్టి యభిప్రాయము గల్గినచోఁ జూచెదను. నాకేందేమి కష్టమున్నది?

ఇట్లని వైద్యుఁ డతని పెదవులను నాడిం బరికించి,

"ప్రత్యనాడి బాగుగ పనిచేయుచున్నది. మనోదౌర్బల్యమువలన చిత్తము వివిధయాతనలకు లోనై యీయవస్థకుఁ దెచ్చినది. సరియైన విశ్రాంతియు, హృదయశాంతియు నిప్పు డపేక్షణీయము. ఈయౌషధమున నిమ్మపండ్ల రసమునఁ గొంచెము శర్కరవేసి యుంచితి. ఇది క్రమక్రమముగ శాంతింపఁజేయఁగలది." అని పలికి యొక గురిగింజ ప్రమాణముగల మాత్ర నొకదానిం దీసి విమలానందుని చేతికిచ్చి, "మరల నాయవసరమున్న యెడల కబురంపుఁడు; క్షణమాత్రమున నిటకువచ్చి వాలెదను;" అని పలికి స్వగృహాభిముఖుఁడై చనియెను.

వైద్యుఁ డరిగిన తరువాత కొంతసేపటికిఁ దరువాత నజ్ఞానసింహుఁ డొకప్రక్కనుండి వేఱొకప్రక్కకు దొరలెను. విమలానందసదాశివులిర్వు రనిమిషదృష్టులతోఁ గనిపెట్టియుండిరి. తరువాత నజ్ఞానసింహుఁడు హీనస్వరముతో— "దాహము" అని పలికెను. ఆమాట చెవినిఁబడినతోడనే సదాశివుఁడు సమీపముననున్న పాత్రలోని నీరము నియ్యబోయెను. కాని విమలానందుఁ డాతని నట్లొనర్ప నియ్యలేదు. ఆతఁడు సదాశివుని చేతిలోని పాత్రను బల్లపైని నిలిపివేసి యంతకుమున్నే తాను వైద్యుని యాదేశప్రకారము సంసిద్ధపఱచియుంచిన యౌషధపాత్రమును నజ్ఞానసింహునకిచ్చెను. అజ్ఞానసింహుఁ డాయౌషధమును గుటగుటం ద్రాగివేసెను.

మందు త్రాగిన తరువాత అజితసింహుఁడు బాగుగ కన్నులు తెఱచి నలువంకలకును దేరిపారఁ జూచెను. అతని కన్నుల కిద్దరు పరిచారకులును, విమలానందుఁడును, సదాశివుఁడును మాత్రము గాన్పించుచుండిరి. అజితసింహుఁడు విస్మయముతో విమలానందునిఁ జూచి, "నేనిక్కడ శయ్యమీఁద నున్నానా? ఇట్లెందులకుంటినో నేనెఱుఁగను; నాశరీరమున మిక్కిలి నీరసముగా నున్న దేమి?" అనియెను.

విమ—మీరు కొంతతడవు విశ్రాంతి గైకొనుఁడు. తరువాత సావకాశముగ జరిగిన సంగతులు నన్నిటిని విన్నవించెదను.

అ—ఏమి? ఏమైన సంగతులు జరిగియుండెనా?

విమ—ఔను జరిగినవి; కాని, యిప్పుడు వానిప్రశంస నక్కఱలేదు. మీరిప్పుడు కొంతకాలము చక్కని విశ్రాంతి గైకొనవలసియున్నది. వైద్యుఁడు కూడ నట్లే చెప్పినాఁడు.

అ—(ఆశ్చర్యముతో) నాకొఱకు వైద్యునిఁ గూడ పిలిపింపవలసివచ్చినదా? అట్లైన నాకాకస్మికముగ నేదో జబ్బుచేసియుండును. ఏఁడీ వైద్యమహాశయుఁడు?

విమ—ఇప్పుడే యింటికి వెళ్ళినాఁడు. అవసరము గల్గినచో కబురంపిన వెంటనే వచ్చెదనని చెప్పివెళ్ళినాఁడు. మీరు కొంచెము విశ్రాంతినిఁ బుచ్చుకొనుఁడు.

అజితసింహుఁ డిటునటుఁ జూచి యచ్చట నిలువఁబడి యున్న సదాశివుని తన దగ్గఱకుఁ దీసికొని, "నాయనా!

సదాశివా! నీవును నాదగ్గఱనే యుంటివా? అవును; నాయనా! నీకు నేనన్న నపరిమిత వాత్సల్యము!........."
అని యేదియో చెప్పఁబోవుచునే సదాశివుని చేయిఁబట్టు కొనిన వాఁడు పట్టుకొనినట్లే చల్లగా నిదురఁబోయెను.

అది యామహాప్రస్థానమని విమలానందుఁడు తెలిసి కొనెను.

ఐదవ ప్రకరణము.

([illegible])

భగవాన్ శివాజీని సర్వవిషయములయందును నాంతరంగికుఁడుగను రాజ్యతంత్రమంత్రియుండెను. ఆతఁడు బ్రాహ్మణుఁడు. మహారాష్ట్రగ్రంథములకుఁ బూర్వకథ యగు "వనదుర్గ" యను నవలయందు చిత్తూరు యువరాజును రక్షించుటకై వేషధారిగా నేర్పడిన [illegible]ఁడను వానికి నితఁడు తండ్రియగును. ఈతని పేరు రుద్రశర్మ. రుద్రశర్మ మిగుల నైష్ఠికుఁడు. అనఁగ బ్రాహ్మణకులమున్న వో [illegible]లనాఁటి బ్రాహ్మణుఁడు. ఆతని యాచింత్యగుణములవలన నతనే లను శివాజీ పూజించెను. కాని, నైదికయయ్యును మిగుల సమర్థుఁ డగుటచే నాతని కెవ్వరును నెదురాడ వెఱతురు. అందుచే రాజకార్యకలాపములన్నియు రాజానాయంత్రివా డై యుండెడి

మంత్రి భగవాన్‌సింహునకు సకలరాజ్యకార్యములయందును నాతఁడాంతరంగికుఁడై కూడ నుండెను. ఇదిముఖ్యముగ నాతనియందు ప్రజలకు వెఱపు గల్గియుండుటకుఁ గారణమైయుండెను.

లక్ష్మీభిల్లుఁడు వెడలిపోయిన మరునాఁడు భగవాన్ సింహుఁడు రుద్రశర్మనుఁ బిలిపించెను. రుద్రశర్మను మంత్రి పిలువనంపుట సామాన్య కార్యముకాదు. ఆనాఁడెవ్వరికో యాయువు మూఁడుటగాని, యుద్యోగమూఁడుటగాని, రాష్ట్రత్యాగమో మఱియేదియో యొక కీడుకల్గుటగాని సంభవించు నని పౌరులందఱు నెఱుఁగుదురు.

రుద్రశర్మ పూర్వాచార సిద్ధముగ నంగరఖాఁ దొడుగుకొని వెడల్పాటి యంచులుగల యుత్తరీయమును మడతలుపెట్టి భుజముపై వేసికొని నుదుట గంధపుపట్టెలుగల యడ్డబొట్టు తీర్చి పెట్టుకొని కెంపుకనుబొమల సందునను కుంకుమ రేఖలుదిద్ది పౌరులు తనవంకఁ జూచి తమలోఁ దాము గుసగుసలాడుకొనుచుండ పురవీథిని నడచుచు మంత్రిమందిరముం బ్రవేశించెను.

రుద్రశర్మరాకను విని మంత్రియగు భగవాన్‌సింహుఁడు వేగముగ నాతని కెదురుగావచ్చి, తన యాలోచన మందిరమునకుఁ గొనిపోయెను. భగవాన్‌సింహుఁడా మందిరమునకొక ద్వారరక్షకునిఁ గాపుంచి జాగ్రత్తయని హెచ్చరించి పిదప రుద్రశర్మతో నిట్లు సంభాషించెను.

భ—ేము ం ము విశేషములేమైన దెలియవచ్చె నవా ?

సు ప్ర—ేమియును గ్రహముండి ంచ దా ెలియును.

భగవాన్ సింహుండు చిఱునవ్వునవ్వి

"అది మేము వినఁ దగనిదమాట!" అనిపలికెను.

గ ప్ర—ేము కేమి తెల్పవ. ేమిరగ ొ నటన ! రాజు లే నడచి రాజు తెనివారు. మొగి నాల్గునిదమి లోపిడ వ్రే లి గా ి మాం ం రాజు గావున్నా ంను.

భగ—ంందుల కైన ఏమి మార్గోపదేశ మేకదా కావ లసినది!

సు ప్ర—అ తే మేమార్గోపదేశకుల వారిముమాత్రే మే. ేను శ్రిష్యులమువారు.

భగ—పోనిం . అ ాంగీకారింప; ఇప్పుడెగిగా ేమిరు నిలుపు ేనవలెయున్నది.

సు ప్ర—ఏదన ంొ క్షణ్యవహారము నందాగెమి?

భగ—లాడుల ేమ్మీ ెలువనంపుటనో ూడన గదా !

సు ప్ర—న ే - అన్నుడ ంన చెన్నున వచ్చి వా ి దా మునానే ?

భ—ము ేమి యునులేదు. యోగాభ్యాసం ంి న ం సింహును ంతాంము ేవించి ి మీ ారక ండేదా ?

ఇంద్ర—ఔను

భా—ఆతనికి ధర్మక్షేత్ర రాజ్యశ్రీఁ జూపి యాతని మాతృవైన సౌదామినిని రహస్యముగఁ గొనిపోయి పెంచుచుంటయు, రత్నసింహుని నరదీయులయు, సౌదామిని వనదుర్గమున యోగినిగా నుండుటయు, నీలోన పుత్రికావియోగ దుఃఖమున నుంచముపట్టి యాతని భార్యకూడ మరణించుటయు సయితము మీ కెఱింగిన విషయములే.

రుద్ర—ఔను.

భగ—తరువాత, అక్షతసింహుఁడు చాలదినములు అవమానదుఃఖముచేతను, భార్యావియోగదుఃఖముచేతను పదుపురు మొగములఁ జూచుటకే చాల లజ్జించెను. తుదకు రాష్ట్రముపై విరక్తిపొంది, వనవాసమొనర్ప సంకల్పించెను. అట్టిసమయమున నొకజ్యోతిష్కుఁ డొక నిరుపేదబాలుని చేయిచూచి, యాతని పదునారవయేట యోధపుర రాజ్యాధికారయోగము గలదని చెప్పగా నక్షతసింహుఁడా బాలుని నింటికిఁ గొనివచ్చి సమస్తసౌఖ్యములను సమకూర్చి పెంచుకొనుచున్నాఁడు. ఈనడుమ కొన్నినాళ్ళక్రిందట రజతసింహుఁడా బాలునితోఁ గలసి వనదుర్గమునకరిగినప్పుడు, అచ్చట భగవతి యుపదేశమున మనస్సుమరలి, ఢిల్లీశ్వరుని పైకి వనదుర్గవాసులు దాడివెడలు సందర్భమున తనసేవలను తోడుగా పంపుటకును, మరణమందిన రత్నసింహుని యాత్మకు శాంతిగల్గించు

టకును, దేవసన్నిధానమునఁ బ్రతిజ్ఞచేసినట్లును, ఒకానొ
రివాజున విన్న నే విరియుంటిని.

రుద్ర—ఓహో! అట్లయిన నేదో యొకవిధముగా యోధపురమునకు కొకవారసుదారుఁ డగుటకు పోయినావఁ డన్న మాట?

భగ—మీరుసరిగా నాలోచించితిరి. ఔను. ఇప్పటి వఱ కామతిలేని యతకసింహుని సంకల్పము గ్లా.

రుద్ర—అట్లైన తుదకంట జఱుగునా?

భగ—ఎంతమాటాడితిరి? జఱుగునా? జఱుగవలెను మా? ఇంతంతవీరులు బ్రదికియుండఁగా కొకభిక్షుమెత్తుకొను ననాథబాలుఁడా యోధపురరాజ్యమున కధికారియగుట! ఒకబోడిజోస్యుని వెఱ్ఱి ముఱ్ఱిమాటయా యందుకుఁ బ్రమాణము! మతిమాలిన యతకసింహుని వెఱ్ఱి పంపకములు లెక్కలోనికి వచ్చునా?

రుద్ర—అట్లయిన నిప్పుడిందుల కేమిచేయఁదగినది?

భగ—ఆయాలోచనమే తమకుపదేశింపఁ దగినది.

రుద్ర—అట్లుగాదు. నీవేదియో యొకసంకల్ప మొనర్చుకొనియే కార్యనిర్వహణమునకై నాకడకు వార్త నంపినది. నీయూహను ముందుగాఁ జెప్పుము. పిదప నే నందలి సాధక బాధకముల నెఱింగించెదను.

భగ—ఏమియున్నది? మనప్రభాకరుని నాతఁడు పెంపకము చేసికొనినదో మనమిదివఱ కాలోచించిన దానికి

లోకైక చిత్తూరి బోధాపుర రాజ్యములు కొంతవరకు నూతనశ
ముగనందే నిలచియున్నవి. అప్పుడు మంత్రిత్వము మాత్ర
మంతరము నిలచియుండును. ఇదే నాయాలోచనము.

ఆమాటవిని రుద్రశర్మ చాలసేపాలోచించెను. పిదప
తానేదో తలంచి శిరఃకంపముచేసి,

“ఎవని మాటనుడుగు ప్రభాకరుని బంధనము చేయుట
యనుమాట యెంతవరకు యుక్తమేమో నాకు దోచుటలేదు.”
అనియెను.

భగ— బంధనమనగా కులము మారిపోవుటకాదు.
గోత్రము మారిపోవుటకాదు. రాజ్యము మాత్రమే సంక్రమిం
పవలెను. ప్రజాప్రతిష్ఠలననే వ్యవహారము నడువవలెను.
రాజకార్యములనుయుక్తముగ విచారించి తగినవానిని నియమిం
పవలెను. ఇదే నాతలంపు.

రుద్ర— ఈవిషయము ప్రజలయందరు మనవారై యట్టి
ప్రయత్నము ఫలించునా?

భగ— నాది యత్నప్రయత్నమా? నాదా? మన
మేమిచ్చిన నిదర్శనము!

రుద్ర— నీ యాలోచనము శ్రేష్ఠముగనేయున్నది.
కాని, నీవు కార్యావసానమేమగునో యాలోచించగాని చెప్ప
జాలవు.

భగ— కాని నీ. చలించకుమెట్లైనను అట్లగుగాక, యిట్టి
గూఢముగా మనసులోని దినములలో మునింగి, కి...

మూఢాలమై యీపనికి పూనుకొండి చేయునది మూర్ఖమైయున్నది. మనపనియందు మితముండుట మంచిదిగాదా?

రుద్రి—అట్లయిన నేనిప్పు డేమి చేయవలసియున్నదో స్పష్టముగ నెఱిఁగింపుఁడు.

భగ—యోధపురమునకరిగి, అ నసిఁపాలుని పరిశీలింపుఁడు. శమదమాది మర్యాదలవిషయమై నేనెఱిఁగింప నక్కఱయే లేదు. ఏసను నాఽధిని నేను నిర్వహించెదను. అవధరింపుఁడు. ఆతనికిఁ గల్గినకష్టములకై సానుభూతిం గనఁబఱుపుఁడు. రాష్ట్రమన్యాక్రాంతమగునేమోయను భీతిని సూచింపుఁడు. పరుకైరు యోధపురరాజ్య మపహరింపఁదలఁచిరని మనక రహస్యోదంతము తెలిసినట్లు చెప్పుఁడు. మేవాడ యోధపుర రాజ్యములు రెండును నీరక్షీరములవలె నైక్యమునఁ బున్నవో శత్రువులు తేరిచూడలేరని పల్కుఁడు. అందులకొక్క ప్రభువుగల్గుటయే యుక్తమనుమార్గమును సూచింపుఁడు. చిత్తూరురాణి మనప్రభాకరుని పెంచుకొనుటకనుమతించెననుఁడు. యోధపురమునకు నయకమగు ప్రభాకరుఁడే ప్రభువగుట యుక్తమార్గ మనుఁడు. ఆతని యుద్దేశమెట్లున్నదో గ్రహించి సామదానభేదములను ప్రయోగించి రండు. మనకు కార్యము సఫలము గాకున్నయెడల నాపదయగు. దండోపాయముననైన మనప్రయత్నములు మనము చేసికొనవచ్చును.

రుద్రి—చిత్తము. అట్లయిన రేపకడనే వేగ బయ లుదేరెదను.

ధగ—సాధ్యమైనంతవఱకు నామముచేతనే కార్యా నుకూలమగునట్లు చూడుఁడు!

సుద్రి—ఇదినాకు మీరు వేఱుగ చెప్పవలెనా?

ఆఱవ ప్రకరణము.

---

౧ దృం౬.

వైద్యుని యౌషధప్రభావము వలన నిద్రాపరవ శుఁడైన యుదాసీనసింహుఁడు సంపూర్ణముగ నిరువదినాలుగు గంటలు నిద్రించెను. ఈలోపల వైద్యుఁడు వచ్చి తనయౌ షధప్రభావమును వర్ణించిచెప్పి, ఇప్పుడు ముఖ్యముగా నీయన సర్వావయవములకును మంచి విశ్రాంతి కావలయునని యు, వందులకయి నిద్రను గల్గించు నౌషధమునిచ్చితిననియు ను, నిద్రలేచిన వెంటనే శరీరబలమునకు మంచియౌషధము నొసఁగెదననియుఁ వచియించెను.

విమలానందుఁడు వైద్యునితో నిట్లు సంభాషించు చుండఁగనే యొక సేవకుఁడరుదెంచి విమలానందునకు నమ స్కరించి. చిత్తూరునుండి రాయబారియై వచ్చిన రుద్రశర్మ రా నెఱిఁగించెను. విమలానందుఁడు రాజ సమీపమున న

దాశివునిఁ గూర్చుండఁబెట్టి తాను స్వయముగ రుద్రశర్మ కెదురుగా నరిగి సన్మానపూర్వకముగా లోనికిఁ దోడ్తెచ్చెను.

ఆదినమున రాజస్థానమున రుద్రశర్మ నామమును విననివారులేరు. సాధారణముగ నాతఁడొక్కఁడికిని కదలనే కదలఁడు. తుదకొక్కఁడికేని వచ్చినచో నాస్థానమున మనసంతోషము, విషాదము, సముత్పన్నములయే తీరును. అందుచే రాజునకు కొలుతనే యనారోగ్యముగ నున్నసమయమున యమధర్మరాజువలె దర్శనమిచ్చిన రుద్రశర్మరాకను వినుట తోడనే. విమలానందుఁడు మిగుల చమకితుఁడై యెట్లయిన నాతనిని సంతోషముగ నావల కంపివేయుట యుత్తమమని తలంచెను. అందులకే యాతఁడు స్వయముగ నెదురేగెను.

రుద్రశర్మను వెంటఁబెట్టుకొని విమలానందుఁడు రాజు శయనించియున్న మందిరమధ్యమునకు వచ్చెను. రుద్రశర్మ రాజుస్థితియేమియును బాగుగ నుండలేదని గ్రహించి విమలానందునిఁజూచి

"ప్రభువున కస్వస్థతగా నున్నదా?" అని యడిగెను.

"ఔను. నిన్నటివఱకును క్షేమముగనే యున్నారు. నాతోడ వనదుర్గమునందలి సమాచారములను గొన్నిటిని చెప్పుచు సంభాషణమధ్యముననే యుద్రేకపూరితులై యేమేమియో పల్కుచుఁబడిపోయినారు."

రుద్రశర్మ యామాటలకు మిగుల విస్మితుఁడయ్యెను. అజకశింపులని మానసావేశమునకుఁ గారణమేమో, ఆతఁ

డెట్టి యసంబద్ధవచనములచే మూర్ఖాగ్రణుఁడయ్యెనో తెలిసికొనవలయునని రుద్రశర్మ హృదయము సముత్సహించెను.

రుద్ర—మీమాటలు మిగుల విస్మయమును గల్గించుచున్నవి. అయ్యయ్యో! అజితసింహుఁడు మిగుల మెత్తనిమనస్సుగలవాఁడు. పాపమాతని హృదయావస్థ యెట్టిది?

అజితసింహుఁడు రత్నసింహుని విషయమును నుద్రేకముచే మూర్ఖాగ్రణుఁడయ్యెనని చెప్పినచో రత్నసింహుఁడు తమయువరాజుగనున్న రుద్రశర్మ యజితసింహుని విషయమున సంతృప్తహృదయుఁడగుననియు, కుటిలహృదయుఁడగు నాతనినేదో విధమున నానందపరచి సంపుటయే యుక్తమార్గమనియు విమలానందుఁడు తలపోసెను.

విమ—అవతిదినములకు పూర్వమీయువ తపోవనమునకరిగి యచ్చట జగద్ధాత్రియగు త్రిపురసుందరిని సందర్శించియుండెను. మీయువరాజగు రత్నసింహుని తురకలు దారుణముగ హత్యచేసిన వృత్తాంతమును భగవతి యాతనికి స్మృతిఁగలిగించి ఘిల్లసైన్యసమేతులై తాను తురుష్కుల వినాశమును సంకల్పించినట్లైన, అందులకు నీసహాయము కావలయుననియును, అజితసింహునకిఁక స్వస్తి, యని యాతనిచే దేవీసాన్నిధ్యమునందే, ప్రతిజ్ఞ చేయించుకొనెను. ఈయువ యావృత్తాంతమంతయు నాతోఁ జెప్పుచు సంతోషాతిశయమున దృష్టిసారించి రత్నసింహుని యాకృతి తనకుఁ గాన్పించినవిధమున

మహోద్రేకావేశ సంక్షుభితచిత్తుఁడై "నీశాత్రవశాంతిని గల్గింతును. నీకొఱకై యుద్ధముచేయుదును" అనిపల్కుచునే మూర్ఛనందెను.

రుద్ర—అప్పటిమూర్ఛ యిప్పటివఱకును మెళకు వరానేలేదా ?

విమ—మెళకువవచ్చినది. కాని వైద్యమహాశయుఁడు వచ్చి యీయనసర్వాంగములకు నిప్పుడు యుక్తమైన విశ్రాంతి యవసరమనిచెప్పి నిదురపట్టుటకౌషధమిచ్చినాఁడు.

రుద్ర—ఇట్లే నిద్రయందెంత సేపుండునో తెలియునా ?

విమ—అదివైద్యులే చెప్పవలయును.

ఆమాటవిని యచ్చటనే యున్నవైద్యుఁడు

"అయ్యా ! నేనును అదే చూచుచున్నాను. నాయౌషధబల మిరువదినాల్గుగంటలకాలము.అనగా సంపూర్ణమగు నొక్కదినము మాత్రమే యుండఁగలదు. ఇప్పటికి కొంచెమించుమించుగా నిరువదినాల్గుగంటలును పూర్తియైనవి. ఇఁక మెళకువరావచ్చును. మెళకువ వచ్చినవెంటనే సత్తువఁ గల్గుటకౌషధమును సిద్ధముగ నుంచుకొనియున్నాను." అనిపలికెను.

రుద్ర—నేను కొన్ని రాజకీయవిషయముల నీయనతో సంభాషింపవలయునని వచ్చితిని. అవి చాలముఖ్యములు; అల

స్యముగాఁ గూడనిది; మెళుకువ వచ్చినప్పుడనే నేను సంభాషింపవచ్చునా ?

వైద్యు—అది యిప్పుడు నిర్ధారణముచేసి చెప్పఁజాలను. నేను దేహబలమునకై యీయనకీయఁబోవు నౌషధము చేయుపనిని బట్టి చెప్పెదను.

తరువాత రుద్రశర్మ యేమియును మాటాడలేదు. ఆమందిరమునఁ బ్రవేశించినప్పటినుండియు నాతని దృష్టియంతయును సదాశివునిపై నున్నది. అనంతసింహుఁడు పెంపకము చేసికొనుచున్న పిల్లవాఁ డితఁడే యైయుండునని రుద్రశర్మ గ్రహించెను, ఆప్రసంగమెత్తుట తనకార్యమునకవరోధకారణమని తెలిసికొని యూరకుండెను. సదాశివునిఁ జూచి 'యీతఁ డెవ్వఁ?' డనియైనను బ్రశ్నింపలేదు.

తరువాత నిశ్శబ్దముగ పదినిమిషములకాలము గడచెను. అందఱును పరిశాంతదృష్టులతోడ ననంతసింహునివంకకే ఱెప్పవేయక చూచుచుండిరి. అప్పుడాతఁడు సన్నని మూల్గులతో నొకవంకనుండి యింకొకవంకకు పొరలెను. ఆసమయమున విమలానందుఁ డనంతసింహునితో నేమో మాటలాడ నుద్యోగించెను. కాని యాతఁడు నోరు మెదల్పకపూర్వమే వైద్యుఁడు చేతితో సంజ్ఞచేసి మాటలాడవలదని సూచించి, మెల్లని కంఠస్వరముతో

"ఇప్పుడేమియు మాటలాడింపకుఁడు. ఆయన తనంతట తానే విశ్రాంతిఁజెందిన మాటలాడనిండు." అనిపలికెను. విమలానందుఁడు మరల మాటాడలేదు.

ఏడవ ప్రకరణము.

మధురసమిశ్రితమగు భాషణము

కొంతసేపటికెంగిలి పొరలినతరువాత నావులింపుచు నశోకసింహుఁడు కన్నులు దెఱచెను. విమలానందుఁడు దగ్గఱకుఁబోయి శరీరమును పట్టిచూచుచు,

"మహారాజా! ఎట్లున్నది? శరీరము తేలికగానున్నదా?" అని యడిగెను. అశోకసింహుఁడు తలయెత్తి విమలానందునిఁజూచి, హీనమైన కంఠస్వరముతో "విమలానందా! నీవింక నిక్కడనేయున్నావా?" అని యడిగెను.

విమ—మీరీస్థితిలోనుండఁగా నేనిక్కడనుండక వేఱుగా నెక్కడనుండెదను?

అ—నాపాదములదగ్గఱ నున్నవారెవ్వరు?

విమ—మన సదాశివుఁడు.

అ—నాదాదాయేనా? ఏఁడీయేడీ? నాయనా? నాచిన్నిదాదా! నాముద్దులదాదా? ఎక్కడనున్నావు? ఇటురా? నీముద్దుమొగమును నాకుఁజూపుము. అబ్బా! అబ్బా!! నీపై నెంతెంత పీడకలలను గంటినితండ్రి! నీకేకీడును

గలుగకుండుఁగాక ! కలలోనివృత్తాంతమువలెనే నీమీఁదివిష లును కల్లలై పోవుఁగాక !!

సదాశివుఁడు పాదములదగ్గఱనుంచి లేచిపోయి, యజితసింహునకు దగ్గఱగాఁ గూరుచుండెను. అజితసింహుఁడా బాలుని మృదువగుహస్తముం దనచేత నుంచుకొని ముద్దుపెట్టుకొని "నాయనా ! స్వప్నమే నిజమైయుండినయెడల నిన్ను మరలఁ జూచియుండకపోవుదునసుమా!" అనిపలికెను.

ఇట్లనుచు నజితసింహుఁడు నల్గడలఁ బరికించెను. అప్పుడు రుద్రశర్మ మొగమాతనికిఁ గాన్పించెను. అజితసింహుఁ డాశ్చర్యపడి, కన్నులు తుడుచుకొనుచు లేచికూరుచుండి,

"ఓహో ! ఇదియేమి ? రుద్రశర్మగారెప్పుడు దయచేసినారు ?............స్వామీ ! నమస్కారము." అని పలికెను.

రుద్రశర్మ, యాతని నాశీర్వదించి కొంచెముదగ్గఱగాఁ గూరుచుండి "రాజేంద్రా! ఇదియేమి? ఇంతగా వ్యాధిగ్రస్థులై నీరసించియున్నారు!" అనియెను.

అవును—నీరసించుటయేమో నిజమేకాని నాకుఁగల్గిన వ్యాధి యెట్టిదో నేనింతవఱకెఱుంగను.

ఇంతలో వైద్యుఁడొక యౌషధపుగిన్నెను తీసికొని వచ్చి

"మహాప్రభూ! దీనిని, సేవింపుఁడు. బలము చేకూర్పఁ గలదు." అనిపలికెను.

అ——నాంపృపుదాహము మిక్కుటముగా నగుచు న్నది. ముందుగా దాహశాంతి కేదైన నిప్పింపుఁడు. తరు వాత మందు త్రాగెదను.

వైద్యు——ఇదియే దాహశాంతినిఁగూడ గల్పింపఁ గలదు. ఇది త్రాగుట కౌషధమువలె నుండదు. పానీయము వలెనే యుండును.

అంత సింహుఁడా యౌషధమును త్రాగి,

"పానయోగ్యమైనదే! కాని మిక్కిలి గా ఘాటు న్నది." అని పలికెను.

వైద్యు——ఐదునిమిషములకు తమకు మిక్కిలియు త్సాహముతో సంభాషింపఁ గలిగినంత మనోబలము గల్గును.

అ——ఇప్పుడే యుత్సాహము గ్నన్నది.

వైద్యు——అట్లయిన నీరుకృష్ణశర్మగారు తముతో నేది యో రాచకార్యప్రసంగము చేయఁగోరిచి వచ్చినారు. సంభాషింపఁగలరా?

అ——ఆహా నిస్సందేహముగా

వైద్యు——శరీరమునఁ గలి నీరసస్థితి ... ము నా దుగదా?

అ——ఇంకను నీరసమొకటి? మీయౌషధప్రభావ మత్యద్భుతము గాదా?

అప్పుడు రుకృష్ణశర్మ——యుతఁ సింహునిఁజూచి

"మనమీసంభాషణము నేకాంతముగఁ గొనసాగింపవలసి యున్నది. మీమంత్రిగారగు భగవాన్‌సింహుఁడుగారు నాకనుజ్ఞ నిచ్చినారు." అనియెను.

ఆమాటవిని విమలానందుఁడు ప్రతాపసింహునితో,

"ఏమి సెలవు?" అని యడిగెను.

ప్ర:—మీరు ఏకాంతసేవావసరమందుఁ బ. ఏకాంతముగ సంభాషించుటయే వారి కభిమతమైనయెడల నట్లే చేయుదును.

విషహృదయుఁడగు రుద్రశర్మవద్ద నొంటరిగ ప్రతాపసింహుని విడచి యరుగుటకు విమలానందున కేమాత్రమును నిష్టములేకుండెను. ఐనను చేయునదిలేక సదాశివుని, వైద్యుని వెంటఁగొని పూవలిమందిరమున కరిగెను. అప్పుడు ప్రతాపసింహుఁడును, రుద్రశర్మయు నిట్లు సంభాషించిరి.

రుద్ర:—రాజేంద్రా! తమకుఁగల్గిన మహావిపత్తునకు రాజస్థానమంతయుఁ గన్నీళ్లు గార్చుచున్నది. ఐనను వందఱి కన్న మేము విశేషముగ విచారమందుచున్నాము. ఏమనిన; మీవివాహవిషయములయందు మాయువరాజగు రత్నసింహుని హితైకాంత మిత్రమై యుండుటయే యందులకుఁ గారణము.

ప్ర:—రత్నసింహుని ఘోరవధకు నేనే కారణమైయున్నానని రాజస్థానమంతయు ననుకొనుచున్నది. నాహృదయ

ము సుఖక్షేమములేక కృశించి దుఃఖమునొందుచున్నది. ఇందువలన నిట్టి మహాపకారమును మీరు నేరొనరించినందులకు నాయందు మీకు నాపుత్రికనుఁజూపి విచారింపకుండు మాకుగా క్రోధముఁదీర్చుకొనఁ బ్రయత్నింప వలసియున్నదిగాదా?

మంత్రి—ఎంతమాటాడితిరి! అదియెవ్వరో యుక్తాయుక్తము తెలియని మూఢులు తలంపవలసినవిషయము. రాజస్థానమునఁ బ్రబలములైయున్న రాజ్యములు మేవాడ, యోధపురములు రెండే. దేశస్వాతంత్ర్యగౌరవమును నిలుపఁగల మహావీరులందఱు నీరెండు రాజ్యకుటుంబములయందే జన్మించియుండిరి. మన యీరెండురాజ్యములును కుడి యెడమకన్నులవలెను, సిరిక్షీగములవలెను, మెలంగుచుండిన మనవారి త్రిపురాంతకుఁడైనఁ దేఱిచూడలేనిమాట నిజము, ఐనను విధిసంఘటనమునకో, కాలవైపరీత్యమునకో యెట్లైననేమి? తమకుమారిరాజకన్యకగు సౌదామినిని మ్లేచ్ఛునకిచ్చి వివాహము చేయు దురుద్దేశము మీకెట్లుగలిగినది.

అ—కుప్రశ్నగాదు! విధిసంఘటనము కాలవైపరీత్యమును ఇందులకుఁ గారణములుకావు కేవలము రాజ్యకాంక్షా దురాశాపిశాచము చెవులు పట్టుకొని నన్నీకచర్య సాధనకుఁ బురికొలిపినవి. కేవలమిది నాబుద్ధిహీనతకన్న వేఱుగాదు. ఇందులకు నన్నెల్ల క్షమింపవలెను. నాయందేల సానుభూతిఁ జూపవలయును?

అజితసింహుఁడు తనకన్నులవెంటఁ గారుచుండిన, బాష్పధారాపరివాహమును, వస్త్రాంచలమునఁ దుడుచుకొని యెను. రుద్రశర్మ జాలిలించు చూపులతో నాతనిజూచుచు నాతని కరతలముం దన కరతలమున గీలించి

“మహారాజా! జరిగినదేమో జరిగిపోయినదిగాదా! ఇప్పుడు దుఃఖించి యేమిలాభమున్నది! ఆత్మసంశయమన ముఁ జేసికొనుఁడు.

అజి—విచారమునఁచే, మొండిబారియున్న నా యాత్మ సంశయమనమునందుటకన్న వేరుమార్గ మేమియున్నది?

రుద్ర—కష్టము లొంటిగ రావనుమాట నిజము కాకయుండిన రసపుత్ర రాజ్యలక్ష్మి శిరోవిభూషణ మనందగిన తమమహారాణి తనయ మ్లేచ్ఛకళంకితయగుటయు రాజస్థానమున కంతకును విషాదకరముగ రక్షసింహుఁడు మ్లేచ్ఛఖడ్గాహతికిఁ గూలుటయు తమ్ము దైవసమానముగ నమ్మికొని యున్న గృహధర్మలక్ష్మి స్వరూపమగు కళ్యాణీదేవి పుత్రికా దుఃఖమున నీప్రపంచమును విడిచిపోవుటయు సౌదామినియోగినియైపోవుటయు నిన్ని దుఃఖములు మీతలపై నొక్కమారుగఁ గూలినవి.

అజితసింహుఁడు రుద్రశర్మమాటలకేమియుఁ బ్రత్యుత్తరమీయలేదు. జరిగిపోయిన విషాదగాథలన్నియును చిత్రపటములవలె నొకదానివెంట నొకటిగా నాతనికన్నులకుఁ గట్టు

చున్నవి. అవి కోపము పరివాహాలాపముల, శయ్యాతలము నందు దిడిచివేయుచున్న నంతత బాష్పబిందువులనైన దుడుచుకొనును, నూహాతీత దుఃఖాతిరేకమును వివరించెను. వైద్యనియోగౌషధమును సేవించు నప్పటినుండియు నాకనిర్వాచ్యము దేహపూరితమై నూతన భావము నుత్పన్నమునఁ బడినట్టిదియే యుద్రేకించు చుండెను. హరిశర్మ యిట్లు వచింపసాగెను.

హరి—ఇట్టి విషమసమయమునందు మనవేదాల, గోపపుర రాష్ట్రములు రెండును రెండుపరిపాలకముల యందుండుటకన్న దేశభక్తిమునకింతకంటె సర్వవిధనము గనస్మైనవి. మీరు కరుణతో మా ప్రార్థనము నాలకించి యెవ్వరికైన మేలుకొలిపిన మీరల యుక్తముగా నుండును.

అంతకంటె తాలిబలు బుద్ధిమండుదనావనో గిట్టు పదియుగుచున్నది. విషపానముచేయు నాకిది కల్పించుటయే భ్రమణశీలమై తోచుచున్నది. కన్ను లెఱ్ఱబడినవి. ఉచ్ఛ్వాసనిశ్వాసములు వేగముగ వచ్చుచున్నందున నోమ్ములూరక యదరిపడుచున్నవి. సంధికము చేసికొన్నవి రుద్రశర్మ పలికెనుపలుకులాకని ప్రశ్నములను చెప్పాలెముగ వలె జరిగెను.

సంపూర్ణశాయియగు నా తండ్రిశాయిని లేచి, మొగిముంచియు, కన్నులుచేసికొని,

“ఏమి? ఏమి? ఇదికొంచెము విడిచిపెట్టిమా మఱియొక పాపము” అని పలికెను.

ఆపల్లెయందు మర్యాదలేదు; శాంతములేదు; ఆదరణలేదు; అనురాగములేదు — కర్కశములైన భీషణములు సందెన. ఆకస్మికముగఁ గలిగిన యాతని పరివర్తనావిశేషమునకు రుద్రశర్మ మిగుల విస్మితుఁడయ్యెను. బలహీనతచే పరితపించి యుండిన యాతనిచిత్తమున కింతటి యుద్వేగమెట్లు గలిగెనా యని యాతఁ డాశ్చర్యపడఁ దొడఁగెను. అడిగిన ప్రశ్నకుత్తర మీయకపోవుట యుక్తముగాదని యాతఁడు అతనిఁ జూచి,

“అయ్యా! శాంతింపుఁడు. నేను మరేవిధమగు నత్యాచారవాక్యమునుఁ బలికియుండలేదు; నమరోగబాలుని పెంపకము చేసికొన్నయెడల శ్రేయమోయని తోఁచియట్లంటిని” అనిపలికెను.

ఆమాటవిని యజితసింహుఁడు దొడ్డమాటలు పెద్దపెట్టునవ్వి రుద్రశర్మ వీపుపై దట్టుచు

“సెబాస్! రుద్రశర్మా! సెబాస్! నీకింకను తోఁచుచున్నదా? అట్లయిన నీబుద్ధిబలము చాల మెచ్చుకొనదగినదే! నీవిప్పుడిప్పుడు మేము పుత్రునిఁబెంచుకొనుట శ్రేయమని తోఁచుచున్నది; గాని మాకిదివఱకే తోఁచినది. తోఁచియే మాచిన్నదాదాను పెంచుకొంటిమి” అనియెను.

అజితసింహుని యీవికృతచేష్టలన్నియుఁ జూచుచున్న రుద్రశర్మకు అపుడేమైన మధుపానము చేసెనాయను దురభిప్రాయము కలిగెను. వైద్యుఁడౌషధము నిచ్చునంతవఱకు తాఁను ప్రశాంతముగనుండి, గౌరవపూర్వక సంభాషణముచే

రొనరించెను. ఆయౌషధము సేవించినపిదపనే క్రమక్రమముగ నిట్టిభాషణము చేయుచున్నాఁడు. రుద్రశర్మ యాతని పలుకులనాలకించి ఆతఁడు సదాశివుని పెంచుకొనినవృత్తాంత మెఱిఁగినవాఁడయ్యును తాను కొంచెమైన నెఱుఁగనిచందమున ఆతనిచేతనే చెప్పింపఁదలఁచి,

“చిత్తము ఆగలనా?” అనిపలికెను.

ఆ — ఊం. మాదాదాను నీవెప్పుడును మాపిన ట్లున్నావు. నీకుగాంచకను.

అనిపలికి యాచించువాఁడు సగ్గజాగా- “దాదా ?-దాదా!! ఇంతకమ్మ నిన్ను మన రుద్రశర్మగారు కూంచి సంతోషింపెదరంట?” అని పిలిచెను.

ఆపలుకులు బయటకు వినఁబడినతోడనే విశాలాంతరముదివద్దను వైద్యునివద్దను నుండిన సదాశివుఁడు

“దాదా! ఇదెవచ్చితి;” అనిపలుకుచు నామందిరమధ్యమునకు వచ్చెను. ఎందుచేతనోగాని సదాశివునిఁ జూచినప్పటినుండియు, రుద్రశర్మ యాశ్చర్యమున నపహాస్యం చుకొనుచునే యుండెను; సదాశివుఁడువచ్చి యతనిశింపాని శయ్యపైఁ గూరుచుండెను.

ప్రకృతలక్షణములను స్థితిగతులను విమర్శించినపుడు, సదాశివునియందిప్పుడు అసాంగరికములును అసహ్యములును నగువిషయము లేమియును లేకున్నను ఒకానొక నిరుపేదబాలకుని నతిశింపునపుడు పెంపకము చేసికొనెనని, రుద్రశర్మ

వినియున్నదను. ఆబాలుడు రాజశకున్యాపార్శ్వమున నిర్భ
యముగఁ గూర్చుండియే మాకవిని, కష్టమునకుఁ గాను.
-అంత, ఆ తునిఁ గలిసించి శాంతస్వరమున

"మహాప్రభూ! సమవంశ సముద్భవ గౌరవవంశోత్ప
న్నులగు రాజ్యమ్మున నిరుపేదబాలునిఁగాక సమయభిజ్ఞాన
వంశమున కిష్టముగలిగిన ప్రఖ్యాత వంశోత్పన్నుని పెంచుకొ
నటయుక్తము, స్వీకారపాత్రమున పగునుగాదా?" అని
యెను.

ఆమాటలు విని బడిసంశోధనే యతని దూరగ్రి
హాసలమూలాశించెను. ఆకఁప మొగమున విశ్రాంతముగా
నిల్చి,

"ఐన—రాజ్యాసమున కంట ని ధర్మాసనిదా
నీవు! నీవుచెప్పినము గారెము పరాలునిపెంచుకొనిన యుక్త
ముగ స్వీకారపాత్రమునకు నంతనో" అనియెను.

గురి—మంచియో - చెడ్డయో- అగ్రహముమాని
నాలుక లాలకిఁ గవలెను గాని, గొపుచుచున్న,
నేనేమిచెప్పఁగలను?

—రాజకుమార! కోపముగాదు; నేను మంచిమా
టయో చెప్పుచున్నాను. ఉలికిపడెదవేమి? కాకున్న నీవంటి
ధీవిశాలక యూరాధ్యాసమున నింకెవ్వరికి గలదు! శాస్త్రి
ణమేమి సామాన్యమైనదా! లేదు కనిపుణ్యమైన శాస్త్ర

నేను విద్వేషముతోఁ బొడిచిన బ్రాహ్మణమేధ రుద్రశర్మ పేరువిన్న నెవ్వఁడు గడగడలాడకుండును. రుద్రశర్మ సజ్జనుఁడై యుండుటవలననే రాజస్థానము నందము లెత్తియున్నది. ఏదీ! చాలింక. నేను సదాశివదాదాను కించపరచుట వలనగౌరవమునకు లోపము నాక్షేపించితివి. సరియే; మంచిది. సమ్మతించితిని. మరి నేనెవ్వరిని ప్రోత్సహింతును? ఎక్కడకు పోనీ వెళ్ళి నేను చేయుదును? చెప్పుము.

సంతుష్టము.

నానాసింహాసనముల మిగుల నావేశముతో విగ్గఱగా మాటలాడుచుండుటచేత నాకూతలు బయలుపడుచున్న దినములందు నను భిషగ్వరులెల్లను, స్పష్టముగ వినఁబడుచుండెను. రుద్రశర్మకును ఆ సింహాసనము, నేదియో నాకున్న మహాము సంభవించినదని వారు నిశ్చయించుకొనిరి. అపూర్వమైన మానావిధ యంత్రముల చిత్రవిచిత్రముగ నిముఱుచుండుటకు మిగుల నాశ్చర్యమును గలిగించెను. ఇట్టి బలవత్తరమగు కార్యమును జేయు నింతవఱకు నా సింహాసనవిప్లవ వ్యసనము నెఱిఁగియుండలేదు. ఐనను, ఇట్టి మహావేశము, ఇట్టి ధర్మవాక్యములును గొన్నటి నా శ్రోత్రములకు మిగుల వెలుపలనుండి వినఁబడుచుండె నని నాకుఁ దోఁచుచున్నది. ఇది యెట్లుండెను.

విమలానందుఁడప్పుడు సంశయభావముతో వైద్యునిఁ జూచి, "అయ్యా! ఇదియేమి? మిగుల బలహీనుఁడై నిస్సత్తువగానున్నాడని చెప్పిన మహారాజిట్లు దారుణవాక్యముల నాడుచు విజృంభించుట కేమైనఁ గారణముండునా? ఔషధమును సేవించినచో బలమువచ్చునని తమరు చెప్పియుంటిరి. ఇది దానిపరిభావ మేమైననగునా?" అని యడిగెను.

వైద్యుఁడు అపరాధము చేసినవాని తెఱంగున నధరదంశనము గావించుకొనుచు,

"మహాశయా! ఔను. తప్పక యీదోషము నావలననే జరిగినది. శరీరబలముకొఱకై నేనౌషధము నిచ్చియుంటినే కాని, యిది యింతవఱకువచ్చి వాక్కలహముగా సయితము ప్రవర్తించునని నేను తలంపనైతిని...అదిగాక యిట్టి సమయముననే యీరుద్రభట్టొకఁడు దాపురింపవలెనా? వచ్చినను నిది ముందుజఱుగఁబోవు సంగతుల నూహించి యిది సంభాషింపఁదగిన సమయముకాదని వైద్యాధికారము నాధారముగాఁగొని నేనైనను నాటంకపఱచియుండవలసినది. నేను సయితమట్లుచేయక వారిసంభాషణమున కెడమిచ్చితిని. ఇది తప్పక నాదోషమే!" అనియెను.

విమ — అట్లనుచున్నారేమి? తమరిచ్చిన యౌషధమున నట్టిదోషమేమైనఁ గలదాయేమి?

వైద్యు — అవయవముల కన్నిటికిని స్వల్పముగ హుషారీ కల్గునిమిత్తమై నేనాయౌషధమున కొంచెము మధురస

మును మిళితముచేసియుంటిరి. అదే యంతగా ప్రేమించుచున్నది?

విమలానందుఁడు సీత్కారము చేసి తలఁగోకికొనుచు "అయ్యయ్యో! ఎంతపని చేసితిరి. ఇంతవఱకును దుర్గుణముల నెఱుంగని శ్రేష్ఠగుణసంపన్నుఁడగు మహారాజుచే మధుపానమును చేయించితిరా! ఈనాఁటను పదుగురువిన్న నేమిగాఁ దలంతురు. ముందుముం దిది యభ్యాసమైనచో, నెంతపనినైనఁ జేయుటకు సమర్థత గలిగినదిగదా!...... ముందుముందుమాట యెందులకు, రుద్రశర్మ మంత్రిత్వము నెఱిఁగియుండియు, మహారాజుగారి మనస్సు నొప్పించుచు, మిగుల నవ్యక్తములు, నడ్డదిడ్డములు సంభాషించుచున్నాఁడు. ఇప్పుడే యిదియెంత దారుణములకుఁ బ్రవర్తిల్లునో యని నేను మిగుల భీతినందుచున్నాను. నేను కన్గొనుచుండియున్నచో మహారాజుల్గు సంభాషించుట కెడమిచ్చి యుండను...... ఎటుపోయి యెటువచ్చునో నేనుగూడ దగులనుందునా?

వైద్య—ఇప్పు డంతతొందఱయేల? సమయము వచ్చినప్పు డదియే వచ్చును. అసలిదియే గదా!-పిలువకుండ ముందుగా నరిగిన నెటుపోయి యెటువచ్చునో—సమయ మయుక్తమైనది గదా!

విమ—ఔను—ఆమాటయు నిజమే.

పదునారవ ప్రకరణము.

బ్రాహ్మణ పరాభవము

ఆ నరసింహుని పలుకులు మిత్రశర్మకు కర్ణశూలాల ములై నాటుకొనిపోయెను. ఆతఁడాడిన యెత్తిపొడుపుమాటలు నిందాగర్భములై దుర్భరములుగా నుండెను. జన్మమెత్తిన నాటనుండియు మిత్రశర్మ ముఖాముఖిగా నిట్టియవమాన గర్భితవాక్యములను విని, సహించియుండలేదు. ఆతని రోమరోమకూపములందును అవమానాగ్ని ముడికిపోవుచుండెను. ఆ స్థలము నప్పుడే విడిచిపోవుదమా యని మనోవేగమాతని కల్పించెను. కాని, మేవాడ మహారాజశ్రీ శేఖరుఁడగు భగవాన్ సింహుని యాజ్ఞావాక్యములు జ్ఞప్తికి వచ్చినందున నానాస్వదేశవాసులు నయిన మహేశసింహుని నెవిసివేసి, పర్యవసానము దేల్చుకొనియే పోవన్నట్లు నిశ్చయించు కల్పయ్యెను.

మిత్రశర్మ మహామోహవశుఁడయి యుండు ఏఁగివే మాటలనొకమారు నరసింహుని నిందాగర్భములు వికటహాసమొనర్చి,

"ఏమండీ— బ్రాహ్మణప్రభువుగారూ! నాప్రశ్నకేమియు నుత్తరము తోఁచినది కాదా యేమి?— ఊరకున్నారు! అని" పలికెను.

మిత్రశర్మ గంభీరమగు కంఠస్వరముతోడ,

"రాజా! నీయింటికి వచ్చిన నన్ను నిందించి యిట్లు మర్యాదావిసర్జనముచే మాటాడి నాహృదయమును నొప్పించుట నీకు తగినపని గాదుసుమా!" అనిపలికెను.

అజ—ఎందుచేత! అతిథిగౌరవలోపము చేసితినను హేతువుచేత నాగృహస్థాశ్రమ ధర్మమునకు కళంకమువచ్చు ననియా! వచ్చిన నేమిలెండు. హీనజాతునిఁ బెంచుకొనుట చేత నావంశగౌరవమున కిదివఱకే లోపము వచ్చినదని తమరు సెలవొసఁగియే యుంటిరి గదా! ఇఁక నాగృహస్థాశ్రమ ధర్మమునకు లోపమువచ్చిన మాత్రము నాకేమిలోటు?"

రుద్రశర్మకీ పైమాటలవలన చాలకోపము వచ్చెను. ఆతఁడిఁక నెంతోకాల మాత్మసంయమనముఁ జేసికొనఁజాలకపోయెను. అతఁ డించుక రూక్షకంఠస్వరముతో—

"రాజా! నీయిష్టము వచ్చినట్లునుకొనుము. నాకందు వలన లోపమేమియునుఁ గలుగఁబోదు. కాని, నీవీ బాలకునిఁ బెంచుకొనుట మాత్రము మిక్కిలి యగౌరవము,నింద్యమునగు కార్యమని, మరల మరల నీమనస్సును హెచ్చరించుచున్నాను. ఇందువలన రాజస్థానమున నొక మహావిప్లవము సంఘటింపఁగలదని యెఱుంగుము. రక్తవాహినులెల్లయెడలఁ ప్రవహింపఁ గలవు. రాఁబోవు నీపరిశయము నెట్లుసమర్థించు కొందువో దానిం జూచుకొనుము. యశోవంతమగు నీమహారాష్ట్రము కేవలము నీయున్మత్తతచేతనో కాక భావసంచ

లనముచేతనో యొక భిక్షుకునికరములందు, ప్రపంచజ్ఞానములేని యొకభిక్షుక బాలుని కరములందు పడిపోవుచుండుటను చూచి సహించుట క్షాత్రరాజస్థానము పౌరుషహీనమైనదని తలంపకుము. రసపుత్ర సామ్రాట్టున కింకను పౌరుషదుర్భిక్షము కలుగు దుష్కాలము ప్రాప్తింపలేదు. విజ్ఞానివైమనఁదలంచిన వాఁడవైనయెడల, మేవాడ మహామంత్రిశేఖరుఁడగు భగవాన్‌సింహునకు సుగుణాగరిష్ఠుఁడగు ప్రభాకరసింహుఁడను కుమారుఁడు గలఁడు. రత్నసింహుని మరణానంతరమున మేవాడరాజ్యము నయితే మరాజకమై యున్నది. మరణించిన మహారాణా యమరసింహుని పత్నియగు మీరాబాయియు నాబాలకునిఁ బెంపకము చేసికొనుట కంగీకరించియున్నది. నీవు నయితే మాబాలకునే పెంపకము చేసికొనిన యెడల, మేవాడ యోధపుర రాజ్యములు రెంటును నేకపరిపాలనమున చక్కఁగా పొందుపొసఁగి మనఁగలవు. ఇది మా మేవాడరాజకీయవేత్తల సంకల్పము. మామహామంత్రి యగు భగవాన్‌సింహుఁడు నీకడ కీనశ్రీ మానమునుఁ గొంపోయి నీయభిప్రాయము నెఱిఁగిరమ్మని పంపుటచేత వచ్చితిని. పైన నీ యిష్టము. నాసందేశమునకు సరియగు ప్రత్యుత్తరమే దేని యిచ్చితివా? దానిని మామంత్రికి సక్రమముగ నెఱిఁగించెదను. కాక, నీవిప్పటివలెనే యున్మత్త పైత్య ప్రలాపముల నాడుచుంటివా? వానిని నయితే మట్లే యెఱిఁగించెదను.

మీరును, మీరును, తుద కేమగుదురో యీశ్వరుఁడె యెఱుంగును. నేనిందు కేవలము నిమిత్తమాత్రుఁడను, బ్రాహ్మణుఁడను, వార్తాహారిని అనిమాత్రమె యెఱుఁగుము. అందులకై నీయింటికి వచ్చిన నన్ను నీవు నిర్నిమిత్తముగ నిందించుట అవివేకమును, అప్రస్తుతమును, అవిచార్యమును, మీఁదు మిక్కిలి యపాయకరముఁ గూడనై యున్నది. నాపలుకులు వ్యర్థములని తలంపకుము. ఇందలి యర్థమును దూరదృష్టిఁగలవాఁడవై యాలోచింపుము." అని పలికెను.

రుద్రశర్మ తన యుపన్యాసము నారంభించి నప్పటి కన్న నాతఁడు దానిని పూర్తిచేయువఱకును బలికినపలుకుల నన్నిటి నాలకించుసరికి, అకతోసింహుని హృదయక్షేత్రమున సముద్భవించిన యాగ్రహాగ్ని మిన్నంటెను. మధురనావేశ మూఢత్వమున, నాతఁడు యుక్తాయుక్త విచారదూరుఁడై మహాగ్రహమున నొడలెఱుంగని యావేశమున నువ్వెత్తు లేచి "దురాత్ముఁడా! ఏమంటివి? నామందిరమునకు వచ్చి నన్నే దూషింపఁ దొరఁకొంటివిగా? బ్రాహ్మణుఁడవని యింతసేపును నిన్ను కనికరించి యూరకొంటిని గాక? ఇఁక నిన్ను సైరింపను. నీతల ద్రెగెదను." అని పలికి రుద్రశర్మ కేశములం బట్టుకొనియెను.

అకతోసింహుఁడిట్లు భీషణముగ వేయుకేకల విశ్రాంత చిత్తమున నెప్పుడెట్లు పరిణమించునో యని యూర్థ్వ మంది

రమున నుపవిష్టులైయున్న విమలానందునను, వైద్యునకును, విస్పష్టముగ వినఁబడియెను. వారిఱువురును, ప్రమాదము ప్రమాదమని కేకలువేయుచు, రాజుండిన గదిలోనికిఁ బరువెత్తిరి. విమలానందుఁడును, వైద్యుఁడును, ఆమందిరముం బ్రవేశించునప్పటికే స్థితిగతులు మిగుల భయంకరములైయుండెను. సదాశివుఁడు "దాదా! దాదా!" యని యాక్రోశించుచు, అజితసింహునకును, రుద్రశర్మకును, సమ్ముఖమున నిలువఁబడియున్నాఁడు. రుద్రశర్మ అజితసింహుని చేతనున్న తనవిస్ఫారితకేశపాశమును విడిపించుకొనియున్నాఁడు. ఆతనికరమున తళతళ మెఱయు నొక కరవాలము ప్రదీపించుచుండెను. అది రుద్రభట్టు తన ప్రాణరక్షణమునకై నెంతోఁగా నిచ్చుకొనిన తీక్ష్ణఖడ్గమైయుండునని విమలానందుఁడు గ్రహించెను.

మొదటినుండియు విమలానందుఁడు శాంతజీవనుఁడు. ఆతనికిట్టి భయంకరదృశ్యములు మిగుల భయావహాకరములు. ఆతఁడు రుద్రశర్మకరమునందలి కాలపాశమువంటి కరవాలముంగాంచి మిగుల భీతుఁడైపోయెను. విమలానందుఁడు గడగడవణఁకుచు నటునిటు పరువులిడుచు "సేవకులారా! రండు రండు. మహాప్రమాదము జఱుగుచున్నది. మనరాజేంద్రుని నీబ్రాహ్మణుఁడగు రుద్రశర్మ చంపుచున్నాఁడు." అని కేకలు వేయసాగెను. వైద్యుఁడు మహాభయ సంకులచిత్తుఁడై యొకమూలనొదిగి నిలువఁబడియెను.

అజితసింహునిదగ్గఱ నాసమయమున కరవాలముండి యుండలేదు. అందువలన నతిసాహసమున రుద్రశర్మ తనకర వాలమును పైకెత్తి యొక్కవ్రేటుగ నాతనిశిరస్సును నఱుకఁ బోయెను. సదాశివుఁడేమ్చుచు నటుమ నిలువఁబడియున్నాఁడు. ఇఁకనేమున్నది. క్షణములో యోధపురాధిపతి శరీరము శిరస్సునుండి వేఱైపోవనున్నది.

ఇంతలో......మహాద్భుతము!!—రుద్రశర్మ తనకర వాలముతోపాటు తానప్పుడుచేయఁదలంచుకొనిన మహోద్య మమునుమాని, యజితసింహునిసేవకులు వచ్చులోపలకతూర్యాంతరములను నిర్గమించి యామందిరమునుండి తప్పించుకొని యావలఁబడి బయటనున్నతనయశ్వము నారోహించి పలాయితుఁడైపోయెను.

ఏమిజరిగినది?

చండికాస్వరూపిణియగు నొకభీషణస్త్రీమూర్తి రుద్రశర్మ రాజుపైకెత్తిన కరవాలమును వెనుకనుండి లాగివేసెను. సేవకులు రాకమున్నే పలాయనమగుట యుక్తమని తలంచి రుద్రశర్మ పారిపోయెను.

ఆమెయెవ్వతె?

ఉన్మాదినియగు పద్మిని.

పద్మిని యామహాపదనుండి రాజును తప్పించుటనిజమే. కాని, యాసంకులకలహమున రుద్రశర్మకత్తివలన సదాశివుని

భుజభాగము గాయమై రక్తప్రవాహము లగుచుండుటను మా త్రమవరోధపఱుపఁ జాలకపోయెను.

ప్రాణహత్యమాని ప్రమాదముతో సరిపోయినది!

తొమ్మిదవ ప్రకరణము

ఆకాలస్వప్నమిదియే!

పూర్ణిమా నిశీథసమయము. శుభ్రచంద్రికలు బ్రహ్మాండమునందంతటను పుచ్చపూతవలె మెఱయుచున్నవి. నిశాచరుని సంపూర్ణవిజృంభణమున నక్షత్రతతులు సహజతేజమును దొలఁగియుండెను. నీలాకాశతలమువూత్ర మనంతమై, శుభ్రమై, కాంతిమంతమైయుండెను. సుఖదాయకములగు మలయపవమానాంకురములు విశాలాంతరాళమధ్యమున సముచిత స్వేచ్ఛాసంచార మొనరించుచుండెను. నిశాసమయ ప్రచార ప్రముదితములగు పులుంగులుకొన్ని యనుక్షణ స్వేచ్ఛాసంశయులగు మానవులకన్న నత్యధికానందముతో నభోమధ్యమున గమ్యస్థానరహితమగు ప్రయాణము సల్పుచుండెను.

ఆనాఁడు శుద్ధద్వాదశి. ప్రభుశూన్యమై, కళారహితమైయున్న మేవాడ రాజసౌధోపరిభాగమున నాకాశమువంకకు దృష్టిసారించి నిశ్చలనయనములతోఁ జూచుచున్న సుందరాం

గియగు నొకబాలిక నిలువఁబడియుండెను. ఆమెవదన మా నందభావద్యోతకమై యుండలేదు. ప్రకృతిని సర్వమును సంతోషమయముగా నొనరింపఁజాలిన యాచంద్రప్రకాశమును రమణీయరజనీసమయమునుగూడ నాబాలిక నానందపఱుపఁ జాలకపోయెను.

ఆమెయెవ్వరో మాపాఠకులకు తెలుప నెఱిఁగించిరే యనంతర కథాభాగమున కరుగుట మాకు సర్వదా శ్రేయమని తలంచుచున్నాము.

ఆమె మేవాడరాణియగు మీరాబాయికి పెంపుడు కుమార్తెయగు హైమవతి. ఆనాఁడు భగవాన్‌సింహుఁడు హైమవతీ సమావేశమునకై వత్తునని వాగ్దానమొసరించియు, రాఁజాలక తానేదియో యవసరకార్యమున నరుగుచున్నట్లును మరలమూఁడుదినములలోవచ్చి కాన్పించి స్వయముగా కొన్ని విశేషాంశముల నెఱిఁగించెదననియును, కోటలోనొక కాలసర్పము తిరుగుచున్నదనియును, అదిసమయమరసి కాటువేయఁదలంచినదనియును, జాగరూకతగ నుండవలయుననియును నొకలేఖ నామెకడకంపుట మాపాఠకు లెఱిఁగియే యున్నారు.

అట్లాతఁడు లేఖవ్రాసినదినము బహుళద్వాదశి. నేఁడు శుద్ధద్వాదశి. ఇప్పటికి పదునైదుదినములు గడచిపోయినవి. ఆతఁడుత్తరమునవ్రాసినదే నిజమైనచో తప్పకనమావాస్యనాఁటికైనను వచ్చియుండవలసినది. అట్లును జరుగలేదు. పదునైదు

దినములనుండియు ప్రభాకరసింహుని వృత్తాంతము రవంతైన నామెకుఁ దెలియుటలేదు. ఒకటిరెండుసారులామె ప్రభాకరునివృత్తాంతము నెఱుఁగుటకై యొకదాసిని మహామంత్రి యంతఃపురమునకుఁ బంపెను. కాని, యాప్రయత్నమును విఫలమయ్యెను. ఆతఁడెక్కడికిఁబోయెనో వారు నయితమెవ్వరు నెఱుంగరు.

ప్రభాకరునివార్త నెఱుంగిక హైమవతి మిగులవిషాదాక్రాంతచిత్తయయ్యెను. శుద్ధద్వాదశినాఁటిరాత్రి యామె పరుండెను. కాని, నిద్దురపట్టలేదు. ఆమె స్వీయశయనప్రదేశమును శూన్యముగావించి సౌధోపరిభాగమునకువచ్చి చంద్రమండలమును, నక్షత్రసముదాయమునుఁ జూచుచు నిలువఁబడెను.

"నాఁటికిని, నేఁటికిని సరిగా పదునైదుదినములైనది. మూఁడుదినములలో వచ్చెదనని లేఖవ్రాసినవాఁడు మరలనే వార్తయుబంపకుండుటకు హేతువేమి? ఏదేనియపాయము నకు లోనైయుండఁడుగదా! అపాయమైనచో నదియెట్టియపాయము. ఆతఁడుత్తరమున వ్రాసిన కాలసర్పమనుమాటకర్థమేమి? అదినిజముగ కాలసర్పమై యుండునా? కాలసర్పమునననుకరించు దురాత్ముఁడై యుండునా? ఇంతకును నన్నిట్టిసందిగ్ధవిషాదావస్థయందు ముంచి పోవుట దుర్భరమైయున్నది. తల్లిదండ్రులకైన నెఱుఁగరానిభంగి యుండెగనో, ఏకపు

తుల్యుఁడై సమస్తకలాకౌశలమునకు నాధారమైయున్న ప్రభాకరుని పోఁబడికి వీరింత ధైర్యము గలుగుట కేమి హేతువో! వారికా తఁడున్నస్థలము తెలిసియే నాకుఁ దెలుపకుండ మన్యపఱచు చున్నారో !

అని తలంచుచు హేమవతి గగనము నుపలక్షించుచుండెను.

ఇంతలో మందిరాంతర్భాగమునదగ్గిన దప్పుడును, యెవ్వరో మెల్లఁగ నడచుచు సౌధోపరిభాగమున కెక్కివచ్చినధ్వని యువినవచ్చెను. ఆ రెండుధ్వనులును హేమవతికిఁ సుపరిచితములే.

ఆవచ్చువ్యక్తి హేమవతింబెంచి పెద్దదానిం జేసిన మహారాణియగు వృద్ధమీరాబాయి.

మీరాబాయి హేమవతియెట్టయెదుటకువచ్చి,

“బిడ్డా ! ఇంకను నిద్రింపలేదా ?” అనియడిగెను.

హేమ—లేదమ్మా.

మీరా—ఏమి? ఇప్పుడు చాలరాత్రి యైనదిగదా ?

హేమ—ఎంతరాత్రి యైనదమ్మా యిప్పుడు?

మీరా—బిడ్డా ! చంద్రమండల మెంతక్రిందికి దిగి పోయినదో చూడుము. రెండుగంటలు కాలేదా ?

హేమ—అబ్బా ! రెండుగంటలేయైనదా ! ఇప్పటివరకు నాకంతసేపైనఁ గూర్కు పట్టలేదమ్మా?

మీరా—బిడ్డా ! నీవదేపనిగ వచ్చినవాండ్రపై బెంగపెట్టుకొని నిద్రాహారములుకూడ మానివేసి యనారోగ్య

ము నిక్షేపమువంటి శరీరమును పాడుచేసికొనుచున్నావు. నీమొగ మెంత వాడిపోయినదో చూడుము. నీకన్నులలో రక్తమే మైన యున్నదనుకొనుచున్నావా? నీచేతులు...............

మీరాబాయి, ఇంతవఱకును నింకసేపటినుండియును పరిహారీగోడవంకకు నిర్నిమీలిత దృష్టులతోఁ జూచుచుండిన హైమవతి యులికిపడి రెండడుగులు వెనుకకు వేసెను. మీరా బాయి యనసంభాషణమును నిలిపివేసి,

"బిడ్డా! అదియేమి?" అనియడిగెను.

హైమవతినోటమాట వెలువడలేదు. ఆ దేకదృష్టిని పరిహారీగోడవంకకే ప్రసరింపఁజేయుచు "అదిగో: అటుచూడుము." అనుభావము సూచించునట్లు తర్జనితోఁ జూపెను. మీరాబాయి యావంకకుఁజూడగా నొక సుదీర్ఘమగు కృష్ణసర్ప మాపరిహారీగోడయంచుననే పాకిపోవుచు శుభ్రమగు వెన్నెలలో మెఱయుచున్నది.

మీరా—అమ్మయ్యో! కృష్ణసర్పము:-

హైమవతి యామెను కేకలువేయవద్దని సంజ్ఞచేసెను. మీరాబాయి యూరకుండెను. సర్పము తిన్నగా నంచుమీద పాకుచునే క్రిందికి దిగిపోయెను.

హైమ—ఆకాలసర్ప మిదియే.

మీరా—ఏకాలకర్పము?

హైమవతి, తల్లితో పరిభాకరుఁడు తనకు వ్రాసిన

లేఖాంశముల నెఱిఁగించెను. మీరాబాయి యదియంతయును విని భీతినంది,

"బిడ్డా ! ఇట్లునీ వర్ధరాత్రిములం దొంటరిగ చరించుట మిక్కిలి యపాయకరము. రమ్ము. లోపలికిఁ బోవుదము" అనెను.

తరువాత వారిరువురు మందిరాంతర్భాగమున కరిగిరి.

పదియవ ప్రకరణము.

అంధకారమండలి కృష్ణచ్ఛాయ.

హైమవతి మాతృశయన మందిరముదనుక వెంటనరిగి యామె శయనించిన పిదప స్వశయ్యాగారమునకు వచ్చి పరుండెను. పరుండెనను మాటయేకాని, యామెకు సరియైన నిద్దుర పట్టలేదు. రవంత కన్ను మూతపడెనా, కాలసర్పము సిద్ధము. కోటలోని ఘంటాయంత్రి మప్పుడు నాలుఁగు గంటలు కొట్టెను. హైమవతి కన్నులుదెరచిచూడ గా ద్వాదశీచంద్రబింబ మస్తంగత మయ్యెను. మెల్లమెల్లగా నంధకారము దిశాతలములందు వ్యాపించుచున్నది. ఆసన్న ప్రభాతశీతల వాతపోతములు హాయిగా వీచుచున్నవి. ఇంక విశేషముగ మేల్కనినచో నారోగ్యభంగమగునని తలంచి, యామె బలవంతముగ కన్నులు మూసెను.

తరవాత పదినిమిషములు శాంతముగ గడచెను. తరవాత నృత్యగానములు మాని యేదియో చప్పుడగుట విని హైమవతి యులికిపడి లేచి శయ్యామధ్యమునఁ గూరుచుండెను.

ఆనాఁడు హైమవతి పండుకొనిన స్థలము ఉద్యానవన మధ్యమునందలి క్రీడామందిరము. మన్మథ పరిమళవృక్షములతాసౌందర్యములు వ్యాపించి యున్నవి. దానినుండి వికసించు పుష్పసౌరభము సమున్నతము ఘ్రాణవేద్యమగుచుండెను. అద్భుతమనోహరమగు నందు సాంద్రమగు నంధకారము ప్రారంభమై యుండెను.

హైమవతి చెవులకు వినఁబడిన ధ్వనియే మై యుండెనని సరసిజదళములఁ దిలకించెను. అదియేమి? అసంపంగి పొద సమీపమున నున్నదదియేమి?

అంధకారము నందలి కృష్ణచ్ఛాయ.

సన్యాసి మునిమనోరంజకమున నావిర్భవించియు శిలవంటి స్థిరశ్యామమైనట్టి బొమ్మలలోఁ చిత్రింపబడు నట్టి విగ్రహముం బోలిన యోగాసనాసీనస్థ విగ్రహము కదా యాకృతి నిలువఁబడియుండెను.

అన్వేషణాకారముఁ దిలకించి యామె చకితయయ్యెను. మాటలాడుట సమీపము కోరుచున్నది. అది మానవ విగ్రహమా? రాక్షసమా? భూతమా? యనుచు దేహము

బాధింపసాగెను. ప్రక్కను మంచముదేయని కొంతస్వరముతోడ ధైర్యముఁ దెచ్చుకొని,

“ఎవరువారు?” అనిపలికెను.

ఆవిగ్రహము స్వల్పముగ సంచలించెను. హేమవతికిం గొంత ధైర్యము గలిగెను. మరల “ఎవరువారు?” అని పలికెను.

ఆవ్యక్తి మాటాడవలదని హస్తసంజ్ఞచే సూచించి, దాని సమీపమునకు వచ్చెను. హేమవతి కొంత ధైర్యముం దెచ్చుకొని శయ్యాతలమునుండి లేచి నిలువఁబడి మెల్లనిస్వరమున “మీరెవ్వరు?” అని యడిగెను.

కృష్ణచ్ఛాయాసహితమగు నావ్యక్తి మఱికొంత సమీపమునకువచ్చి,

“అల్లరిచేయవద్దు; నేను తపోవనమునుండి వచ్చుచున్నాను. పరివ్రాజకసింహులు పంపఁగా వచ్చితిని.” అని పలికెను.

హేమవతి యధైర్యము సమసిపోయెను. పరివ్రాజకసింహ నామాక్షరములామె శ్రవణపుటంబుల కాశాప్రకాశముం బోయుచుండెను. ఆక్షేమవార్త విననామె యువ్విళులూరుచుండెను. హేమవతి యాతనితో ముందునకువచ్చి,

“పరివ్రాజకసింహులెక్కడనున్నారు. క్షేమమేనా?” అని యడిగెను.

శిల్ప— తపోవనమునందున్నారు. నన్ను వేగముగ దీసికొనిరమ్మని పంపించినారు; నావల నీకొఱకై సవారీయు

కటి సిద్ధముగా నున్నది. రమ్ము. ఆలసింపఁగూడదు. ఇతరులకీ సంగతి తెలియఁగూడదు.

హైమవతి విషమావస్థలోఁ బడిపోయెను. ఆమె గాభిల్లుని యభిప్రాయము తెలియలేదు. ఆతని వెంబడించుటయా? మానుటా? యనుయోచనాసముద్రమున నిమగ్నయైపోయెను. భిల్లునకామె యూహ బోధపడియెను. ఆమె హృదయ సందేహముం దీర్పఁదలఁచి యాతఁడొక యంగుళీయముం దీసి చూపుచు "మీకు సందేహముగ నున్న యెడల దీనిం జూడుఁడు. ఇది ప్రభాకరసింహుని యంగుళీయమే కద!" అనియడిగెను.

హైమవతి దానిందీసికొని చూచెను. అదియామెకు చిరపరిచితమైనదియే. స్వల్పములగు నక్షత్రకాంతులలో నయితమామె యాయంగుళీకమును గుర్తించెను.

భిల్లుఁడు తొందఱపడు చు.

"ఇంక నాలస్యము చేసినందువలన లాభములేదు. ప్రయాణమై కదలిరమ్ము." అని తొందఱపెట్టుచుండెను.

తన్ను రమ్మని కబురుపంపుటకు ప్రభాకరున కేమియవసరమో, తానరుగకున్న వచ్చునపాయమేమో, ప్రభాకరుఁడింకను గృహాభిముఖుఁడుగాఁ దలంపక తన్ను నయితమచ్చటకు పిలిపించుకొనిన నేమిలాభమో యెఱుంగక హైమవతి కర్తవ్యవిమూఢయైపోయెను. ఆమె యాలోచనముం గనిపెట్టి భిల్లుఁడాతురస్వరమున,

"ఓ మ్మా! ఆలసించుటకిది సమయముకాదు. నీవిప్పు డురాఁజాలవేని, ప్రభాకరునిప్రాణములు నిలువవు. నీవు నన్ను సందేహించుచు జాగుచేసినచో సర్వనాశనమగును. పిదప చింతిల్లెదవు." అనిపలికెను.

హైమ—అయ్యా! నేనువచ్చెదను. కాని మాప్రభాకరునియాపదయెట్టిదియో, నారాకవలన నదియెట్లు శాంతించునో కొంచెమైన నెఱుంగక రావలయుననిన భీతిగల్గుచున్నది. స్త్రీస్వభావముగదా?

ఆమాటకుభిల్లుఁడు మిగుల చిరాకుపడుచు,

"ఇదిగో! నేనొక్కమాట చెప్పుచున్నాను. గ్రహింపుము. తపోవనమున నిప్పుడు జఱుగువిషయములు మిగుల నపాయకరములైయున్నవి. తొలుత నీవుబయలుదేరుదువేని మార్గమున నెఱిఁగింతును. స్త్రీస్వభావమును గణించుచు నిందే యున్న నీయిష్టము. నాకుమాత్రము జాగుచేయుటకు వేళ లేదు. నేనరుగుచున్నాను." అనిపలికెను.

హైమవతి కేమిచేయుటకునుఁ దోఁపదయ్యెను. ప్రభాకరుఁడు "ఈలోపల నీవెవ్వరిని విశ్వసింపవలదు." అనివ్రాసిన జాబులోని వాక్యములు స్మృతికివచ్చెను. ఈభిల్లునిన మ్ముటా? నమ్మకుండుటా? యనునాలోచనము గల్గెను. కొంతవడి చింతిల్లినపిదప నామె భిల్లుననుసరించి బయలుదేరుటకే స్థిరపఱచుకొనియెను. భిల్లునివాక్యములు ద్రోహభూయిష్ఠ

ములైనచో తనకపాయమగును. సత్యములైన తా నరుగకున్నచో పరిభాకరున కపాయమగును. కావున తనయపాయము నులెక్కింపక పరిభాకరుని క్షేమముఁదలంచి యామె సర్వమునకును సర్వేశ్వరుఁడే కలఁడని తలఁచి మారుమాటాడక బయలుదేరెను.

హైమవతి బయలుదేరునప్పుడొక తీతువుకూయుచు రెపరెప నెగిరిపోయెను. ఆమెగుండెలు ఝల్లుమనెను. "ఈ లోపల నీవెవ్వతెని విశ్వసింపవలదు." అను పరిభాకరునివాక్యము లామెహృదయమున ఘంటలవలె మ్రోగుచుండెను.

హైమవతి పోకడ నావేఁగుజామున నొకభిల్లుఁడును పరికృతియు దప్ప నెవ్వరు నెఱుంగరు. ముందేమి జరుగునో.

ద్వితీయభాగము.

సంపూర్ణము.





తపోవనము

(వనదుర్గము తరువాయికథ.)

తృతీయభాగము.

మొదటి ప్రకరణము.

"నీ ఋణము తీర్చుటెట్లు?"

మాపాఠకులు వనదుర్గమును దర్శించి బహుదినములైనది. కావున మరియొకసారి యచ్చటివిశేషములను విచారింపవలసియున్నది.

నాఁడు ఉన్మాదినియగు పద్మిని వనదుర్గమునకువచ్చి, యజితసింహునితో నిష్ఠురభాషణము లాడుటయు, భగవతియామెకు మనశ్శాంతి గల్గుటకై విశ్రాంతిభవనమునకుఁ గొనిపోయి పరుండఁబెట్టుటయు నెఱింగియున్నారు. తరువాత నామె యోధపురమున కెట్లువచ్చెను? ఎందులకువచ్చెను?

కల్యాణీ మరణానంతరమున నొకనాఁటినిశీథమున, విమలానామాంతరమునందున్న పద్మిని హతాశుఁడై యున్న యజితసింహున కాత్మప్రబోధమునుఁ గల్గించుటకును, ఆమె

స్మృతివార్త నెఱిఁగించుటకును, ఢిల్లీనగరమునకువచ్చి యజితసింహునితో సంభాషించి యుండెను. ‡

తరువాత నామె కల్యాణీమరణమువలనఁ గల్గిన మహా ద్విషాదమున నున్మత్తయైపోయెను. అట్టి యున్మత్తావస్థ యందే యామె మరల వనదుర్గమునకువచ్చి యజితసింహుని నింగించినది.

కాని యామె తపోవనమున చక్కనివిశ్రాంతి గైకొనిన పిదప కొంతయున్మత్తతశాంతి నందెను. తరువాత నొకభిల్లాంగన వివిధౌషధులచే నామె మస్తిష్కమునందలి పైత్యోద్రేకమును శాంతింపఁజేసెను. అప్పటినుండియు పద్మిని యున్మత్తతస్థితి చాలవఱకు కణఁగిపోయెను.

ఉన్మత్తతప్రశాంతిసందినపిదప భగవతి యజితసింహుని నామెదూషించినవైఖరియంతయు వివరించిచెప్పెను. పద్మిని సువ్యక్తస్థితియందుండినందున తానవ్యక్తావస్థయం దుండినప్పుడొనరించిన యాకార్యమునకు మిగుల విచారపడెను. అప్పుడామె భగవతింజూచి

“బిడ్డా! నేను మిగుల నజ్ఞానకార్య మొనరించితిని. అజితసింహుని నేను చాలదినములనుండియు నెఱుఁగుదును. అతఁడుమిగుల ప్రశాంతచిత్తుఁడు. సాధుమతి. నేను నాతనియెడల మిక్కిలి యనాగరిక ప్రవర్తన మొనర్చియుందును. పాప మాతఁడిందుల కెంతగాఁ బరితప్తహృదయుఁడై పోయెనో

‡ వనదుర్గము ౬ ప్రకరణము

కదా ! కల్యాణి మరణించినప్పటినుండియు నాకునుమిగుల విషాదావస్థయందున్నాఁడు. అట్టివానిని నేను మరల నిష్ఠుర వాక్యములచే నొప్పించియుందును. అతనితో మరల నొక్కమాఱు సంభాషించి సమాశ్వాసించినఁగాని నామనస్సు శాంతినందదు. అందులకై నేనొక్కమాఱు యోధపురమున కరిగి వచ్చెదను.

అనిపలికి యామె యోధపురమునకు వచ్చునప్పటికి రుద్రశర్మతో కలహముగల్గి యింకొక్క లిప్తమాత్ర మాలస్యమైన నో నజితసింహుని మస్తకము తునాతునకలగుటకు సిద్ధముగనుండెను. పద్మిని సకాలమునకువచ్చి యజితసింహుని రక్షించెను. కాని, యాదుర్దినమునందలి పీడయంతయు పాపము మాయకుఁడును, బాలకుఁడును నగు సదాశివునిపైఁ గొట్టుకొనిపోయినది. అనవసరముగ రాజుపై భక్తిపెంపున నడ్డము వచ్చిన యాబాలకుని కనిష్ఠము ఖండితమయ్యెను. ఆప్రమాదకార్యమును కాంచిఱును మిగుల విచారమునందిరి. పద్మిని తోఁగాలునఁ దనచేలాంచలమును చింపి చేతికి కట్టుగట్టెను. రాజభటులువచ్చి రుద్రశర్మకొఱకై కనుదూరము వెంబడించిరి గాని నిష్ఫలమయ్యెను.

* * *

కట్టుకట్టినను చాలసేపటివఱకును వేలినుండి రక్తము స్రవించుచునేయుండెను. తనప్రాణసమానముగఁ బెంచుకొనుచుండిన సదాశివునకుఁ గల్గినపాటునకై యజితసింహుఁడు మిగుల మథింపఁదొడఁగెను. ఆదినమునఁగల్గినయవాంతరము

లకిన్నిటికిని వైద్యుఁడిచ్చిన మధురసమే కారణమని విమలా నందుఁడాతనిఁ దనహృదయమునందే నిగుడదూషించెను. వైద్యుఁడునుఁ దనచిత్తముననే మిక్కిలి నొచ్చుకొనుచు రాజు నకీసంగతి తెలిసినట్లయిన నేమనునో యనియును, విమలానం దునకు నయుకేమీసంగతి తెలుపకున్న నేభయమును లేకుం డును గదాయనియును, నిజము వెల్లడిచేసికొని ప్రాణముల మీఁదికిఁ దెచ్చుకొంటిని గదాయనియును లోలోనఁ దలపో యుచు భీతి నందుచుండెను.

రాజునాజ్ఞవలన నొకవర్ణిణవైద్యుఁ డచ్చటికివచ్చి రక్త స్రావము నిలిచిపోవుటకును, గాయమైన చోట కొ్రత్తకండ పట్టుటకును మందువేసి కట్టుగట్టి వెడలిపోయెను.

పద్మిని యింకను నున్మాదినియే యైయుండెనని యా తపసిహులుఁ డపోహమందెను. కాని, యామెలక్షణములఁ బరిశీం చిన కొలఁదియు నాతనియభిప్రాయము మారిపోయెను. అజి తసింహుఁడు విషాదవదనుఁడై సదాశివుని సమీపమునఁ గూ రుచుండెను. సదాశివున కప్పుడు విశేషజ్వరము వచ్చియుం డెను. దేహముపైన జొన్నగింజ వేసినచో పేలగింజయగుచుం డెను. అజితసింహుఁ డాబాలుని చేయిపట్టుకొని చూచుచు గ్రుడ్లనీరు గ్రుక్కుకొనుచుండెను. ఏగడియలోన జ్యోతి షుక్కుఁడు సదాశివునకు జ్యోస్యముచెప్పెనో, ఏగడియలో నజిత సింహుఁడా బాలునిఁ జూచియుండెనో ఆగడియ చాల పవిత్ర మైనది.

ఒక్కొక్కప్పుడు సాధారణముగ మన మొక వ్యక్తిని జూచుటతటస్థించునేని యావ్యక్తియం దపూర్వస్నేహభావము గలుగును. వేఱొక వ్యక్తిం జూచుట తటస్థించునేని, యపూర్వవైరభావము గలుగును. ఇందులకు పూర్వజన్మముసంగతి స్నేహవైరముల మాహాత్మ్యమో కాక, సమావేశమైన వేళావిశేషమో నిర్ణయింపఁ జాలము. సదాశివునకును, అజితసింహునకును, అట్టిపూర్వసంబంధ విశేషమేమైనఁ గలదో కాక, యప్పటి వేళావిశేషమో యేదియో యొక్కటి హేతువై యుండెను. కన్న ప్రేమకన్న పెంచిన ప్రేమ యధికమని పెద్దలు చెప్పుదురు. అట్టి పెంపుడుప్రేమ వారిరువురి నడుమునున్న స్నేహసూత్రమును బలవంతముగ బంధించెను. ఆతని ప్రాణముల కేవిధమగు నపాయమునుఁ గలుగకుండఁ జేయుమని యజితసింహుఁ డెప్పుడు భగవంతునిఁ బ్రార్థించుచుండెను.

అజితసింహుఁ డిట్టి స్థితియందచ్చట నాసీనుఁడై యుండఁగా నాతనికడకు పద్మిని వచ్చెను. ప్రాణాపాయసమయమునఁ దన్ను రక్షించిన దేవుడైనను, పూర్వవిషయస్మృతిచే నజితసింహుఁ డామెయందింకను నున్మాదశంకంబూనియే యుండెను. పద్మినిం జూచి యాతఁడు వెఱగుపాటుతో నిలువఁబడియెను. రాజు తన్నుఁ గాంచి వెఱగుపడియెనని పద్మిని గ్రహించెను. ఆమె తానిదివఱలో తపోవనమునఁ గావించిన సర్వవిషయములకును నిప్పుడు పశ్చాత్తాపపడి తలవంచుకొనియెను. గర్హించిన దానికామె యేమిచేయఁగలదు.

గతవిషయములను కూడ దీసికొనఁజాలదుగదా ?

ఆమె మెల్లగా శయ్యాసమీపమునకు వచ్చి బాలునిఁ దసచేతితోఁ దాకి చూచి—

"శరీరము మిక్కిలి వేడిగానున్నది. ఔషధమేమైన మంచిది యిప్పించితిరా ?" అని యడిగెను.

రాజు విమర్శకదృష్టితో నామె మాటల నాలకించెను. తానిదివఱలో దురభిప్రాయపడిన చందమేమియుఁ గాన్పింపలేదు. ఆమెవదనము వికారభావమేదియును లేక నిష్కళంకమై యుండెను. వాక్యములందున్మాదలక్షణములు తోఁచుటలేదు. అతిసింహాలుని మనస్సు కొంచెము స్థిమితపడియెను.

అతఁడామె నొక యాసనమునఁ గూరుచుండుమని పలికి విచారసూచకమగు కంఠస్వరముతో—

"విశేషముగ జ్వరమువచ్చినది. ఔషధసేవ జఱుగుచునే యున్నది. ఈదినమున నింకను వ్రణవైద్యుఁడు వచ్చి కట్టువిప్పి మఱలఁ గట్టలేదు. అతఁడును వచ్చువేళయైనది." అనిపలికెను.

పద్మ—ఇదివఱకే విచారములతోఁ గుందియున్న మీహృదయమునకీ బాలుని విషయమొక క్రొత్త విచారము దెచ్చిపెట్టినది.

అతి—నాజీవనమే విచారమయము; విచారమే నేను నేనే విచారమై పెరుగుచున్నాము. ఇందుల కెవ్వతె నేమనఁ

గలను ? నాదురాశాపూరితమే నన్నిప్పు డీ స్థితికిఁ దెచ్చుటకుఁ గారణమైనది. నేనిప్పుడు సాటిరాజులలోఁ దలయెత్త లేను. బంధువులకు నిర్భయముగ మొగముఁ జూపలేను. మీవంటిహితచింతకులతో ధైర్యముగ భాషింపలేను. తుదకు నాస్థితియిట్లు పరిణమించినది.

పద్మి—గతమును దలంచుకొని యీవిధముగా మీ రెన్నినాళ్లు విచారపడిన నేమిలాభము ? అంతయుఁ బరమేశ్వర చిద్విలాసము ! ఒకరినన్న లాభమేమి ? ఈశ్వరేచ్ఛ యెట్లో యట్లు జరిగితీరును. దానినంతను మరచిపోయి, మీరిప్పుడు భావికర్తవ్యము నాలోచింపవలసియున్నది. ఇప్పుడు మీ పైనున్న కార్యభారము విశేషమై యున్నది. అదిగాక ; మీరు తపోవనమునందలి దేవీసాన్నిధ్యమున ఘోరప్రమాణ మొనర్చియుంటిరి; ఆప్రమాణప్రాబల్యమే వనదుర్గమునందలి ప్రతిప్రాణియందును చైతన్యమును గలిగించినది. భగవతిసాయితము మీసహాయమునందే తనయాశలు నిల్పియున్నది.............ఇంతేకాక; నేను ముఖ్యముగ మీతోఁ గొన్నివిషయములను సంభాషింపఁదలఁచి యిచ్చటికివచ్చితిని. నన్ను ప్రాణపదముగఁ జూచుకొని తనతో సమానముగఁ బోషించిన నాకన్నతల్లియగు కల్యాణీదేవి మరణానంతరమున నాకు చిత్తచాంచల్యము గలిగి మతిచెడిపోయినది. ఆచంచల హృదయస్థితియందే నేను తపోవనము

గఁ దమతో నవ్యక్తదుష్ప్రలాపములాడి మీహృదయమును విశేషముగ నొప్పించితిని. అప్పుడు నే నున్మాదస్థితియం దుంటినని చెప్పవచ్చును. ఆస్థితియందు నేనేమిసంభాషించితినో యే మొనర్చితినో యిప్పుడు జ్ఞప్తికివచ్చుటలేదు. నేను విమలాభిధాననై కొన్నినాళ్ళు మీగృహమునందు కేవలము జ్ఞాతవాసదీక్షయందుంటిననియును, నేను వనదుర్గేశ్వరినైన భగవతి జననినగు పద్మినినిగాని మీరు భావించినట్లు విను లను కాననియు భగవతిముఖమున మీరెఱిఁగియుందురు. తపోవనమున నేనానాఁడు మిమ్ము నిష్ఠురభాషణములచే నొప్పించినపిదప నాకనయయగు భగవతి నన్ను తనరక్షణమునం దుంచుకొని యనేకశీతలోపచారములచే నాయున్మాదస్థితిని మాన్పెను. ఆసమయమునందే యొకభిల్లాంగన నామెదడు నుపట్టియున్న పైత్యోద్రేకమును తగ్గించునౌషధముల నుపయోగించి నిశ్శేషముగ నాయున్మాదమును మాన్పినది. నేను పరిపూర్ణ స్వస్థచిత్తురాలనైనపిదప భగవతి నాతో నేను తమయందెట్టి యనాగరిక ప్రవర్తనముం గావించియుంటినో యావిషయమెల్ల నెఱిఁగించెను. అప్పుడు నాహృదయమెట్టి తీవ్రవేదనమునకు లోనయ్యెనో పరమేశ్వరునకే తెలియును. నన్ను కంటికి రెప్పచందమున నింటనిడుకొని రక్షించినందులకు నేను మీయందుఁ జూపిన విశ్వాసముం దలంచుకొని చాల లజ్జించితిని. ఆహృదయపరితాపము తీర్చుకొనుటకై మీతోఁ గలసికొని సంభాషించి క్షమాపణ వేఁడుకొనినఁ గాని, యీ

హృదయారాటము శమింపదనియు ప్రకృతినిశ్చయమైనది. అందులకే వేరొక్కడికి వచ్చినది. నేనింకను వెనుకటి యున్మత్తావస్థయందే యుంటినవియు, మరల నేదియో విచా రనిరోధావాక్యోపన్యాసము నారంభింతునవియు: తలంచి, మీరు నేను నన్ను జూచినవెంటనే యుందుక వెలచితిరి. అందుచేతనే నన్నుమన్నింపుడు. నాయపరాధమును క్షమిం చనిచో మీరు సంపూర్ణముగ నాకు చిత్తస్థైర్యము కలు గదు. ఇంతేకాక; మరలనొకవేళ వెనుకటి యున్మాదోద్రే కము తిరిగి పట్టించినను దట్టింపవచ్చును."

పద్మిని వాక్యముల నాలకించి యత్యంతసంతసింపుచు విస్మ యభ్రాంతుండయ్యెను. ఒకవేళ యున్మాదస్థితియం దామె యిన్నేళ్లు గడపినదో కాని, యీసారిమాత్రము రుద్ర శర్మచే హాస్యముగానున్న యనుచితమును విలిపి సమయమునకు రక్షించుటయేగాక నాప్రాణమును, గౌరవమును, ప్రతిష్ఠను, మ ర్యాదను నిల్పిన మహోపకారిణి యయ్యెను. ఇట్టి పుణ్యా త్మురాలి ఋణము నాచేతెల్లి జన్మములెత్తి తీర్చుకొనం గలను?

అని తలంచుచు కృతజ్ఞతను సూచించు నయనము లతో నామెవంకకు జూచుచు,

"అమ్మా; ఉన్మాదినియైయున్న నీసంభాషణమును నేను వక్కాణించుకొనా? నాప్రాణమును నీవు సంరక్షిం

నుండి రక్షించిన మహోపకారముయొక్కయు ఋణమును నేను నాశరీరము నొలిచి చర్మమును నీకు సమర్పించినను దీర్చుకొనఁ గలనా? నీవు నీహృదయమున నట్టివిచారమును లేశమైన నుంచుకొనవలదు. నన్ను నీయాప్త బంధుకోటియం దొక్కనిఁగను గాదేని నీకుమారునిగనుఁ జూచుకొనుటయే నాకుఁ గావలసినది." అని పలికెను.

రెండవ ప్రకరణము.



పురదహనము.

అజితసింహుని కృతజ్ఞతాపూర్ణములగు వచనములచే, పద్మినిచాల సంతృప్త చిత్తయయ్యెను. ఆమె తనచిత్తమునఁ గల్గిన యానందమును వెల్లడింపకుండ నప్పుడే కన్నులు దెఱచిన సదాశివునిఁ జూచి,

"నాయనా! ఎట్లున్నది?"

అని యడిగెను.

సదాశివుఁ డటునిటు బొరలుచు, "దాహము-దాహము-" అని పలికెను. అజితసింహుఁ డచ్చటనుండిన యొక కలశమునందలి జలమును చిన్నపాత్రలోఁ బోసి సదాశివునకిచ్చెను. సదాశివుఁడు దానిం ద్రావి పరుండెను. అప్పు డప్పుడే బాలకుని శరీరమున స్వేదము గాన్పింపఁ

దొడఁగెను. అజితసింహుఁడు దానిని గుర్తించి—"జ్వరము జారుచున్నది కాఁబోలును." అని పలికెను.

పద్మి—ఇది చేతిమీఁది గాయపుబాధవలన వచ్చుచున్న జ్వరమేకాని, స్వతస్సిద్ధముగ వేఱు జ్వరకారణములు లేవు.

అ—ఔను; గాయము నయమైన యెడల జ్వరము తనంతటనదియే శాంతినందఁగలదు.

ఇట్లు పద్మినీ యజితసింహులు బాలుని దేహావిషయమై సంభాషించుచుండ, నింతలో బయటినుండి యొకవిపరీతమగుకోలాహలము వినఁబడియెను. అది యేమోచూతమనియని పద్మినీ యజితసింహులు బయటికిఁ బోయిరి.

వారికన్నులు మిరుమిట్లుగ్రమ్మెను. హృదయములు భ్రాంతములై పోయెను. పురమంతయును వర్ణించుటకవేద్యమగు మహాగ్నిహోత్రజ్వాలలమధ్యమున భస్మీపటలమై పోవుచుండెను. దివ్యాలంకారశోభితములై యనంతధనసముదాయము వెచ్చించికట్టఁబడిన మహోన్నతసౌధశ్రేణులు నిమిషములో చూచుచుండఁగనే కాలికూలి భస్మరాసులై పోవుచుండెను. అగ్నిస్పర్శచే పటాలునఁ బగులువేణువులు బాంబూగుండ్లధ్వనులను మఱపించుచుండెను. ఏగృహమున కాగృహమే ప్రత్యేకప్రత్యేకముగా నాహుతియగుచున్నట్లు నిమిషములో దేనికదియే యంటుకొని కాలి కూలిపోవుచుండెను.

నల్లనిధూమము చుట్టలు చుట్టలుగా నభోమండలమున కెగసి సూర్యమండలమునుఁ గూడఁ గప్పివేయుచు భూమిపై నెచ్చటఁజూచినను మేఘములు పరువెత్తుచున్నట్లు ధూమచ్ఛాయలుపారుచుండెను. వీధుల కీవలావలి ప్రక్కలయందు జనసౌకర్యమునకై చల్లఁదనముఁగొలుపు నాటఁబడిన విశాలసాంద్రశోభాసంయుతము లగుభూరుహపంక్తులు తమాశ్రయించుకొనియున్న కులాయములతోడను, ద్విజసంతతులతోడను, ఫలపుష్పపుంజములతోడను, మాడిపోయి పచ్చనిపెండ్లిపందిళ్ళవలె నున్నప్రదేశములన్నియును శుష్కశ్మశాన సమానములై పోయెను. పసిపాపలును, నడువఁజాలని జరాపీడితులగు వృద్ధులును, రోగగ్రస్తులును, బంధనములు విడిపింపఁబడని పశువులును, కుక్కుటాదులును, గృహాంతర్భాగము లందుండు గృహజంతు సంతతులగు మార్జాలములును, శునకములును, బయటఁబడు మార్గాంతరముఁగానక తీక్ష్ణమగు నామహానలకీలలయందు మలమలమాడి మృత్యుదేవతా కరాళమునం బడిపోవుచుండెను. స్వగృహరక్షణాశచే నింటి కొప్పులయందు నిలువఁబడి జలభాండములంబూని యున్న నార్పఁబ్రయత్నించియు లంకాదహనసదృశమగు నామహాప్రళయానల విజృంభణమున నగ్నిహోత్రుని గెలువనోపక హతాశులై తమస్వప్రాణములనైన రక్షించుకొనఁబూనువారును "అమ్మా! అక్కా! వదినే! నాయనా? అన్నా! సుతా! హితా" యనునిత్యాదిసంబోధనములచే దీర్ఘాక్రందనసహితముగనొండొరులంబిలుచు

కోనుచు తప్పిపోయిన తమబంధుజనులకొఱకు నాక్రందించుచువారును, అకస్మాత్తుగ విజృంభించిన యగ్నిప్రళయ హేతువుచే నింటిలోని పూరిపుల్లలైనఁ దీసికొనుటకు గడను లభియింపమి పెన్నిధులం గోల్పడియేడ్చుచు నామహాగ్నిజ్వాలలకు నమస్కారముదప్ప వేఱుప్రతిక్రియలొనర్చుటకు మార్గముఁగానని ధనికులును, ఒడళ్లుసగము సగమగ్నిస్పర్శచేఁ గాల ప్రాణాపాయస్థితియందున్న తమబాంధవులను నడుమనుంచుకొని చుట్టునుఁ గూరుచుండి యాక్రందించువారును, తమచేతికి దొఱకినంతవఱకు నిది యుపయోగవస్తువు; ఇది నిరుపయోగవస్తువు; ఇదిభారము; ఇదిలఘువు; అని విచక్షణగాని వివేచనము గానిలేకుండ కంటికిఁ గాన్పించినదానిని, చేతికందినదానిని వేవేగముగ వివిక్తస్థలాంతరములం జేర్చువారునునై యాయోధపురమంతయు నాపట్టపగంటివేళ మహావిపత్సముద్రమున మునింగి యుండెను.

పద్మినీ యజితసింహులు లాప్రళయముఁజూచి భీతచేతస్కులై పోయిరి. అజితుఁడు వెంటనే యిరువురుసేవకులను బిలిచి వారిని సదాశివునకుఁ గాపుంచి తానును అపాయకరములగు స్థలములకుఁ బరువెత్తెను. కాని యెవఁడెంతటి విశ్వప్రయత్నముం గావించినను పురరక్షణమార్గము దుర్ఘటమై తోఁచుచుండెను.

మరుక్షణమునందే గాలివిసరున నగ్నిజ్వాలలు రాజ ప్రాసాదముంగూడ చుట్టుముట్టెను. అజితునకప్పుడు దవ్య సౌధాది సంరక్షణమునకన్నను ప్రాణరక్షణమే యవశ్యకర్తవ్యముగఁ దోఁచెను. పద్మిని యేమయ్యెనో యాతనికిఁ గాన్పింపలేదు. సదాశివునిదగ్గఱకుఁ బరువెత్తుకొనివచ్చెను. తాను నియమించిన యిరువురుభటులు నచ్చటనింకను నల్లెయుండిరి. వారు స్వగృహరక్షణమున కాటంకమైయున్న రాజాజ్ఞకు మిగుల విసవికొనుచు నందులకుఁ గారణమైయున్న సదాశివుని శపింపఁదొడఁగిరి. ఇంతలో నజితుఁడచ్చటికివచ్చి వేఁగొకనిరపాయస్థలమునకుఁ జేర్పుమని వారిని శాసించెను.

మూఁడవ ప్రకరణము.

సదాశివుని యనంతరవృత్తాంతము.

ప్రచండాగ్నికీలల కాహుతియైపోయిన జోధపురము మూఁడుదినములు నిరంతరాయముగ వెలిగెను. అగ్నిదాహమున కెవ్వఱుకారకులో యెట్లీయగ్ని యుత్పత్తియయ్యెనో యెఱింగినవారెవ్వఱును లేరు. రాజప్రాసాదమునకుఁగూడ మహానలమంటుకొనియెను. రాజాధికారము లగ్నిహోత్రముపై నేమియు బని చేయలేకపోయెను. ఐనను బహుభట సమన్వితమైన దగుటచేత చాలవఱకు పరివారసహాయమున

పిఁబడియెను. కొన్ని మందిరములుదప్ప రాజప్రాసాదము కూడ చాలవఱకు కాలిపోయెను. లక్ష్మీసమన్వితమై, కళకళలాడుచుండిన యాపురరాజ మిప్పుడు ధనాభావముచే నసహాయులై దిక్కులేని జనులతోడను హాహాకారములతోడను కాలిపోవగా చల్లార్చి ప్రాతవస్తువులను వెదుకకొను జనులతోడను, పాడుగోడలతోడను, భస్మరాసులతోడను, కాలియెండిపోయి గిలగిలలాడుకొమ్మలుగలజీర్ణవృక్షముల తోడను శ్మశానప్రాయమై యుండెను.

అంతవఱకు దళతళలాడుచు పచ్చగానుండి యామహాగ్నిదాహముచె నిలువున నెండిపోయిన వీధులందలి వృక్షములవలెనే నాశనమైన సంసారములసంఖ్యకుఁ బరిమితియేలేదు. క్షణములో వింతమార్పునందిన యాపట్టణముం జూచినవారందఱకును "ఔరా! పరమేశ్వరుని చిద్విలాస మిట్టిదిగదా!" యని తోఁచుచుండెను. పెద్దలు సూత్రప్రాయముగ నిర్వచించిన త్రివిధవైరాగ్యములతో పాటుగా నిదియొకటిఁజేర్చుట యయుక్తము కాదేమో:-

మాపాఠకులిప్పుడు రాజప్రాసాదమునందలి విశేషముల నించుక గమనింపవలసియున్నది. అంతసింహాసుడెల్లు భటసహాయమున నగ్నిస్పర్శలేని ప్రదేశమునకు గాయములతో బరుండియున్న సదాశివుని, బంపినకరువాత నాకుఁడేమయ్యెనో యని విచారించుచుండె గాదగ్రిగోళమంతయు నశుఁ

గినపిమ్మట తానాజ్ఞాపించిన స్థలమునకుఁ బోయిచూచెను. కాని, యాస్థలము నిర్జనమైయుండెను. అచ్చట సదాశివుఁడు గాని, తనభటులుగాని కాన్పింపలేదు. పద్మిని యేమయ్యెనో యామెయుఁడ గాన్పింపదయ్యెను. అజితసింహుఁ డనేకస్థములు వెదికించెను. కాని, యెచ్చటను సదాశివునిజాడ గాన్పింపలేదు. అనేకులనుఁ బ్రశ్నించెను. తమగొడవయే తమకుఁ దెలియని యామహాసంరంభసమయమునందు సదాశివునిజాడ నెఱింగినవా రెవ్వరుందురు? వెదకించి వెదకించి యజితసింహుఁడు వేసారి హతాశుఁడై తుదకు స్వసౌధమునకువచ్చి శిరస్సును రెండుచేతులతోఁ బట్టుకొని విచారముతోఁ గూలఁబడెను.

“ఓజగదీశ్వరా! ఏమి నీమాయావిలాసము. ఈయగ్నిదాహమును నిర్హేతుకముగ నీవుగల్పించినది. బాలుఁడగు మాసదాశివుని మ్రింగివేయుటకా? ఆసుకుమారుఁ డేమయ్యెను! పదునారవయేటవానికి రాజ్యము వచ్చునని గదా జోస్యులువచించిరి. ఇంతలో నీకన్నులేల నాస్వప్నములు భగ్నమండిపోయినవి! చేతిక్కైన గాయమైనవానిని అర్భకుని నదృశ్యుంజేయుటలోన నీయుద్దేశ్యమేమి? నన్నింక నెన్నికష్టముల పాలుచేయఁదలంచితివి? దుఃఖాఘాతములచే నిదివఱకే గాయమైయున్న నాహృదయము నింకను క్షతము చేయుచుంటివేల? నీకిది యానందమా? దుఃఖపరిపూర్ణమైన యీసృష్టి

నీ కెట్లు సంతోషమీయఁగలదు. ఈయభాగ్య అంతరింపఁజని జీవనమున కింకెన్ని నాళ్ళకుఁ దరణమార్గముం జూపెదవు." అని తలంపసాగెను.

ఇంతలో నాతని జాగ్రత్స్వప్నమునుండి యెవ్వరో మేల్కొలిపిరి. కన్నులు తెఱచిచూడఁగా నాతఁడు విమలానందుఁడు.

విమలానందునిఁజూచి యతిసింహుఁ డొక దీర్ఘమగు నిశ్వాసమును విడచి "మిత్రమా! నాపరిస్థితియుఁ నా స్థితియుఁ జూచితివిగదా! ఇట్లున్నాము" అనిపలికెను.

విమలానందుఁడు కొంతసేపు విచారించి,

"ఏమిచేయుదము! అంతయును దైవచరిత్రము! విచారపడినందువలన సంతయు వ్యర్థమే. కాని, మనము కండఁదీసికొనఁగల్గు కార్యమొక్కటియును లేదు. ఇదివఱకు గల్గినకష్టములకు వేనికి నీవు విచారింపక వైరాగ్యవృత్తి నవలంబించితివి? ఊరక విచారించి నీవు చేయఁగలిగిన దేమున్నది. మన ప్రయత్నములన్నియును వ్యర్థములు! సర్వజ్ఞులవలె మనమూరక మంత్రికిని మంత్రికిని సూత్రము లల్లుటయేగాని ఫలితము దైవేచ్ఛ ననుసరించియే యుండును!" అనియెను.

అం—పురదహనముమాట యట్లుండనిమ్ము; అంతకన్న ఘోరవిషాదకర కార్యము జరిగిపోయినది.

విమ—అదియేమి?

అజి — పురదహనసమయమున గాయములచే శయ్యపై స్వైరిణుఁడై దొరలుచుండిన మన సదాశివుని భటంతుణముస నగ్నిస్పర్శకగులనిప్రదేశమునకుఁ బంపియుంటిని. నేను తొందఱయంతయు నణఁగినపిమ్మట వెళ్ళిచూడఁగా నచ్చట బాలుఁడుగాని భటులుగాని కాన్పింపలేదు. బహుప్రదేశములు వెదకించితిని. నిష్ఫలమైనది. ఏమియుఁదోఁపక యిప్పుడే నిరాశతోవచ్చి యిందుఁ గూరుచుంటిని. గాఢాంధకారప్రాయమై యున్న నాజీవితమున కీబాలుఁడు రవంత వెలుఁగుగానుండెను. నేఁటితో నాయాశయుఁ దీరిపోయినది. ఇఁకేమున్నది? విమలానందా! ఇప్పుడునీవు నన్నేమని యోదార్పఁగలవు?

విమ — ఇంతకన్న ఘోరవార్తయొకటి నివేదించుటకై వచ్చితిని.

అజి — ఇంతకన్న ఘోరమింకొకటి జరిగినదా? హా! పరమేశ్వరా! నాశిరముపై నెట్టిభయంకరాశనిఘాతముం గావింపనున్నావు?......విమలానందా! అదియేమి?

విమ — అగ్నిహోత్రునకు విమల నాహుతి గావించుకొన్నాఁడు!

అజితసింహుఁ డామాట విని యులికిపడెను. "ఆఁ! ఆ!! ఏమి! విమల మరణించినదా! అనియెను.

విమ — పురమంతయు నగ్నిచే దహింపఁబడుచుండఁగా, విమలసాహసముతో నగ్నిహోత్రమునఁ బ్రవేశించి వృద్ధులై

నడువఁజాలని యనాథలను, పసిబాలురను, బాలికలను, పశువులను, మొదలగు వానిని నిరపాయకరంబగు స్థలాంతరమునకుఁ జేర్చుచుండెను. ఇట్టి సాహసకార్యమునం దామె ప్రవృత్తమైయుండఁగా నొకమందిరమున నాల్గుదినముల క్రిందట ప్రసవించిన స్త్రీయొకతె బలహీనతచే తన శిశువునెత్తుకొని బయటకుఁ బోఁజాలక ఆందోళన పడుచుండగా విమల యామెంజూచి రక్షించు నుద్దేశముతో, శిశువునొడి నిఱికించుకొని రెండవచేత బాలెంతరాలిని నడిపించుచు నాగదినుండి బయటకు వచ్చుచుండెను. ఇంతలో కణ కణ కాలుచున్న పెనుదూలమొకటి విఱిగి యామె భుజముపైఁ బడియెను. నాల్గుదిశలనుండియు నగ్నిజ్వాలలు భయంకరముగా వచ్చి చుట్టుకొనియెను. బాలింతయగు నాయువతిమాత్ర మెట్లో బయటఁ బడియెను. విమల పురిటిలోని శిశువుతోఁ గూడ నగ్నిజ్వాలలలో మండిపోయెను.

అజ—హా! హా! ఎంతదారుణము! నాగర్భశోకమంతయు నిప్పుడు మండిపోవుచున్నది.

విమ—మన సదాశివుఁడు గూడ నిట్టి యొకవేళ అగ్నికాహుతి కాలేదుగద?

అజ—అతఁడు భస్మమైనయెడల వెంటనున్న భటుల మాట?

విమ—ఒకరికొకగతియు,నింకొకరి కింకొకగతియుఁగల్గునా? అందఱకు నొక్కటియే యవస్థ ప్రాప్తించినదేమో—

విమలానందుఁ డిట్లనుచుండఁగనే దూరమునుండి యొకభటుఁ డు రొజుచు నక్కడ విస్మయపరీత స్వాంతులై అజితసింహ విమలానందు లాభటునివంకఁ జూచుచుండిరి. సదాశివునకు తోడిచ్చి తాను పంపిన భటులలో వీఁడొకఁడని యజితసింహుఁడు గ్రహించెను. అణఁగిపోయిన యాతని యాశాలత మరల నొకింత తల సూపెను. అజితసింహుఁ డాతురముతో,—

"ఏమిరా? ఏమిజరిగినది? సదాశివుఁ డెక్కడ? నీవేల రొజుచు వచ్చుచున్నావు? ఇప్పుడెక్కడనుండి నీరాక? నీకు తోడుగానుండిన యారెండవభటుఁ డేఁడీ?" అని ప్రశ్నపైఁ బ్రశ్నగా నడుగసాగెను.

ఆభటుఁడు రాజునకు నమస్కరించి, కూరుచుండి, కొంతతడవు సేదఁదీర్చుకొని కంపితస్వరముతో,

"మహాప్రభూ! రక్షింపవలెను. తమ యాజ్ఞప్రకారము చిట్టిబాబుగారిని మేమూయింటికిఁ దీసికొని పోయి కాపాడుచుంటిమి. ఇంతలో పొద్దుగ్రుంకెను. పగలంతయు నెండవడచేతను, అగ్నిచేతను బడలియుండిన ప్రాణములు గావున, రవంత కునుకు మాయిద్దఱకునుఁ బట్టినది. పదినిమిషములు నిద్రించితిమో లేదో యింతలో చిట్టిబాబుగారి యాక్రందన ధ్వని భయసూచకముగా మాచెవులకు వినఁబడి యెను. అది యేమోయని తత్తరపడుచు మేమిఱువురమును

లేచి చూచితిమి. చూచునప్పటికి మనచిట్టిబాబు నొకభయంకరాకృతిగల భిల్లుఁడు భుజముపై నిడికొని ముందునడచుచుండెను. వాని వెనువెంట నట్టియాకారములే కలిగిన నలువురు భిల్లులు నడచిపోవుచుండిరి. వారి చేతులందు తళ తళ మెఱయుచున్న పెద్దపెద్ద పరశువు లుండెను. మావద్దనొక్క కరవాలమైన లేదు. మేమేమి చేయఁగలము. వారి పరశువులను, ఆకారములనుఁ జూచి గతిల్లి నిలిచిపోయితిమి. భిల్లులు మహావేగముగఁ గాలకని భుజముపై నెత్తుకొని పోవుచుండిరి. చిట్టిబాబుగారు బిగ్గఱగ నేడ్చుచు, "దాదా! దాదా!!" అని ఘోషించుచుండెను. కాని వాండ్రగు భిల్లుల హృదయముల నాతని యార్తస్వరము మెత్తఁబరుపఁ జాలక పోయెను. వాండ్రాతని చేతులను, కాళ్ళను బిగియఁగట్టుకొని, పోరుగల్లి గమూఁపియు వలయునెడ నాల్గయిదు సారులు ప్రహరించియు పురమునతిక్రమించి సన్నని యడవికాలిదారింబట్టి పరువ సాగిరి. మేమిద్దఱమును వారియునికిపట్టునైన గ్రహించు నుద్దేశముతో, వారిని రహస్యముగా వెంబడించి పోవసాగితిమి. ముండ్లలోను, గొంకలయందును, లేడిపిల్లలవలె నడచుచు నాభిల్లులు భయంకరారణ్యములను నిర్గమించి పోవుచుండిరి. మేమును వెంబడించుచునే యుంటిమి. ఇట్లు చాలదూరము నడచిన వెనుక మావెనుకనుండి మాపైబడి పంతయు గ్రహించిన వేఱొకభిల్లుఁడు హఠాత్తుగ వచ్చి, నావెంటను

డిన కెంపెవ భాగుని జనపరశుని కాహారము గావించెను. నేను వానికన్న పది 2గజముల వెనుక నడచుచున్నందున ముందు జరిగిపోయిన యాఘోరకృత్యమునంతను వీక్షించి వెనుక వాడను వెనుకనే పరువెత్తుచు ప్రాణములను దక్కించుకొని కమర్వాగ కెఱిగించుటకై జీవములతో మాత్రము వచ్చితిని స్వామీ!" అని పలికెను.

అశోకసింహ విమలానందులు భాగుడు చెప్పిన కథనంతయువినిరి. కాని, వారెఱువురకును కర్తవ్యము బోధపడలేదు. ఆభిల్లు లెవ్వరివారో, వారికి సదాశివు నెత్తుకపోయినందు వల్ల ప్రయోజనమేమో వారాబాలకు నెక్కడికిం గొనిపోయిరో, యేమియును బోధపడలేదు.

అశో—ఓరీ! భిల్లుడు మనభాగుని జంపిన స్థలమువఱకైనను, నీకు మార్గము తెలియును గాదా?

భా—చిత్తము; స్వామీ! అంతవఱకు గుర్తించగలను. కాని, ఆ పైన వారెటకేగినదియు నే నెఱుంగను. భీతిచే, వా రెటకు కేగుచున్నదియు నేను వెనుకకైనం దిరిగిచూడ సాహసింపలేకపోయితిని.

అ—పోనిమ్ము. కొందరు సాహసయుతుల భాగులను వెంటం దీసికొనిపోయి నీవా స్థలమువఱకైనను మార్గముం జూపుము. పై మార్గమును ఆభిల్లుల పల్లెలకు గాలించి, బాలుని వెదకనల్లు నేనేర్పాటులు చేసెదను.

భం.య.—భాగ్యము.

తరువాత నక్షత్రసింహుఁడు కొందఱు భటులను తోడు గానిచ్చి వానిని సదాశివు నన్వేషించుపనిపైఁ బంపెను.

నాలుగవ ప్రకరణము.

కొల్లలు.

రాజపుత్రస్థానమునందు ఆరావళీ, యను పర్వతశాఖ విఖ్యాతమై నెలయుచున్నది.[1] ఈసగము లక్షములవలె మెఱయుచుండుట కారణమున "ఆరావళి" లేక "ఆదర్శావళి" అని పేర్కొనఁబడుచున్నవి. రాజపుత్రుల పర్వతములయందమిత గౌరవభావము గలదు. ఈపర్వతములపై ననేకబలిష్ఠ దుర్గములే కాక పుణ్యక్షేత్రములును, వానియందసంఖ్యాకపవిత్రదేవాలయములును గలవు. మీరాబాయిచే నిర్మింపఁబడిన శ్రీకృష్ణాలయమును, రాజపుత్రుల కత్యంతగౌరవస్థానమగు "శ్రీఏకలింగ" యను పేరుగల శివక్షేత్రమును యీపర్వతములందేయున్నవి. ఈకొండలయందన్యులకు తెలియరాని నిగూఢములగు లోయ లనేకములు గలవు. వానియందు భిల్లులపల్లెలు వేనవేలు. ఈభిల్లులు అటవిజాతివారగు మోటుమనుష్యులు. వీరికి క్రమమైన యుద్ధశిక్ష తెలియకున్నను బల్లెములతోడను విండ్లతోడను, అంబులతోడను, గండ్రగొడ్డండ్రతోడను, వడి

సెల త్రాళ్ళతోడను శత్రునిధనము చేయఁగల చాకిచక్యము బాగుగఁగలదు. ఈజాతివారు బహిరంగసంగరమున కంత గానుపకరింపకపోయినను తమప్రదేశములం దడుగుపెట్టిన రిపులోకమును నిమిషమాత్రమున నామావశేషము గావింపఁగలరు. రెప్పపాటుకాలములో నెచ్చటనుండియో తండోపతండములుగా నరుదెంచి సమశాత్రవులపై శిలావర్షముం గురిపించి చీమలబార్లవలె మరల నందఱును దమపల్లెలలో దూరి యణఁగిపోవుదురు.

ఈభిల్లులు సూర్యచంద్రులను, అగ్నిహోత్రుని, ఆదిశక్తిని విశేషముగఁ బూజింతురు. శక్తిపూజలందు వీరుబలి యిచ్చు మహిషములకును, మేషములకు, త్రాగు సురారసమునకును బరిమితియుండదు. ఒక్కొకప్పుడు వీరు నరబలులనుఁ గూడ నిచ్చుచుందురు. ఇందువలన మహాశక్తియగు కాళికాదేవి తమభక్తివిశేషములందు ప్రీతురాలై ప్రసన్నత నంది తమకోరికలఁ దీర్చునని వారివిశ్వాసము. ఈభిల్లులు మంత్రవిద్యయందు చతురులనియు, నరణ్యమునందలి క్రూరజంతువులు సర్పములు మున్నగునవన్నియును వీరిమంత్ర తంత్రములచేఁ గట్టువడిపోయి చెప్పినట్లువినుచు తమక్రూరస్వభావములనుమాని సాధువులగునసయు, ఆనాటి మూఢజనుల విశ్వాసము! వీరికి పిశాచములు, దయ్యములు, భూతములు సహాయములుగా నుందురనికూడ ప్రజలనమ్మకము! వీనిమూ

ధార్మికమోగాలున్నను వీరమార్గము ప్రజానయము [illegible] అను టలో సందేహ మేమాత్రమును లేదు.

ప్రాతఃకాలమునందలి ప్రకృతి యొక్క నాడారావళీ పర్వతములయందతి రమణీయమై యొప్పారుచుండెను. ప్రభాకరుని కిరణములు అపరంజిద్రావకము బోయఁబడినచందమున నారావళీపర్వతములపైఁ బ్రకాశించుచుండెను. చక్కగాఁ బెరిగియున్న పచ్చికపట్టులయందు గొల్లలచే నప్పుడే విడువఁబడిన పశువులు కలతె [illegible] మేయుచుండెను. జలప్రవాహములయందు సూర్యోపాసనాపరులగు విప్రశిఖామణులు [illegible] పూరితంబులగు నంజలిపుటంబులతోఁ బ్రాగ్వీధి [illegible]ముఖులై యుదయసమయార్ఘ్యప్రదానముఁ జేయుచుండిరి. స్నానఘట్టములయందు జలావగాహనము సల్పువారును వసన [illegible] మొసర్చువారును, భుజములందు జలకలశములను ధరించి గృహాభిముఖులగువారును నై యుండిరి. [illegible] [illegible] గాలములు మొరవేసి మత్స్యసంగ్రహణము చేయుచుండిరి. [illegible] పెద్దలమాట వినని [illegible] ప్రదేశములం గౌపీనములు [illegible] తములేకుండ [illegible] లోఁబడిని [illegible] లవలె [illegible] చుండిరి. వారియుల్లాసవిలాసము [illegible] ఁదిన జలబిందుపాతము [illegible] [illegible] సుచి[illegible] బాలికలను [illegible] చూచు [illegible] [illegible] నమ్మ [illegible]

తయల్లరి చేయఁగా విసివిసిగను పరిషంచక తత్త్వ విమర్శనము చేయుచుండిరి.

ఆయుదయమునఁ ముసనారావళీపర్వాంముల కెమైనన్న యాభిల్లపల్లియందు కాళికాశిలావిగ్రహ స్థాపితమైన వేపచెట్టుకిరింద మిగుల కోలాహలము గనంబడెను. ఢిల్లులు చెవులు గింగురుమనునట్లు వాద్యములను మోగించుచుండిరి. శృంగ ధ్వానములం జేయుచుండిరి. కాళికావిగ్రహము పసుపుకుంకుమలతో పూజింపఁబడి వేపమండలచేఁ జక్కఁగా నలంకరింపఁబడి యుండెను. ఆవిగ్రహపార్శ్వభాగమునందొక పెద్దదీపము వెల్గుచుండెను. ఆదీపమునకు సమీపముననే యొక మాద్రిదిమ్మయు దానిపై కఱ్ఱఁగట్టిన నెత్తురు మఱకలును గాన్పించుచు నది బలిప్రదేశమని చూపరులకు స్పష్టముగఁ దోఁపజేయుచుండెను. గణాచారులు కొందఱు వేపనారతో పేనఁబడిన బలమైన త్రాళ్ళను చేఁబూని పసుపునలచిన యొడళ్ళతో, పెద్దకుంకుమబొట్లు గలఫాలములతో, స్నానముఁ జేయగా నింకను నీరుగారుచుండిన చేలములతో, తూగుచున్న శరీరములతో నిమీలితములైయున్న నేత్రములతో, వాద్యముల లయకనుగుణ్యమైన నృత్యవిన్యాసముతో నడుమనడుమ దుర్బలహృదయుల డరిపడునట్లు వేయుఁకుం, యను విపరీత భయంకరారావములతో తమదేహములయందు పూనిన దేవీ ప్రతాపమును గనఁబఱచుచుండిరి. వారు నడుమనడుమ శాంతికొఱకై చన్నీటస్నానములు చేయుచు నీళ్లుగారుచెం

పత్రికలను సాంబ్రాణిపొగలచే నొప్పుకొనుచు దేవి యేమేమి వచియింపుమని సమకాదేశించెనో వానినెల్ల భీషణవాక్యములచే వెల్లడించుచుండిరి. వారిసమీపమున నిలువఁబడినవారు మాత్రము సమకెచ్చటనుండియో మధురసవాసన వచ్చుచుండుటచే గుసగుస లాడుకొనుచుండిరి. కాని యాపరిమళము సాక్షాద్దేవీభక్తులగు నాగణాచార్లవద్దనుండియే వచ్చుచుండె నని పల్కఁగల సాహసమెవ్వటికిఁ గలదు ?

కేవల శిలానిర్మితయగు నాభైరవీమూర్తియెదుట వారెంతెంత భయంకరకార్యముల నొనర్చినను అవియెల్ల నిరాటంకముగ సాగివచ్చుచుండెను. సర్వజనులును యేకమతావలంబులై యుండినకతమున సదసద్వివక్షణము గావించి వారినివారించు వారందొక్కఁడునుఁ గాన్పింపరైరి. ఆఁనాఁడా స్థలమంతయు మహాసంరంభముతోడను, దేవ్యుపాసనములతోడను. నిండియుండెను. ఆయుపాసనాపరులయం దగ్రగణ్యుఁడగు లక్ష్మీభిల్లుఁడే యాభిల్లపల్లెకు ప్రభువు. ఆతనిచేతిక్రింద నాల్గువేలమంది భిల్లవీరు లెల్లప్పుడును సిద్ధముగానుందురు. లక్ష్మీభిల్లుఁ డిదివఱలో నొకమారు చిత్తోడ్ దుర్గమునందు మాపాలకులకు స్వల్పమాత్రముగఁ బరిచితుఁడై యున్నాఁడు. అతఁడు దేవీపూజాపరుఁడు. ఈతని పూజాభ్యాసమున కొకచిత్రమైనగాథ గలదు. లక్ష్మీభిల్లుని బాల్యకాలమునందే మ్మాతఁడొక హఠయోగికి శిష్యుఁడగుట సంభవించెను. శిష్యవత్సలుఁడగు నాహఠయోగి తన యవసానసమయము సందో

కదివ్యమంత్రము నుగ్రస్వల్పసయూపదేశించి ఈమంత్రమును
జపించి మంత్రసిద్ధియైనపిమ్మట మిగుల సౌందర్యవతియు నవివా
హితయు నగుకన్యం దెచ్చి దేవిక బలియిచ్చినయెడల దేవినీ
యందు ప్రసన్నమతియై సకలాభీష్టములం దీర్చునని యుపదే
శించి దేహమును చాలించియుండెను. లక్ష్మీభోగ్గని మంత్రి
జపమిుగిలినందుకే పరిపూర్తి నందియుండెను. కాని గాలియుమ్చ
టుక కన్య లభించుటకు వారపుచే విన్నిదినములు శాంతింపవల
సివచ్చెను. అట్టి సౌందర్యవతియగుకన్య యిప్పటికి లభించు
చుటచే నామెను బలియిచ్చుటకే నేటి మహాప్రయత్నము
చేయుచుండెను.

ఐదవ ప్రకరణము.

శోభా త్రయుగానల

“కటకటా! నేనెంత మందభాగ్యురాలను! క్షణికమగు
నీ కారాబంధనమునుండి యొక్క బాలుల్వాడి ప్రాణములను సం
రక్షించు కొనజాలకుండెదను? “ఈలోపల నీవెవ్వతెవని విశ్వసిం
పవలదు.” అని ప్రభాకరసింహుడు నాకిచ్చినమాటను నిరా
కరించినందుల కిప్పుడు నేనిట్టి ననుభవించుచున్నాను. ఎట్లు
సిద్ధరించుకొందును! ప్రభాకరుండు విపత్తునందున్నాడనుమాటచేతను
అతని యందుగల ప్రేమాతిశయముచేతను ప్రత్యక్షమగు మోసము

నేను విశ్వసించితిని; నాయొక్క మూఢమైన నన్ని చెప్పినను నమ్మకపోదానను గాను. ఈయురాగిరికుల మధ్యమున నిండ్లలు వినా మరియొక జాతియో కాన్పింపదు. ఈ కొండపసుప్రాంతము ములచేతను చేయుచున్న విశ్వాసప్రియత్నములచేతను చేసు వీరివిషయమున గురించి మేదియో చేయసంకల్పించిరని సం శయము కలిగియున్నది. ఓహో నేను నిక్షేపమైన దేవీపూజం గావించుచున్నట్లు తోచుచున్నది. దైవమా! వీరొకవేళ నన్ను శక్తికి బలియొసంగుదురా! బాల్యమునుండియు ననా థనైయున్నను భగవత్కృపచే మహారాజ్ఞియందు గౌరవనీయురాలనై పెంచి ఎన్నదానిని గాను; నాకన్నయె న్నరాజు చెప్పిన్న”అని గొంతెత్తి నా ఎదుట నిప్పారపోవుచుం టినిగదా! ఇక లోకనీశ్వరుల కోర్కెలేమియు సాధ్యముగాని పనిచెప్పి తీరిని క్రూరపాలు గావించెను. పరిత్యాగించిమాయు నిజోప నమున నిష్టముగానున్న భవ మిమ్ములనియు,నాలాగు మాంసశక్త ముగను నావల్ల కల్గిన బలులఁ నిట్లు కొండజేరియున్న చ్ఛిద్ర చ్చిన నిరాశ్రయుల నేలాగెడి శాపముదిగినది? ఇప్పుడు పరిత్యాగించి ధనము లేక వీరినిశిక్షించి రక్షించి యుండనుగదా! ఆభాగ్యము నాకు కలుగకయున్నది. నేనందు జేసినదేమున నే మరియొక శాలు నెవ్వనినో కొండనుండి లింప దుఁజేర్చినిలిపి. ఆకొండకవేరె పరిత్యాగించిన నియ గ నేమో యని ఎవరు మిగులఁ చూచిరి. కాని దుర్గోత్సవ కాలో

గాబాలుఁడని తెలిసినపిమ్మట నాయాశను విచ్ఛేదించుకొనవలసి వచ్చె. అతఁడెవ్వఁడో నావంటి యనాథబాలుఁడు కానోపును. పాపమాతని నీకు క్రూరులేమి గావింప నిందుఁగొని తెచ్చిరో! ఈకాళికాశక్తి కాతఁడు సయితమాహారము కానున్నవాఁడేమో!.........హా! ప్రభాకరసింహా! నావలెనే నీవును యితమిప్పు డేదురాత్ముల బంధనంబులం జిక్కువడియుంటివో నాగతిని నీవెట్లెఱుంగఁ గలవు?—కాక, నీవీనాఁటికి క్షేమముగ చిత్తోడుదుర్గమున కరిగి నేను నటు రయు నన్నెఱుంగకుండ మాయమగుటం జూచి, నీయాజ్ఞలేకుండ నీవు వ్రాసిన లేఖోపదేశములను నిరాకరించి యిట్లు వచ్చితినని యెంతనిందించితివో? జ్ఞానహీనురాలనని నన్నెంత దెగడితివో?-ఓతల్లీ! మీరాబాయీ! నన్నుఁ జిన్ననాఁటఁగోలె పుత్రికాప్రియముగఁ బెంచుకొనుచు, నన్నుఁ జూచుకొని రత్నసింహుఁడు లేని దుఃఖమును సయితము మరచితివిగదా? అట్టి నీతోడ సయితము చెప్పకుండ, ప్రభాకరుని యంగుళీయ నిదర్శనముం జూచినంతనే, భిల్లుని మాటలను విశ్వసించివచ్చిన నేనెంత దురదృష్టశాలినిని! కడుపులోనిచల్ల కదలకుండ, నీర క్షీణబలమున వృద్ధినందుచుంటినే? ఇంతలో నీకిట్టిదుఃఖమును నాకిట్టికష్టదశయు కేవలము నాబుద్ధిహీనతచేఁ గదా కలిగినది? ఇప్పటికి నన్నెవ్వరు రక్షించువారు? ఎవ్వరు నామొరాలకించువారు? నాకింకేదిగతి?”

అని యాక్రందింపుచు నా భిల్లపల్లియందలి యొక కుటీరమున నొక బాలిక చైతన్యముండియు లేనివిధంబునఁ బడి యుండెను. ఆమె భిల్లులచే మోసగింపఁబడి రాఁబడిన హైమవతియని మాపాఠకు లిదివఱకే గ్రహించియుందురు.

లక్ష్మభిల్లుఁడు భగవాన్ సింహునితో సంభాషించుటకై చిత్తోడ్ దుర్గమునకు వచ్చినప్పుడు హైమవతి యాతని కంటఁబడియుండెను. అతఁడు దేవికి బలియిచ్చు నిమిత్తమై సురూపశాలియు, యౌవనవతియు నగు యువతి నిదివఱకే కాంక్షించి వెదకుచుండుటచేత హైమవతిం జూచినతోడనే తాను కోరిన లక్షణములన్నియు నామెయందుండుటచేత, మహానందపూరిత హృదయుఁడై యప్పటికి తనమనోరథంబును నిగూఢముగ మనస్సునందే యణఁచియుంచుకొని యెమ పరి తాను భిల్లపల్లెకువచ్చి ప్రభాకరసింహుని యంగుళీయకము నానవాలుగా నిచ్చి యామెను మోసమున రప్పించెను. ప్రభాకరుని యంగుళీయకము లక్ష్మభిల్లునిచే [illegible]దియు స్థలాంతరమున సందర్భక్రమంబున మాపాఠక మహాశయులు తెలియఁగఁ గలరు ?

* * *

అట్లు దుఃఖవివశయై పడియుండిన హైమవతి కెంతసేపటికో నిద్రాభంగము గలిగెను, తోడనే యామె నలుదెసలఁ బరికించినంత నామె యెదుట నల్లని యాకృతిగల్గిన యొక్క భయంకరపు

జేయఁజాలిన భిల్లాంగన యొకతె యాయాపసుల పాదవున నిలువఁబడి యుండెను. ఆమె సంస్కారరహితమగు నంగరము లుచ్చుకొనిన బిరుసుకేశబంధముతోడను, కేవలము గుహ్యాంగ పరిదేశమును మాత్రము గప్పుచు ననాగరికతను స్పష్టముగఁ దెలియఁజేయు కటిచేలముతోడను, భీషణములగు భావములను వ్యక్తీకరించు ముఖచిహ్నములతోడను, మనపూర్వులు భావనారామాయణాది మహాకావ్యములం దభివర్ణించిన పూర్వనాటి రాక్షసకాంతలను జ్ఞప్తికిఁ దెచ్చుచుండెను.

హైమవతి యాభిల్లాంగనఁ గాంచి, నిశ్చేష్టయై పోయెను. ఆమె నోటమాటయైనను వెలువడలేదు. భిల్లాంగన యామె నిరాడంబతఁ జూచి, యొక్కవికటహాస మొనరించెను. ఆహాసమునుఁ గాంచి హైమవతి మఱింతకంపించెను. భిల్లకాంత యామెనుఁ జూచి యిట్లు సంభాషించెను.

భిల్ల—నీవింక నిట్లు శోకదేవతవలె పరుండి యుండెద వేల?—

హైమ—ఎక్కడికి లేవవలయును?

భిల్ల—నేఁడు నీకభ్యంగ స్నానముచేయించవలెను.

హైమ—ఎందుకు?

భిల్ల—ఎందులకా? నీకు పెండ్లిచేయవలసియున్నది?!

హైమ—పెండ్లియా?

భిల్ల—ఔను.

భిల్లాంగన తన చమత్కారసంభాషణమునకు తనలో దానే పెద్దపెట్టున నవ్వుకొనసాగెను. హైమవతి కేమియు బోధపడలేదు. ఆమె స్థితి "పిల్లికి చెరలాటము ఎలుకకు ప్రాణపోకడగా నుండెను. హైమవతి జాలినించు చూపులం జూచుచు నామెతో నిట్లనెను.

హైమ—తల్లీ! నీకు నమస్కరించెదను. విపదంబుధిని మునింగియున్న నావంటి యభాగ్యురాలితో పరిహాసములాడినందువలన నీకేమిలాభము.? నాకు పెండ్లి చేయవలసి యున్నదని నీవనిన మాటయు, పిదప నవ్విన నవ్వును, నిగూఢభావార్థములుగా నున్నవి. నాకిక్కడ పెండ్లియనమాట కర్థమేమి? నన్నెవ్వరి కిచ్చి పెండ్లిచేయుదురు?

భిల్ల—నిన్నా? నిన్ను కాళికాశక్తి కిచ్చి పెండ్లిచేయుదురు. గండ్రగొడ్డలియే మంగళసూత్రము. తెలిసినదా?

హైమ—హా! దైవమా! నన్ను బలియిచ్చుటకై యుంచుకొనివచ్చిరా! కాళికకు బలియీయవలయు నన్ను నాకన్న నెవ్వఱును లభింపలేదా?

భిల్ల—నివంటి సౌందర్యశాలిని కాళికకు దొఱకునా? నీవంటి యాడుది లభింపవలయునవియే మాలక్ష్మిభిల్లుడెన్ని నాళ్లనుండియు తపస్సుచేసినాడు. ఇట్టి తరుణమున ననాయాసముగ లభించిన నిన్నాతడు చేయిజార్చుకొనునా? నీవు లేనిపోని టక్కులుచేయక, స్నానము చేయుటకు లేచిరమ్ము.

పసుపుబట్టలుకట్టుకొని, పెండ్లికొమార్తెవు కావలసియున్నది. నిన్నింకను మాపెద్దమ్మ యాశీర్వదింపవలసి యున్నది. కాలవిళంబన మేల? లెమ్ము. లెమ్ము—

హైమవతి యింక నాభిల్లాంగనకుఁ బ్రత్యుత్తరమీయఁ జాలకపోయెను. ఏమియుం దోఁపక నేలపైఁబడి గిలగిల తన్నుకొనుచు నేడువసాగెను.

భిల్ల—నీవు తన్నుకొని యేడ్చినంతమాత్రమున నేమియు లాభములేదు. నాయుపదేశమును వినఁగల్గినదానవైతివేని, మారాడక లేచిరమ్ము. కాలమతిక్రమించుచున్నది. ఇఁక నీవీయేడ్పుమాని యాదేవినే శరణ్యము గావించుకొని ధ్యానించుచుండుము. నీకంతకన్న వేఱొక గత్యుపాయములేదు.

. . . .

తరువాత భిల్లాంగన బలవంతముగ హైమవతిని స్నానప్రదేశమునకుఁ గొనిపోయెను. హైమవతి యింక దుఃఖించినందు వలన నేమియు లాభములేదని యోజించి, చిత్తమును శర్వాణీపాదపద్మములయం దాయత్తముగావించి, తనచుట్టుఁ జేరిన భిల్లాంగనలెల్ల చెప్పిన ట్లాచరించుచు, శరీరమును వారికప్పగించి మిన్నకుండెను. భిల్లవనితలు సుకుమారశరీరయగు హైమవతిని, తమయిష్టమువచ్చినట్లు పడనీడ్చి, యేదియో పసుపుకలిసిన గండ్రియిసుకవంటి పదార్థముతోడ

శరీరమును తోమి, స్నానముం జేయించి, యొక మందిరములోనికిం గొనిపోయిరి. ఆకుటీరమున పెద్దపెద్ద పళ్లెరములలోన, పసుపు, కుంకుమ, ఎఱ్ఱనిపూవులు, గుగ్గిలము, సాంబ్రాణి, మొదలగు దేవిపూజ ద్రవ్యములగు వస్తువు లమరింపంబడియుండెను. వానినిం జూచినతోడనే హైమవతి హృదయమున నపూర్వమగు భీతిజనించి, శరీరమాపాదమస్తకమును, గడగడవణకిపోవం దొడంగెను. భిల్లాంగన లామెను పసుపురాచిన యొక పీటపైం గూర్చుండం బెట్టి యామె శరీరమునందంతటను పసుపు నలచి, మొగమున పెద్దకుంకుమబొట్టుం బెట్టి, యెదుట నొక కుంపటినింపి నిప్పులుబోసి, స్నానముచేసినందున తడిగా నుండిన యామె కురులను సాంబ్రాణి, గుగ్గిలపు పొగలచే తడియార్చిరి. తరువాత మొదట నామెవద్దకువచ్చి, స్నానార్థమై బలవంతపఱచి గొనిపోయిన భిల్లయువతియే వచ్చి,

"ఇక పెండ్లిసమయము వచ్చినది. లే! లెమ్మ-" అని పలికెను.

ఆభిల్లాంగన పలుకులవలన హైమవతికి సంపూర్ణముగ స్పృహ గలిగెను. ఆకుటీరమునకు వెలుపలిభాగమున చెవులు చిల్లులుపడునట్లు భిల్లులు విచిత్రములగు వివిధవాద్యములతోడ, మహాకోలాహలము నొనర్చుచుండిరి. నన్ను బలిపీఠమునకు రమ్మని భిల్లాంగన తొందర పెట్టుచున్నది. పరిస్థితి నేవిషయమును బర్యాలోచించను హైమవతికి గర్భ

ని చ్ఛేదమగుచుండెను. ఆమె శరీరము గాలిలోని రావియాకు వలె వణకిపోవుచుండెను. హైమవతి యాభిల్లునకు పాదములపైఁబడి శోకవిహ్వలమగు కంఠస్వరముతో,

"నాతల్లీ! నన్ను రక్షింపుము. అకారణముగ నా ప్రాణములం దీసికొనుటకు నేను మీయందొనరించిన యపరాధ మేమియునులేదు. ప్రాణభీతాకులనై యాక్రందించుచున్న నన్ను నిర్హేతుకముగ కాళికి బలియిచ్చుట మీకు క్షేమముగాదు. ప్రపంచక సుఖములనైన నింకను పూర్ణముగ నెఱుంగని పసిదానను. నన్ను బలిగా మిు్రింగినఁ గాళికాదేవి కేమితృప్తికలుగును? మీకేమి సుకృతముకలుగును? నన్ను రక్షింతురేని మీకుతప్పక పుణ్యమబ్బఁగలదు. మీ దయామయమానస మీశ్వర ప్రీతికరమగును. కావున నో తల్లీ! నన్ను రక్షింపుము." అని పలికెను.

భిల్లు—ఓసీ! పలుగాకి! నీవు మాటలు చాల నేర్చి నట్లున్నావు! కాని, నీయుపన్యాసములు, నీబోధలు, నీగాధలు, నీ నీతులు యిప్పుడు మాచెవులకెక్కఁజాలవు. అందులకు తరుణము మీరిపోయినది. ఇఁక నీప్రయాసము మానుము; నిన్ను బలిగొనుటయే మా దేవికి ప్రీతికరము. మా దేవి కోరికను యిన్నినాళ్లనుండియు నామెను సేవించుచున్న మాకన్న నీవెక్కువగా నెఱుఁగుదువా? ఇంక ముందునీయార్భాటములు చాలించి దేవీవిగ్రహ సాన్నిధ్యమునకు నడువ

దేవికి బలియగు పుణ్యఫలము గూడ నీకు దక్కదు. నాకి క్కమాయిగ నాగ్రహము వచ్చెనేని ముందే నేనే నిన్ను సంహరించెదను. లెమ్ము లెమ్ము.

అని బలుకుచు నాభిల్లాంగన హైమవతి రెక్కపట్టు కొని యీడ్చెను. మోటుగానుండిన యాభిల్లసతి చేతితో నీడ్చినప్పటికి కామె మణిబంధము బాధితమై నొప్పి పుట్టెను. ఆబాధనయినను నామె యెట్లో సహించుకొని మరల పాదము లంటి,

"తల్లీ ! అనుగ్రహించిన నీవు దప్ప నాకిక్కడ నింక దిక్కెవ్వ రున్నారు? ఆగ్రహించినను నీవే! అనుగ్రహించినను నీవే!—దిక్కులేని నన్నిప్పుడు నీవు రక్షింపకున్న నాకు శరణ్యము లేదు. అని యేడ్చెను.

భల్లాంగన యామెను కాలితో నావలకు దన్ని వేసి,

"ఛీ! ఛీ!: నోరుమూయుము; చావునకు సిద్ధమై యుండుమనిన నిప్పుడు దేవులాడెద వెందులకు? ఇక్కడ నీయే డ్పు విని నిన్ను రక్షించుటకు సిద్ధముగా నెవ్వరును నుండ లేదు. లేలెమ్ము. మారాడక నావెంటరమ్ము. నా నాగ్రహము గల్గింపకుము. మరల చెప్పుచున్నాను. "అనియెను.

హైమ—అమ్మా! అట్లయిన నాకు రక్షణ మార్గము లేదా ?

భిల్ల—ఎట్లుండును ?

హైమ—అట్లయిన నీకు నేను దేహాభిమానమును వదలికొని చావునకు సిద్ధమై యుండవలసినదేనా?

భిల్ల—నీకీమాట మరల మరల చెప్పవలయునా? ఒక్కమారు చెప్పినఁ దెలియదా?

కిల్లాంగిని పలుకులు విన్నప్పటికి హైమవతి యాపాదమస్తకమును భగ భగ మండిపోయెను. ఆమె శాంతస్వభావమంతయును పసిపోయెను. ఆమె యాఁకొన్న సింగమువలె మునిగాళ్ళపై నువ్వెత్తుగా లేచెను.

హైమ—ఓరి కిరాతమానసులారా! దుష్టకర్ములారా! కలుషకార్య చింతనులారా! నావేడికోలువలన గాలైనఁ గరఁగియుండవలసినది; గాని వజ్రసమానకర్కశములగు మీ హృదయములు మాత్రము కరఁగవయ్యెనే! పాపచరిత్రులారా! మీరుచేయుచున్న నరబలి యీశ్వరు ప్రీతికరమగు సత్కార్య మెన్నటికైన నగునా? అఖిలప్రాణిసముదాయమును సృజించి పెంచిన యయ్యాదిశక్తికొక ప్రాణిమీఁద నాధిక్యతయు, వేఱొక ప్రాణిమీఁద న్యూనతాస్వభావమునుఁ గలుగునా? అట్టి సమదృష్టిగల ఆది ప్రకృతి స్వాపత్యము నాహరించినందువలన నానందమందునని మీరు భ్రాంతినంది యిట్టి ఘోరము నాచరించుచున్నారా? ఓ భగవత్తత్త్వము దెలియఁజాలని పండలారా! ఈవిధముగ ప్రాణిహింసఁ గావించి మీరెంతో పాపము సమార్జించుకొనఁ

దలఁచియున్నారు! ఇట్టిమీ కెన్నఁడైన నుత్తమ గతులుగలగునా? అనంతమై, యపారమగు నీసృష్టియందు నేనొక యల్పప్రాణిని. ఇట్టి నేను చనిననెంత? మనిననెంత? నా కొఱకు దుఃఖించువారు నయితే మత్యల్పసంఖ్యాకులు. కాని, యీ ఘోరపాపకార్యాచరణమువలన, మీ ప్రభువునకుఁ గలుగఁబోవు నరకబాధ లత్యంతభయానకములు. చంపుడు. మీకరపంజరమునఁ జిక్కిన నన్ను చిలుకనుఁ జంపినచందమునఁ జంపివేయుఁడు. నేను అబలను, అనాధను, అసహాయను మిమ్మెదిరించు నంతటిశక్తిఁగల దాననుగాను. మీరీమహారణ్యమధ్యమునందలి పల్లెయందు నన్నేమిచేసినఁ జేయఁగలరు! మీస్వేచ్ఛాకృత్యముల నాటంకపఱచు వారిచ్చట నెవ్వఱును లేరు......కాని, సర్వచక్షువగు సర్వేశ్వరుఁడు ప్రతి పరమాణువునందును నిండియున్నాఁడు. మీదుష్కార్యము లోకవేళ మానవనేత్రముల కగోచరములైన నగుఁగాక! పరమేశ్వరుని దృష్టిపాతమునుండి మాత్రము తప్పించుకొనిపోఁజాలవు. నాశిర మిటు తెగిన యంతనే, మీభిల్లపల్లియ సర్వమును వినాశము గాకుండునా?"

హైమవతిపలుకులకు భిల్లాంగన కలుకరెట్టింప వామపాదమున నామె నీడ్చితన్ని,

"ఓసీ! కుటిలురాలా? ఏమంటివే! మాయందఱినాశనమునుగోరి శపింపసాగితివా? ఇఁక నీవధమునం దాలస్య మొనరింపఁగూడదు." అనిపలికెను.

వెంటనే యొకభిల్లుఁ డచ్చటికివచ్చి హైమవతిం బాద మునఁదన్నిన యాభిల్లాంగనను వారించి "ఓసీ! ఎంతతప్పుపని చేసితివి! దేవికి బలి యీయఁదలఁచిన యీమెను పూజింప వలయును గాని యిట్లు పాదతాడనముచేసి పరాభవింపవచ్చునా? ఈమాట మనభిల్లప్రభువుగాని, పెద్దమ్మగాని విని యుండినయెడల నీప్రాణములు నిలుచునా? ఇంకనైన నాలసింపక తొలుత నాశీర్వాదమునకై యీమెను పెద్దమ్మకుటీరమునకుఁ దీసికొనిరమ్ము. ఇప్పటికే కాలాతీతమై పోయినది" అని పలికెను.

ఆభిల్లాంగన కోపంబున నొడలెఱుంగక యొనరించిన యాత్మాపరాధము నొప్పుకొని యెచ్చటను వెల్లడింపకుమా యని యాభిల్లుని బ్రతిమాలుకొని హైమవతితోఁగలసి పెద్దమ్మకుటీరమునకుఁ బోయెను.

ఆఱవ ప్రకరణము.

జటాధారిణి

భిల్లులకందఱకును పూజనీయురాలును, విశేషించి లక్ష్మిభిల్లునకు దైవసమానురాలును, అగతానాగతవేదియని విఖ్యాతి నందినదియు, నేబదివర్షముల ప్రాయముగలదియు, నగు నొకదేవీ స్వరూపిణి యాభిల్లపల్లెలోని నారికప్పుడప్పుడు

దర్శనమిచ్చుచుండెను. ఈమె సహజ నామధేయమేదియైనను భిల్లవాటికలోని వారందఱు నీమెను "పెద్దమ్మ" యని పిలుచు చుందురు. ఈమె దీర్ఘజటాడంబర విరాజమానయు, ఫాలభాగ సమలంకృత కుంకుమాంకితవిలసితయు, కరతలజపమాలి కాభిశోభితయునై చూచువారికి భక్తిగౌరవభావముల నుద్బోధింపఁ జేయుచుండెను. పెద్దమ్మ శాసనము భిల్లవాటికయందలి సర్వజనులకును వేదవాక్యము! ఆమె భవిష్యత్కథన మేది యెట్లు చెప్పిన నదినట్లే సరిగా జఱిగియుండుట చేత ప్రజాసామాన్యమున కామెయందు గట్టిగుఱి యేర్పడిపోయెను.

ఆదినమున పెద్దమ్మ తనకుటీరమున పద్మాసనయై వ్యాఘ్రాజినముపై నాసీనయై యుండెను. ఆమె నిమీలితనేత్రయై నిష్ఠానిబద్ధయై యుండెను. నిశ్చలముగఁ గూర్చుండి యున్న యామె యోగనిద్రను భంగపఱుపవెఱచి యెవ్వరును మాటాడకుండిరి. ఆమె జపమాలికలను మెల్లమెల్లనఁ దిగవేయుచు నధరమునించుకించుక కదలించుచుండెను. ఆమె కుడిప్రక్కన విషాద సూచకవదనయగు హైమవతి నిలువఁబడియుండెను. ఎడమప్రక్కన గతప్రకరణమున మాపాఠకులకుఁ బరిచితులైన భిల్లునియు, భిల్లాంగనయు నిలచియుండిరి.

అన్నాఁడు కాళికాశక్తికి బలియీయ సంకల్పింపఁబడి యున్న హైమవతిని భిలులపెద్దమ్మ యాశీర్వదింపవలసియు

న్నది. పెద్దమ్మయింకను నిమీలితనేత్రియై సమాధియందే యుండియున్నందున వారందఱు నామె నైశ్చల్యమునకు భంగము నాపాదింపవెఱచి యూరకుండిరి. భిల్లాంగనకు మాత్రము హైమవతిని తాను పరిహరించుట చాలదోషమనియు నావార్తను పెద్దమ్మ తన దివ్యవీక్షణజ్ఞానమున నెఱిఁగియే యుండుననియు, నామె సమాధినుండి లేచినపిదపఁ దనపాలి ట్లుపరిణమించునో యనియు, నొకవేళ హైమవతికి మాఱుగా తన్నేయానవధ్యశిలపైఁ బెట్టి కంఠకర్తనముం జేతురోయనియు నిట్లి యసంఖ్యాకములగు నశుభసంకల్పశంకాపరంపరలచే మెదడంతయు వ్రేగిపోవుచున్నది.

ఇంతలో నాస్థలమునకు లకోన్న భిల్లుఁడు వచ్చెను. పెద్దమ్మసమాధిఁ భంగముకలుగనివిధమున నిశ్శబ్దముగనే సర్వజనులును భిల్లప్రభువునకు గౌరవపురస్సరముగా నమస్కృతులు చేసిరి. లకోన్న భిల్లుఁడును దూరమునుండియే సాష్టాంగముగ నేలపైవ్రాలి పెద్దమ్మకు నమస్కారముచేసెను. మిగత వారి నమస్కృతులు స్వీకరించెను.

తరువాత నొకపావుగంట వఱకందఱును నిశ్శబ్దముగా నుండిరి. అప్పుడు పెద్దమ్మ మెల్లఁగఁ గన్నులు తెఱచెను. మరలనందఱు నామెకు నమస్కరించిరి. పెద్దమ్మ శిరఃకంపనమాత్రమున నందఱను గౌరవించి మెల్లగా తనదృష్టి నచ్చట నిలువఁబడియున్న హైమవతి వంకకు మరల్చి స్త్రీజనసహజమయ్యును మిగుల గంభీరమగు కంఠస్వరముతో,

"నేఁడు కాళికారాధనమునకై కొనిరాఁబడిన సుందరాంగి యీయామెయేనా ?" అని యడిగెను.

లక్ష్మి—తల్లీ ! ఔనీయామెయే ! ఈమెను బరీక్షించి, బలిపూజకర్హమగు పశువగునో కాదో, నిర్ణయించి యాశీర్వదించి పంపవలయునని ప్రార్థన.

ఆమాటలను విని యాజ్ఞాధారిణి యైదునిమిషముల కాలము కంటికన్నులునమూసి యేమో దీర్ఘాలోచన మొనరించెను. పదపడి కన్నులు తెఱచి హైమవతివంకఁ దేఱిపాఱఁ జూచి,

"నీవు భిల్లులచే నేమైనఁ బ్రహరింపఁ బడలేదుగదా!" అని ప్రశ్నించెను.

ఆప్రశ్న యచ్చటనున్నవారి ననేకులనేకభావములకు లోనగు నట్లొనరించెను. హైమవతిం బ్రహరించిన భిల్లాంగన యాపాదమస్తకమును గడగడవణఁకసాగెను. ఆమెవెంటవచ్చిన భిల్లుఁ డాభిల్లాంగనవంకకు చూడసాగెను. హైమవతి యాజ్ఞాధారిణిప్రశ్నములకు ప్రత్యుత్తరమొసంగక, నేలచూపులుచూచుచు కన్నీరు కార్పఁజొచ్చెను. మిగత వారందఱును పెద్దమ్మప్రశ్నలకుఁ బలి యీయఁబడఁబోవు నాబాలికయిచ్చు ప్రత్యుత్తరమేమో వినవలయునని యామెవంకకే చూచుచుండిరి. పెద్దమ్మకు హైమవతివలన నేయుత్తరమును రాలేదు. ఆమె ముఖవీక్షణమాత్రముననే సర్వజన హృదయభావములం బరికించెను. భయకంపితురాలయి వెలవెలఁబారు నెమ్మోము

తోనున్న హూణులాంగనయే హైమవతిం బరిహసించియుండెన నియు హైమవతివిరుద్ధముగ భర్గాంగన శ్రీతిలకింగారణ మదియేయని లోకజ్ఞానముగల యూరోపియనులు గ్రహించెను. కాళికి బలియీయఁబోవు బలిపశువు స్మశానమునకుఁ గాక యపమానమునకుఁ గగనసమాభి జాతియందొక భయంక రమగు శాసనముగలదు.

పెద్దమ్మగారాకారము రౌద్రభీమముగా భయంకరమై పోయెను. ఆమె కన్నులెఱ్ఱబడిపోయెను. పండ్లు పటపటఁగొరికెను. శరీరము క్రోధమునఁ గంపింపసాగెను. ఆమెయొక్క హూణ సింహాసనముం జేయుచు నాభిల్గాంగనం దిలకించి,

“ఓసీ ! యవిధేయురాలా ! దేవభక్తివిహీనా ? దేవీద్రోహాపరాధిణీ ? దుష్టా ! దుర్మతీ ! పాషండినీ ! ఏమిచేసితివి ! ఎంతదురాచారమొనర్చితివి ? ఎంతటిదుష్కృత్యముగావించితివి ! పూర్వజన్మ పాపమో దేవి కోపాగ్నిముగాచున్న యీప గోత్రముగాచిని సువర్ణ దేవికి నర్పించు ధనము పూజల యునేకాలి బుద్ధి పాడుతాడిన మేలగాదె చెపిమి ? మేము నీకు హాస్యభాగన మొనరింప సమ్మోలముని కెంచితివా ? నిన్నుజ్ఞా సముచే సర్వవిషయములును మాకగపడకే వేగమైపో యునని. ఈదుస్సాహసమునకై నీకు దండనఁ గాకతప్పదు శిక్ష నైన నిర్ధరింపనేను యిన్న కూడ మచ్చలుచు నడుమ.” అని పలికెను.

ఇట్టి విషయమునందు ఇంగ్లీషువారు పూర్ణముగ వసలు స్వభావము లవారు [illegible]. ఈ విషయమునందటు నెఱుంగుదుము. నావంటి యూరోపి యన్ వ్యాపారము [illegible] నీ వ్యవహారమునందు ఇష్టము వ్యాపారము ననుసరించియో యుండునవియు, చేయ నిల్వాంగిన కేగియో పూరాగినవియు దలంచి యెల్లలును బరిగి చేసియున్నారు.

ఇంగ్లీషువారు జటిలమైన [illegible] యుబోధపడినెను. ఆసేన వ్యాపారము తోచి పిలువబడి [illegible] యొ నాకిల్లు [illegible] నాయుదు పాలు [illegible] మో [illegible] దేశిన యొకల్లి బాముల [illegible]

"ఏమి చేసితివి! [illegible]!" అని గర్జించెను.

ఇంగ్లీషువారు [illegible] చంపి శాసనము. ఆ వియాజ్ఞ మీరి [illegible] లేదు. అది శాసనమే యవు శాసనము. ఆ [illegible] వానిపోయిన మొ [illegible] [illegible] చి [illegible] పిలువ [illegible]. [illegible] [illegible] దెబ్బలు [illegible] దేలు [illegible] బాధ [illegible] హించి [illegible] [illegible] దేశము [illegible] పోవు [illegible].

ఇంగ్లీషువారు మరలఁబరిహాసించి "మా [illegible] వేమి" అనిరెను. [illegible] లనెట [illegible] ధారలు [illegible]

చున్నవి. ఆమె బాధను సహింపలేకపోయి "స్వామీ ! అపరాధముచేసితిని. ఈమె మనభిల్లులనందఱను కలిపి తిట్టినకారణమున నుద్రేకమును సహింపలేక కాలితోఁ దన్నితిని. ఇదనిజము !" అనిపలికెను. అమాటలువిని జోగాధారిణి కన్నులును మొగమును చిట్లించి-"జై శాంకరీ !" అని నిర్వేదముతో బలికెను.

లక్ష్మిభిల్లుఁడు పెద్దమ్మనుఁజూచి "తల్లీ! తమయాజ్ఞను సారము గావింతును. ఈపాపాత్మురాలికేశిక్ష విధింపవలసియున్నది?" అనియడిగెను.

పెద్దమ్మముఖము గంభీరముగనుండెను. ఆమె లక్ష్మిభిల్లునిఁ దనదగ్గఱకుఁ బిలిచి కూర్చుండుమని నియోగించి యిట్లనియెను.

పెద్ద—దేవికి బలియిచ్చుట కిదియే శుభచక్కనిముహూర్తము. కాని యీభిల్లకాంత చేసినదుష్కృత్యముమూలమున కార్యమంతయుఁ జెడిపోయినది. ఈముహూర్తమునం దీమెను బలియీయఁ దగినదికాదు. ఇంతకన్న బలియీయ దగిన పదార్థమును మనకు లభింపదు. కావున, యీపాపిణి యెప్పటికైన దేవి కాహారము కాఁదగినదియే! అందుచేత మఱియొక ముహూర్తము దనుక నీబాలిక నారక్షణమునందే యుంచుము. నేఁడు బలిపూజచేత దేవీహృదయ మానందతృప్తమై యుండినా నీసకలాభీష్టములును తీరిపోవు చుండెడివి.

ఆప్రాప్తి మిప్పటికి లేదు. ఇంకొక దినమున జరుగును గాక? నేను వచ్చిన పని తీరిపోయినది. కార్యాంతరమున నరిగెదను." ఇట్లు పలికి పెద్దమ్మ లేచెను. వెంటనే, యందఱును లేచిరి.

లక్ష్మి—అమ్మా! ఇంతకును మనకార్యమును మదోన్మత్తతచే భంగపరచిన యీకాంత కేది శిక్ష!

పెద్ద—జయ్! శంకరా! ఏమిచేయుదము శిష్యా!— ఈముహూర్తమున దేవికొక బలి జరుగవలసియుండెను. అదియెవతెవలన భంగమాయెనో దానినే దేవికి నేడు బలి యీయవచ్చును.

పెద్దమ్మ మాటలు విని భిల్లాంగన నవ్వునోట కేకవైచి, "హా" యని నేలపైం బడిపోయెను. లక్ష్మిభయంపడు వెడలి పోవుచున్న జటాధారిణిని వెంబడించి చేతులుజోడించి "తల్లీ! యింకొక యనుమాన మున్నది?" అనిపలికెను.

పెద్దమ్మ—తనఫాలతలము నఱచేతితో నిమురుచు నాలోచించి "సరే! నీయనుమాన మర్థమాయెను. శాంకరీమాట? వీఁడు బ్రదికియుండిన యోధపుంగవునకు నర్ధాంగి యగు ననుమాట నిజమే! నీకనుమానము వలదు. ఆబాలుని యీబాలికను నావెంటనే పంపుము. పిదప వీరల కార్యభారము నాయం దుండనిమ్ము." అనియెను. లక్ష్మీకాంత సోమవతీ సదాశివులను పెద్దమ్మ కొనిపోయెను. వారు ముగ్గు

రును, భిల్లవాటికను దాటిపోయిరి. ఏటుబోయిరో భిల్లు లెవ్వరు నెఱుంగరు.

* * *

భిల్లాంగనను మాంత్రికము కాళికాదేవి యెదుట యథాకాలమున కరితీసిరి.

షోడశ పరిచ్ఛేదము.

తపోవనము.

హైమవతిని కాళికాదేవి యెట్టయెదుట బలిదీయుటయే తన ప్రథమ కర్తవ్యముగ నెంచిన యాపరమగంభీర విగ్రహయగు పెద్దమ్మ, హైమవతీ సదాశివులతోడ గలసి భిల్లవాటికను దాటిన పిదప మార్గమధ్యమునఁ దన గాంభీర్య మేమయ్యెనో, మోటుతనమే ప్రధానముగాఁ గల్గిన భిల్లులను శాసింపఁ గల్గిన చాతుర్యమేమయ్యెనో కాని, యామె యాబాలునకును బాలికకును మిగుల సులభమైపోయెను. ఆమె వయస్సునందు మీరినదయ్యును, మార్గారణ్యమునందలి వృక్షశాఖాప్రాంతంబు లందలి ఛాయాభాగంబుల నడచుచు, నతివాత్సల్యమున వారితో మాటాడుచు చనువొసంగి తీయని మాటలతో సంతోషపరచుచు, వారికి మోదముం గూర్చు కథల నల్లి చెప్పుచు మార్గాయాసము నపనయించుచుండెను.

హైమవతి మున్నెన్నఁడు సదాశివునిఁగాని సుశీలనుఁ గాని చూచి యెఱుఁగనిదయ్యు, నిప్పుడు వారియందు చిర మైత్రిని సంపాదించుకొనియెను. పెద్దమ్మయు మాయింటివు డున్నఁ బూర్వపరిచితులై యుండినవారితోఁ జేయుచుండెను. కాని, యది యిప్పటిమైత్రియై యుండదు. బహుపూర్వ పరిచయమై యుండవలెను. ఆమె యొక్కొక్కప్పుడు సమధుర మాధుర సువ్యక్తమగు నా హైమవతీ సదాశివుల కంఠధ్వనుల నాలకించి యానంద సాత్త్వికములకు చక్కని కన్నీటి బొట్లను బొట బొట రాల్చెను. అట్టి సమయమం దామె హృదయపద్మమున నేదియో పూర్వజన్మస్మృతి ప్రాయమగు నొకానొకయట్టి భావసంచలనము గలుగుచుండెను. మరియొక్కొక వేళయందామె యేమేమియో తలంచుచు, శిరకంపనముచే యుచు మాటిమాటికి మధ్యమునం దుండుటయును విస్మరించి కొంతవడికి స్మృతిఁ దెచ్చుకొని మరల యథావిధముగ నుండుచుండెను.

కొంతసేపైన పిదప హైమవతియు నామెయు నిట్లు సంభాషించిరి.

హైమ—అమ్మా! ఇప్పుడు మన మెక్కడికిఁ బోవు చున్నాము?

పెద్ద—బిడ్డా! తపోవనమునకు.

హైమ—అక్కడికి దేనికొఱకు?

పెద్ద—అక్కడ గొప్ప వైరయాత్రా ప్రయత్నము జరుగుచున్నది.

హైమ—ఏమది?

పెద్ద—రత్నసింహుని మరణకాలమున నున్న కృపారహితులై హానిమొనర్చిన ఘరుక్షైరు ప్రముఖులగు దుష్టశాత్రవుల నణఁచి ప్రతీకారము గావించి తనయాత్మకు శాంతిం గూర్చి వనదుర్గముం దపోవనముగా నొనరింపవలయునని యోగిని ప్రేరితాకృతి యోగిని యాత్మీయుల కందఱికిఁ బ్రబోధించి సందుచు నిప్పుడట్టి ప్రయత్నము జరుగుచున్నది.

హైమ—ఆకార్య మొనర్చుచున్నవా రెవ్వరు?

పెద్ద—ఇందులకు వనదుర్గేశ్వరియగు భగవతి యోగినియు, యోగపురరాజగు నరసింహుఁడు గారును ముఖ్యులు. ఇప్పుడిందులకు ప్రభాకరసింహుఁ డొకఁడు సహాయము గానున్నాఁడు.

హైమవతి ప్రభాకరసింహ నామాకర్ణనమున నులికి పడియెను. ఆమె పెద్దమ్మను విస్మయముతోఁ జూచి, "ఏ ప్రభాకరసింహుఁడు తల్లీ!" అని యడిగెను.

పెద్ద—చిత్తూరు పెద్దమగారియగు భగవాన్ సింహుని యేక కుమారుఁడు.

హైమవతి సందేహము నివృత్తియయ్యెను. ఆమె యాశాలతలు వెండియుఁ జిగిర్చెను. చిరకాలమునుండియు పోబడియే తెలియరాని ప్రభాకరుని యునికి నేఁడు స్పష్టముగఁ దెలియుటవలన నామెకుఁ బరమాశ్చర్య మయ్యెను.

హైమ—తల్లీ! బహుదినములనుండియు మాకు ప్రభాకరునిజాడ తెలియుటలేదు. తపోవనమనిన నెటులుండునో యేదిక్కుగానుండునో సయితము నేనెఱుఁగను. అట్టి నావద్దకొకనాఁటిరాత్రి యొకభిల్లుఁడువచ్చి తపోవనమునందలి వ్యవహారము లతిదారుణములుగా నున్నవనియు, నీవుతప్పక రావలయుననియు, రావేని ప్రభాకరసింహుని కపాయము గలుగఁగలదనియు, నీయుంగరమాతని యానవాలనియు జెప్పి నమ్మించినన్నొక సవారిపై నీలకొండ భిల్లుని ప్రదేశమునకుఁ జేర్చెను. పిదప వృత్తాంతము మీకుఁ దెలిసినదేకదా! మీకృపలేనిచో నేను కాళికాహారమైయుందును. అట్టిమృత్యుముఖమునందున్న నన్ను బ్రదికించుటయే కాక నాకు బదులుగా భిల్లాంగనను బలియిప్పించిన దయామయులుమీరు. మీఋణమును నేనెన్నఁడుం దీర్చుకొనలేను. ఈసదాశివుఁడను బాలు నీభిల్లులీపల్లియఁ జేర్చుటసయితము దురుద్దేశముతోడనే కూడియుండును. నా కందులకు హేతువు తెలియుటలేదు. ఆతనిని సయితమా శార్దూలముల ముఖమునుండి మీరే తప్పించి పుణ్యముఁ గట్టుకొంటిరి.

పెద్ద—బిడ్డా! మీకింకేమియు భయమును లేదు. ఇప్పుడు నీకు సకలరహస్యవిషయముల నెఱిఁగించెదను. నేను మీకు హితమునే గోరుదానను గాని యహితమాపాదించుదానను గాను. ఈసదాశివుఁడు తన పదునారవయేట యోధపురరాజ్యాధికారము నందఁగలఁడని జోస్యుఁడు చెప్పినందున నరసింహుఁడు సద్బుద్ధిఁగలవాఁడై పెంచుచున్నాఁడు. ఈవృత్తాంతము భగవాన్‌సింహునకుఁ దెలిసినది. చిత్తూరునకు భావిరాజ్యాధికారముల నందనున్న యువరాజగు రత్నసింహుఁ డిటీవలనే మ్లేచ్ఛహస్తగతుండై మరణించుటయును, ఆతని తండ్రియగు రాణాయమరసింహుఁడు యుద్ధమున మరణించుటయు, నందువలన చిత్తూరు వారసులులేని రాజ్యమగుటయు నట్లే యోధపురరాజ్యము నయితము పురుషసంతతిలేనిదై యున్న నొక్కబాలికయగు సౌదామినియు శాశ్వత బ్రహ్మచారిణియై తపోవనమే కాపురముగా నుండుటయుఁ దలపోసి దురాశాపీడితుఁడగు భగవాన్‌సింహుఁడు చిత్తూరు యోధపూరు రాజ్యములను రెండింటినొకేసారి యుక్తోపాయముగా నపహరింపఁదలచి చిత్తూరు రాజ్యమెల్లయును తనచేతిలోని దేశదాయము ధైర్యమున, యోధపురపరిపాలనము కొఱకై ప్రభాకరసింహుని దత్తముచేసికొమ్మని యజితసింహునికడకు రాయబారమంపగా రాయబారియగు రుద్రశర్మయు నజితసింహుఁడును కలహించినందున నా రాయబారము వ్యర్థమైపోయెను.

ఆసంకుల కలహామునందే నతుమ నడ్డమువచ్చిన బాలుడగు నీసదాశివుని చేతిపై బడినకత్తిదెబ్బవలన గాయమైనది. అది యిప్పటికిని పూర్ణముగా నయముకాలేదనియే నాతలంపు.

సదా—లేదు. ఇంకను కట్టు కట్టుచునేయున్నాను. కొంపలు కాలుచుండగా నన్ను భిల్లులెత్తుకొని వచ్చినారు.

హైమ—కొంపలు కాలుటేమి?

పెద్ద—అదియు నెఱింగించెదను. తన రాయబారము విఫలమగుటను సర్వమును రుద్రశర్మవలన నెఱిగి క్రోధపిశాచగ్రస్తుడై భగవాన్‌సింహుడు యోధపురమును భిల్లులచే గాల్పించి తనకుమారుని నాతిసింహుడు పెంచుకొనుట కాటంకముగానున్న యీబాలుడగు సదాశివుని లక్ష్యభిల్లుని సహాయముచేత కాళికాదేవికి బలియిప్పించుటకై ప్రయత్నించెను. అందులకై గృహదహన సమయమునందే భిల్లులితని దప్పించి భిల్లవాటికం జేర్చిరి.

సదా—అబ్బా! ఎంతప్రమాదము!! తల్లీ! మీరు లేనిచో నేను కాళికాదేవియెదుట రెండుముక్కలై రక్తపుమడుగులలో దొరలుచుండి యుందును.

పెద్ద—అదిగో! మనమిప్పుడు తపోవనమునకు మిక్కిలిచేరువగా వచ్చినాము.

హైమ—అమ్మా! ఆధ్వనియేమి? దూరముననాకాశమంట లేచుచున్న యాధూళియేమి?

పెద్ద—చెప్పితినిగాదా? భగవతికి సహాయము మొనర్చుటకును, తురకలమీద మణఁచుటకును యోధపురరాజగు నజితసింహుండు సేనలనంపుచున్నాఁడని. ఇవి యాసేనల కలకలధ్వనులు. ఈధూళి యాసేనల పదపరాగధూళి. మనము కూడ సత్వరముగ నాసేనలం గలసికొందము రండు.

హైమ—అమ్మా! మనకు తపోవనమునందిప్పుడు ప్రభాకరసింహుండు కనఁబడునా?

పెద్ద—ఆఁ. కనఁబడును........దానినట్లుంచుము. నేనిప్పుడు నీకొక విచిత్రవృత్తాంతము నెఱింగింపనున్నాను. సావధానవు గమ్ము.

హైమ—అమ్మా! అదియేమి?

పెద్ద—ఈసదాశివునకును నీకును నెట్టిసంబంధము గలదో యెఱుగుదువా?

హైమ—తల్లీ! ఎఱుఁగను.

పెద్ద—మీరిద్దఱును అక్కయు, తమ్ముఁడును నగుదురు.

హైమ—అనఁగా?

పెద్ద—అనఁగా నేమున్నది? - ఏకగర్భమునం బుట్టినవారు.

హైమవతి స్మృతికిఁ దెచ్చుకొనసాగెను. చిన్నతనమున తమయూరిలో మశూచివ్యాధి చెలరేగినప్పుడు తనత

ముఁడగు పూర్ణచంద్రుఁడనువానికి సయితము వ్యాధివచ్చుటయు, వైద్యులు పీనుఁగులను గుట్టలుగా బండ్లపైఁ గొనిపోవునప్పుడు ప్రాణములున్నవని హైమవతి తల్లిదండ్రులుచెప్పి యేడ్చుచున్నను వినక కఠినహృదయులగు వైద్యులీబాలుని సయితము శవములబండిలోఁ జేర్చికొని ప్రాణములతోడనే యావలఁ బారవేయుటయు, తరువాత నీతఁడు మరణించెనని యందఱును నిరాశఁజేసికొని యూరకుండుటయు పిదపనామె తలిదండ్రులుగతింప చిత్తూరురాణావారిభార్య, శ్రావ్యకంఠస్వరముగల హైమవతి గానమునకు హర్షించి, తెచ్చి పెంచుకొనుటయు జ్ఞప్తి వచ్చెను.

"అమ్మా! ఈసదాశివుఁడు మాపూర్ణచంద్రుఁడేనా?" అని యడిగెను.

"ఆఁ—"

హైమవతి బాలుని నానందముతోఁ గౌఁగిలించుకొని "హా! నాయనా! పూర్ణచంద్రా! మృత్యుముఖమునఁ బడినవాఁడ వెట్లుబ్రదికితివి తండ్రీ! భగవంతుఁ డెంతకృపాపరిభావుఁడు" అని పలుకసాగెను. ఇంతలో వారు సేసలం గలసికొనిరి. ఈలోపల పూర్ణచంద్రుఁడు శవపరీక్షకువచ్చిన యొక వైద్యుఁడు తన్నుఁజూచి యింకను ప్రాణము లుండుటెఱింగి తనకును సంతతిలేనందున మందులిచ్చి నయమైనపిదప పెంచుకొని కొన్నినాళ్ళయినపిమ్మట తాను దూరదేశమున కేగవల

నీవచ్చినందున వఁదలిపోఁగా కొన్నినాళ్లు తనమాట మంచిదగన ముంజూచి పరిజనపోషించుచుండఁగా నింతలో నరసింహాబుఁడు జోస్యునివద్దనుండి తన్నుఁగోలిపోయి నాతివలకు సుఖము గాఁ బెంచుచుండినవార్త నాలకింపుచుండెను.

తరువాత నొకగంటకు వారందఱును సేనలవెంటఁబడి తపోవనముం బ్రవేశించిరి.

దీని తరువాయికథ "జపమాలిక" యనునవలలోఁ జూడఁదగును.

తపోవనము.

1H062